కరీంనగర్ వార్త
కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల
బుధవారం 30, సెప్టెంబర్ 2026 16 పేజీలు




3లో

## భక్తులకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి



# నేడు సీఎం రాక..
## కలెక్టరేట్ ప్రారంభం!

2లో

**ప్రారంభించనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ..**
**భవనాన్ని పరిశీలించిన మంత్రి పొన్నం..**
**ఏర్పాట్లను సమీక్షించిన జిల్లా కలెక్టర్ చిత్ర మిశ్రా**

కరీంనగర్ హెల్త్, ప్రభాతవార్త: ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న నూతనంగా నిర్మించిన జిల్లా సమీకృత కలెక్టరేట్ భవన ప్రారంభోత్సవ ముహూర్తం ఖరారైంది. గత కొన్ని నెలలుగా వాయిదా వేస్తూ వచ్చిన ప్రారంభోత్సవ కార్యక్రమం నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా జరగనుంది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమ నేపథ్యంలో, ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లపై రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి, కరీంనగర్ జిల్లా ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ ఎమ్మెల్యేలు మేడిపల్లి సత్యం, కవంపల్లి సత్యనారాయణ, జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా లతో కలిసి భవనాన్ని పరిశీలించారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా చేపట్టాల్సిన ఏర్పాట్లపై అధికారులకు మంత్రి పలు సూచనలు చేశారు.

2లో



## నేడు సిరిసిల్లలో సీఎం గర్జన

**లక్ష మందితో సభకు అన్ని ఏర్పాట్లు పూర్తి!**
**1000 బస్సుల్లో జన సమీకరణ**
**2000 మంది పోలీసులతో భారీ బందోబస్తు,**
**నేడు 375 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాప**

సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త జిల్లా చరిత్రలోనే అతిపెద్ద బహిరంగ సభకు సిరిసిల్ల ముస్తాబైంది. నేడు జరగనున్న సీఎం రేవంత్ రెడ్డి సభ కోసం లక్ష మంది టార్గెట్ గా జన సమీకరణ పూర్తయింది. గత నాలుగైదు రోజులుగా రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, వాకిటి శ్రీహరి, ప్రభుత్వ విప్ లు ఆది శ్రీనివాస్, విజయ రమణా రావు మండలాల వారిగా పర్యటించి బాధ్యతలు అప్పగించారు.

### సన్న బియ్యం పేరిట పీడీఎస్
## బియ్యం రీసైక్లింగ్ దందా రట్టు

కరీంనగర్ పద్మనగర్‌లో పోలీసుల దాడి
306.88 క్వింటాళ్ల రేషన్ బియ్యం, ట్రాలీ ఆటో స్వాధీనం
పాలిష్ చేసి ప్రముఖ బ్రాండ్ల సంచుల్లో ప్యాకింగ్..
ప్రజలకు అధిక ధరలకు విక్రయం.. మిల్లు యజమాని సహా ఐదుగురిపై కేసు నమోదు – కరీంనగర్ సీఐ వెల్లడి



కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త : పేదలకు అందాల్సిన పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్ (పీడీఎస్) రేషన్ బియ్యాన్ని తక్కువ ధరకు కొనుగోలు చేసి, వాటికి పాలిష్ పట్టి ప్రముఖ బ్రాండెడ్ సన్న బియ్యంగా మార్చి ప్రజలకు విక్రయిస్తున్న దందాను కరీంనగర్ టౌన్ పోలీసులు గుట్టురట్టు చేశారు. విశ్వసనీయ సమాచారం మేరకు కరీంనగర్ పట్టణంలోని పద్మనగర్ ఇండస్ట్రియల్ ఏరియాలో గల హనుమాన్ ఇండస్ట్రీస్ రైస్ మిల్లుపై పోలీసులు మెరుపు దాడి నిర్వహించారు.

3లో

### గుర్తింపు హోదాపై
# న్యాయపోరు

గడువు ముగిసిందంటున్న ప్రత్యర్థి సంఘాలు
నాలుగేళ్లంటున్న ఏఐటీయూసీ వర్గాలు
ఎన్నికల కోసం హైకోర్టును ఆశ్రయించిన టీజీబీకేఎస్
సమాన హోదాపై కేంద్ర కార్మికశాఖ జోక్యం


2లో

**గోదావరిఖని, ప్రభాత వార్త:** సింగరేణి కాలరీస్‌లో గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల వివాదం కేవలం ఎన్నికల నిర్వహణ అంశంగా కాకుండా.. కార్మిక సంఘాల ఆధిపత్య పోరుగా మారుతోంది. 2023 డిసెంబరు 27న జరిగిన ఏడో దఫా ఎన్నికల్లో ఏఐటీయూసీ గుర్తింపు సంఘంగా, ఐఎన్‌టీయూసీ ప్రతినిధి సంఘంగా నిలిచాయి. అయితే ప్రస్తుతం ఆ గుర్తింపు కాలపరిమితిపైనే వివాదం ముదిరింది. రెండేళ్ల గడువు ముగిసిందని టీజీబీకేఎస్ సహా ప్రత్యర్థి సంఘాలు వాదిస్తుండగా.. గుర్తింపు కాలం నాలుగేళ్లని ఏఐటీయూసీ వర్గాలు చెబుతున్నాయి. దీంతో అసలు గుర్తింపు ఎప్పటివరకు చెల్లుబాటులో ఉంటుందన్న అంశం కోర్టు ముందుకు వెళ్లింది.

# నేడు కలెక్టరేట్ భవనం ప్రారంభోత్సవం..

### ప్రారంభించనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ..
### భవనాన్ని పరిశీలించిన మంత్రి పొన్నం..
### ఏర్పాట్లను సమీక్షించిన జిల్లా కలెక్టర్ చిత్ర మిశ్రా

**కరీంనగర్ హెల్త్, ప్రభాతవార్త:** ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న నూతనంగా నిర్మించిన జిల్లా సమీకృత కలెక్టరేట్ భవన ప్రారంభోత్సవ ముహూర్తం ఖరారైంది. గత కొన్ని నెలలుగా వాయిదా వేస్తూ వచ్చిన ప్రారంభోత్సవ కార్యక్రమం నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా జరగనుంది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమ నేపథ్యంలో, ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లపై రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి, కరీంనగర్ జిల్లా ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ ఎమ్మెల్యేలు మేడిపల్లి సత్యం, కవంపల్లి సత్యనారాయణ, జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా లతో కలిసి భవనాన్ని పరిశీలించారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా చేపట్టాల్సిన ఏర్పాట్లపై అధికారులకు మంత్రి పలు సూచనలు చేశారు. కలెక్టరేట్ భవనం పూల అలంకరణ, పరిసరాల పరిశుభ్రత, పార్కింగ్, భద్రత, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. హెలిప్యాడ్‌ను పరిశీలించి సంబంధిత అధికారులకు అవసరమైన సూచనలు చేశారు. నేడు నూతన కలెక్టరేట్ భవనం ముందు తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ, అనంతరం నూతన సమీకృత కలెక్టరేట్ భవన ప్రారంభోత్సవం నిర్వహించనున్నారు. అనంతరం ముఖ్యమంత్రి కలెక్టర్ ఛాంబర్‌లో ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొంటారు. కలెక్టర్‌ను వారి ఛాంబర్‌లోని సీట్లో ఆసీనులను చేసి, నూతన కలెక్టరేట్ భవనంలో అధికారికంగా పదవీ బాధ్యతల స్వీకరణ కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొంటారు. అనంతరం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా సమగ్ర అభివృద్ధిపై జిల్లా అధికారులతో ముఖ్యమంత్రి సమీక్షా సమావేశం నిర్వహిస్తారు. తెలంగాణ పబ్లిక్ స్కూల్స్, అర్బన్ ఛాలెంజ్ ఫండ్, అర్బన్ డెవలప్‌మెంట్ తదితర అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయనున్నారు. అనంతరం ప్రజాప్రతినిధులు, ప్రజల నుంచి వినతిపత్రాలను స్వీకరిస్తారు.

### అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది : మంత్రి పొన్నం

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి జరగాల్సి ఉందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. గత పదేళ్ల పాలనలో తెలంగాణ ఉద్యమకారులు, అమరవీరుల ఆశయాలకు తగిన ప్రాధాన్యత దక్కలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్య, వైద్యం, సాగునీరు, మౌలిక వసతులు, సంక్షేమం తదితర రంగాల్లో అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. గత 10 సంవత్సరాలుగా శాతవాహన యూనివర్సిటీకి కనీసం వీసీనీ కూడా నియమించలేదన్నారు. అభివృద్ధితో పాటు ఎల్ఎల్‌బీ, ఎల్ఎల్ఎం, ఫార్మసీ, ఇంజనీరింగ్ విద్యా అవకాశాలను పెంచామని తెలిపారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్స్, తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ నిర్మాణానికి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ప్రజలకు సంక్షేమ పథకాల అమలులో ఎలాంటి లోటు లేకుండా ప్రజాపాలన ప్రభుత్వం ముందుకు సాగుతోందని మంత్రి తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యంతో పాటు స్వయం సహాయక సంఘాలకు వడ్డీలేని రుణాల పరిమితిని పెంచి మహిళా సాధికారతకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, గృహజ్యోతి కింద 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, అర్హులైన వారికి రేషన్ కార్డులు, సన్నబియ్యం, రైతు భరోసా, రైతులకు బోనస్, కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ తదితర సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. నిరుద్యోగులకు 70 వేలకుపైగా ఉద్యోగ నియామకాలు



చేపట్టామని, విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని హాస్టళ్లలో డైట్, కాస్మెటిక్ ఛార్జీలను పెంచామని తెలిపారు. కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో సాగునీటి ప్రాజెక్టుల పూర్తికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని మంత్రి తెలిపారు. ఎల్లంపల్లి, లోయర్ మానేరు, మిడ్ మానేరు, అప్పర్ మానేరు, గౌరవెల్లి, కలికోట సూరంపేట తదితర ప్రాజెక్టుల పురోగతిపై ప్రభుత్వం దృష్టి పెట్టిందన్నారు. గౌరవెల్లి ప్రాజెక్టు భూసేకరణ కోసం రూ.250 కోట్లు కేటాయించామని, మిడ్ మానేరు ప్రాజెక్టు బాధితుల పెండింగ్ సమస్యల పరిష్కారానికి నిధులు విడుదల చేసినట్లు తెలిపారు.

### కరీంనగర్ అభివృద్ధిపై సీఎం దృష్టి

మానేరు రివర్ ఫ్రంట్, డంపింగ్ యార్డ్, కరీంనగర్ రింగ్ రోడ్డు తదితర కీలక అంశాలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టిలో ఉన్నాయని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని ప్రజాప్రతినిధులందరితో సమన్వయం చేసుకుంటూ వ్యవసాయ, పారిశ్రామిక, విద్యా, వైద్య రంగాల్లో జిల్లాను మరింత అభివృద్ధి చేయడానికి కృషి చేస్తామని అన్నారు. కరీంనగర్ పర్యటన అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిరిసిల్లకు వెళ్లనున్నారన్నారు. డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ విగ్రహం వద్ద నుంచి పాదయాత్ర నిర్వహించి, అనంతరం భారీ బహిరంగ సభలో పాల్గొని ప్రసంగించనున్నారన్నారు. నేతన్నల సమస్యల పరిష్కారం, పాత బకాయిల చెల్లింపుతో పాటు చేనేత, పవర్‌లూమ్ రంగానికి ప్రభుత్వం అండగా ఉంటుందనే భరోసాను ముఖ్యమంత్రి తన పర్యటన ద్వారా కల్పించనున్నారన్నారు.

### ఏర్పాట్లను సమీక్షించిన జిల్లా కలెక్టర్ చిత్ర మిశ్రా

నూతన కలెక్టరేట్ ప్రారంభోత్సవానికి ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి కరీంనగర్‌కు రానున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ చిత్ర మిశ్రా భద్రతా ఏర్పాట్లను ముమ్మరం చేశారు. సీఎం పర్యటనను విజయవంతంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం, పోలీస్ శాఖ సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేసారు. ముఖ్యమంత్రి రాక, కార్యక్రమాల నిర్వహణ, కాన్వాయ్ రాకపోకలు, తిరుగు ప్రయాణం వరకు చేపట్టాల్సిన భద్రతా చర్యలను పరిశీలించి సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. అనంతరం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో భద్రత, ప్రోటోకాల్, ఇతర ఏర్పాట్లపై అన్ని శాఖల అధికారులకు సూచనలు చేశారు. ముఖ్యమంత్రి పర్యటనకు ముందు నిర్వహించే అడ్వాన్స్‌డ్ సెక్యూరిటీ లైజన్ సమీక్షలో భద్రతా ఏర్పాట్లు, బందోబస్తు, హెలిప్యాడ్, సీఎం కాన్వాయ్ వెళ్లే మార్గం, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్, అత్యవసర వైద్య సేవలు, అగ్నిమాపక ఏర్పాట్లు, ప్రోటోకాల్ తదితర అంశాలను సమీక్షించారు. సీఎం పర్యటించే ప్రాంతాల్లో భద్రతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సీపీ గౌస్ ఆలం, జెసి అశ్విని తానాజీ వాకడే, అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీవో షర్మిల, గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, మాజీ సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, వెలిచాల రాజేందర్ రావు, ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# నేడు సిరిసిల్లలో సీఎం గర్జన

### లక్ష మందితో సభకు అన్ని ఏర్పాట్లు పూర్తి!
### 1000 బస్సుల్లో జన సమీకరణ
### 2000 మంది పోలీసులతో భారీ బందోబస్తు,
### నేడు 375 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాప

**సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త** జిల్లా చరిత్రలోనే అతిపెద్ద బహిరంగ సభకు సిరిసిల్ల ముస్తాబైంది. నేడు జరగనున్న సీఎం రేవంత్ రెడ్డి సభ కోసం లక్ష మంది టార్గెట్ గా జన సమీకరణ పూర్తయింది. గత నాలుగైదు రోజులుగా రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, వాకిటి శ్రీహరి, ప్రభుత్వ విప్ లు ఆది శ్రీనివాస్, విజయ రమణారావు మండలాల వారిగా పర్యటించి బాధ్యతలు అప్పగించారు.ప్రతి మండలానికి ఒక ఎమ్మెల్యే, ఒక నేతకు బాధ్యత అప్పగించారు. సుమారు 1000 ఆర్టీసీ బస్సులతో పాటు వందలాది ప్రైవేట్ వాహనాల్లో జనాలను తరలించేందుకు సిద్ధం చేశారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా అధ్యక్షుడు సంగీతం శ్రీను, సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డిల ఆధ్వర్యంలో గ్రూపులకు అతీతంగా నేతలంతా ఒక్కటై పనిచేస్తున్నారు.2000 మంది పోలీసులతో కట్టుదిట్టమైన భద్రత సీఎం పర్యటన నేపథ్యంలో జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఆధ్వర్యంలో 2000 మంది పోలీసులతో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. సీఎం పాదయాత్ర చేసే 3 కిలోమీటర్ల మేర రూట్ మొత్తం బారికేడ్లు, సీసీ కెమెరాలతో నిఘా పెట్టారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. సిరిసిల్లకు వస్తున్న సీఎం రేవంత్ రెడ్డి సుమారు 375 కోట్ల అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. ఇందులో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్, రోడ్లు, ఇతర అభివృద్ధి పనులు ఉన్నాయి. అదే సమయంలో నేతన్నల కోసం, వస్త్ర పరిశ్రమ కోసం ఏవైనా వరాలు కురిపిస్తారా? వర్కర్ టు ఓనర్ షెడ్లపై ప్రకటన వస్తుందా? అని కార్మిక లోకం ఆశగా ఎదురుచూస్తోంది.





# గుర్తింపు హోదాపై న్యాయపోరు

### గడువు ముగిసిందంటున్న ప్రత్యర్థి సంఘాలు
### నాలుగేళ్లంటున్న ఏఐటీయూసీ వర్గాలు
### ఎన్నికల కోసం హైకోర్టును ఆశ్రయించిన టీజీబీకేఎం
### సమాన హోదాపై కేంద్ర కార్మికశాఖ జోక్యం

**గోదావరిఖని, ప్రభాత వార్త:** సింగరేణి కాలరీస్‌లో గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల వివాదం కేవలం ఎన్నికల నిర్వహణ అంశంగా కాకుండా.. కార్మిక సంఘాల ఆధిపత్య పోరుగా మారుతోంది. 2023 డిసెంబరు 27న జరిగిన ఏడో దఫా ఎన్నికల్లో ఏఐటీయూసీ గుర్తింపు సంఘంగా, ఐఎన్‌టీయూసీ ప్రతినిధి సంఘంగా నిలిచాయి. అయితే ప్రస్తుతం ఆ గుర్తింపు కాలపరిమితిపైనే వివాదం ముదిరింది. రెండేళ్ల గడువు ముగిసిందని టీజీబీకేఎస్ సహా ప్రత్యర్థి సంఘాలు వాదిస్తుండగా.. గుర్తింపు కాలం నాలుగేళ్లని ఏఐటీయూసీ వర్గాలు చెబుతున్నాయి. దీంతో అసలు గుర్తింపు ఎప్పటివరకు చెల్లుబాటులో ఉంటుందన్న అంశం కోర్టు ముందుకు వెళ్లింది.

### మొదలు.. ముగింపు?.....

2023 డిసెంబరు 27న ఎన్నికలు జరిగినప్పటికీ గుర్తింపు ధ్రువపత్రం జారీకి సంబంధించిన ప్రక్రియ అనంతరం అధికారిక గుర్తింపు కొనసాగింపు విషయంలో కాలపరిమితిపై భిన్నాభిప్రాయాలు ఏర్పడ్డాయి. గుర్తింపు పత్రం అందిన తేదీ నుంచి రెండేళ్లు లెక్కిస్తే 2026 సెప్టెంబరు 8తో గడువు ముగిసిందని ప్రత్యర్థి సంఘాలు చెబుతున్నాయి. ఇక ఎన్నికల ప్రక్రియ, గుర్తింపు నిబంధనలను ఆధారంగా చేసుకుని నాలుగేళ్ల కాలపరిమితి వర్తిస్తుందని ఏఐటీయూసీ వర్గాలు వాదిస్తున్నాయి. ఈ రెండు వాదనల్లో ఏది చెల్లుబాటవుతుందన్నదే ప్రస్తుతం కీలకంగా మారింది.

### కోర్టుకు చేరిన ఎన్నికల వ్యవహారం....

గుర్తింపు కాలపరిమితి ముగిసిన వెంటనే కొత్త ఎన్నికలు నిర్వహించాలని కోరుతూ టీజీబీకేఎస్ అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. పిటిషన్‌పై విచారణ సందర్భంగా తదుపరి పరిణామాలు వెలువడాల్సి ఉంది. దీంతో ఎన్నికల నోటిఫికేషన్ ఎప్పుడు వస్తుందన్న దానికంటే.. ప్రస్తుత గుర్తింపు హోదాపై న్యాయస్థానం ఎలాంటి వైఖరి తీసుకుంటుందన్నదానిపైనే కార్మిక సంఘాల దృష్టి కేంద్రీకృతమైంది.

### సమాన హోదా కోసం ఒత్తిడి..

న్యాయ వివాదం తేలే వరకు అన్ని నమోదిత కార్మిక సంఘాలకు సమాన హోదా కల్పించాలని ప్రత్యర్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. కార్మికుల సమస్యలపై యాజమాన్యం నిర్వహించే అధికారిక చర్చలకు అన్ని సంఘాల ప్రతినిధులను ఆహ్వానించాలని కోరుతున్నాయి. ఈ అంశంపై డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ నుంచి సింగరేణి యాజమాన్యానికి వివరణ కోరినట్లు సంఘాల వర్గాలు వెల్లడిస్తున్నాయి. ఎన్నికలు నిర్వహించాలా.. లేక అప్పటివరకు అన్ని సంఘాలకు సమాన హోదా కల్పించాలా అన్న దానిపై యాజమాన్యం నిర్ణయం తీసుకోవాల్సి ఉంది.

### గేట్ల వద్ద కదలిక...

కోర్టు వివాదం కొనసాగుతున్నప్పటికీ కోల్‌బెల్ట్‌లో కార్మిక సంఘాల కదలికలు మాత్రం ఆగలేదు. కొత్తగూడెం, మందమర్రి, బెల్లంపల్లి, గోదావరిఖని, భూపాలపల్లి ప్రాంతాల్లో గేట్ సమావేశాలు, కార్మికులతో సంప్రదింపులు, ప్రచార కార్యక్రమాలు ఊపందుకుంటున్నాయి. ఆధారిత ఉద్యోగాల పునరుద్ధరణ, గనుల ప్రైవేటీకరణ, కార్మికుల హక్కులు, వేతనాలు, సంక్షేమ అంశాలను ముందుకు తెస్తూ సంఘాలు తమ బలాన్ని చాటుకునే ప్రయత్నం చేస్తున్నాయి.

### ఆధిపత్యానికి అగ్నిపరీక్ష...

సింగరేణిలో గుర్తింపు సంఘం హోదా అంటే యాజమాన్యంతో అధికారిక చర్చల్లో కీలక స్థానం. అందుకే తదుపరి ఎన్నికలు ఏ సంఘానికి ఎలాంటి బలం ఉందో తేల్చే పోరుగా మారనున్నాయి. ఒకవైపు ప్రస్తుత గుర్తింపు కొనసాగింపుపై న్యాయపోరు.. మరోవైపు ఎన్నికల కోసం ప్రత్యర్థి సంఘాల ఒత్తిడి.. ఇంకోవైపు క్షేత్రస్థాయిలో బలప్రదర్శనతో సింగరేణిలో వాతావరణం వేడెక్కుతోంది. కోర్టు నిర్ణయం, కేంద్ర కార్మికశాఖ వైఖరి, యాజమాన్యం తదుపరి చర్యలతోనే ఈ వివాదానికి దిశ స్పష్టమయ్యే అవకాశం ఉంది.

ONE FAMILY. ONE VISION. ONE MISSION
THE SINGARENI COLLIERIES COMPANY LIMITED
SCCL

# ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న మున్సిపాలిటీ అధికారులు

**బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఉప్పు రాజకుమార్.. దుమ్ము నిండిన రోడ్లను ఊడుస్తూ నిరసన తెలిపిన బి ఆర్ ఎస్ నాయకులు**

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** ప్రజల ప్రాణాలతో మున్సిపాలిటీ అధికారులు చెలగాటమాడుతున్నారని బీ ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షుడు ఉప్పు రాజకుమార్ విమర్శించారు. మంగళవారం బీఆరఎస్ పట్టణ అధ్యక్షుడు ఉప్పు రాజకుమార్ నాయకత్వంలో బీఆరఎస్ నాయకులు, కార్యకర్తలు అందరూ కలిసి ప్రభుత్వ మాతా శిశు సంరక్షణ కేంద్రం పక్కన గల రహదారిపై చీపుర్లు పట్టి రోడ్లను ఊడ్చి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఉప్పు రాజకుమార్, మాజీ కౌన్సిలర్ బిక్షపతి మాట్లాడుతూ, ఇది పెద్దపల్లి పట్టణమో లేక దుబ్బపల్లి పట్టణమో అర్థం కావడం లేదని మున్సిపల్ పాలకవర్గం, అధికారుల తీరుపై మండిపడ్డారు. మున్సిపల్ అధికారులు రోడ్ల పరిశుభ్రతను గాలికి వదిలేసారని, వారి విధులను నిర్వహించడంలో పూర్తిగా విఫలమయ్యారని ధ్వజమెత్తారు. కమాన్ రోడ్డు, జెండా రోడ్డు, సాగర్ రోడ్డు, కూనారం రోడ్డు, టీచర్స్ కాలనీ, బస్టాండ్ రోడ్డు ఇలా పట్టణంలోని ఏ రహదారి చూసినా దుమ్ము ధూళితో నిండిపోయిందని ఆరోపించారు. దీనివల్ల పట్టణ ప్రజలు, వృద్ధులు, చిన్నపిల్లలు శ్వాసకోశ సంబంధిత వ్యాధుల బారిన పడే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇది కేవలం ఫొటోల కోసమో, ప్రచారం కోసమో చేస్తున్న కార్యక్రమం కాదని, అధికారులు ఇప్పటికైనా స్పందించి యుద్ధప్రాతిపదికన ప్రతిరోజూ పట్టణంలో



రోడ్ల శుభ్రత కార్యక్రమాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత పాలకవర్గం, అధికారులపై ఉందన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని ఆయన సూచించారు. ఈ నిరసన కార్యక్రమంలో బీఆరఎస్ మున్సిపల్ కౌన్సిలర్ వెన్నం సుజాత రవీందర్, మాజీ కౌన్సిలర్లు లైశెట్టి బిక్షపతి, పూదరి చంద్రశేఖర్, ఖదీర్ ఖాన్, కనుకుర్తి కార్తీక్, మాజీ మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు ఎండీ ఫహీం, జావీద్, నాయకులు పల్లె మధు, కొంతం సురేష్, బొడ్డుపల్లి రమేష్, వైద శ్రీనివాస్, మహబూబ్, నుగిళ్ళ వీరేశం, జుబేర్, అజార్, పెంచాల శ్రీకాంత్, పొలం సతీష్ యాదవ్, పాల్గొన్నారు.

# ప్రజల దృష్టిని మళ్లించేందుకే కాంగ్రెస్ రాజకీయ నాటకాలు

**బిజెపి పెద్దపల్లి పట్టణ అధ్యక్షుడు పెంజర్ల రాకేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె సదానంపెద్దపల్లిలో సిఎం దిష్టిబొమ్మ దహనం, నిరసన**

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** పెద్దపల్లి కలెక్టరేట్ ముందు ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు చేపట్టిన ధర్నా, దిష్టిబొమ్మ దహనం కేవలం ప్రజల దృష్టిని మళ్లించేందుకు ఆడుతున్న రాజకీయ నాటకం అని బిజెపి పెద్దపల్లి పట్టణ అధ్యక్షుడు పెంజర్ల రాకేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె సదానంద మండిపడ్డారు. మంగళవారం పెద్దపల్లిలో వారి ఆధ్వర్యంలో సిఎం దిష్టిబొమ్మ దహనం, నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ వైఫల్యాలు, అబద్ధాలు కప్పిపుచ్చుకోవడానికే ఎమ్మెల్యే విజయరమణ రావు చవకబారు డ్రామాలు ఆడుతున్నారని తీవ్రంగా ఖండించారు. మీకు చాతనైతే ముందు రైతులకు 24 గంటల కరెంట్ ఇచ్చి ఎస్సారెస్పీ నీళ్లు వదిలి మాట్లాడాలని, ఎస్ ఐ ఆర్ తప్పుదోవ పట్టించే ముందు మీ కాంగ్రెస్ సర్పంచుల గ్రామాల మిస్సయిన ఓటర్ల వివరాలు బయటపెట్టాలని అన్నారు. ముందుగా మీరు ప్రాతినిధ్యం వహిస్తున్న గ్రామాల్లో తొలగించారంటున్న ఓటర్ల నిజమైన జాబితాను బయటపెట్టండి లేదా ప్రజలకు అబద్ధాలు చెప్పినందుకు క్షమాపణ చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కారెంగుల శ్రీనివాస్, చిలివేరి సంపత్,



సీనియర్ నాయకులు తంగెడ రాజేశ్వరరావు, పొల్సాని సంపత్ రావు, గర్రెపల్లి నారాయణస్వామి, వేల్లంపల్లి శ్రీను, జ్యోతిబాస్, తూడు రవి, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ గౌడ్, రాజేంద్రప్రసాద్, ఫహీమ్, రమేష్, వెంకటేష్, ఎర్రోళ్ల శ్రీకాంత్, ఉప్పు కిరణ్, మహంతా, రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, పట్టణ, మండల ప్రధాన కార్యదర్శులు, ఉపాధ్యక్షులు, కార్యదర్శులు, కోశాధికారులు, యువ మోర్చా నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


**IN THE COURT OF THE HON'BLE PRINCIPAL DISTRICT JUDGEAT::JAGTIAL**

G.W.O.P. No.14 of 2026 Between :-1. Sara Nishath W/o Late M.A Moin, Age: 38 Years, R/o: H.No 5-5-96, Gunj Street of Jagtial town and Mandal, Jagtial District.2. Md Abdul Hassan S/o Late M.A Moin, Age 17 Years (Minor)3. Sayma Naaz S/o Late M.A Moin, Age 13 Years (Minor)4. Md Abdul Hussain S/o Late M.A Moin, Age 11 Years (Minor). All are R/o: H.No 5-5-96, Gunj Street of Jagtial town and Mandal, Jagtial District.And..Petitioner1 The Sub Registrar Jagtial2. To whomsoever it may concerned..RespondentsWhere as the above named petitioners by plaintiff have filed GWOP suit against the respondents No 1 & 2 and inspite of sending of notice you are evading to take the same the case is posted to 30-09-2026 at 10:30 AM for your appearance and counter and defends if any before the Hon'ble Court filing which the matter will be decided in your absence(By Order of the Court)

**Sd/-Bhumi Ramana Kumar**

**Advocate for**

Petitioner /Plaintiff Dharoor Camp Jagtial H.No B-85Pin No 505327Cell No 9966615514RAMANA KUMAR BHUMIB.Sc., M.A., LL.B.ADVOCATEH.No. B-85, Dharoor Camp, JAGTIAL-505 455 (T.S.) 99666 15514


# భక్తులకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

**పుష్కరాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగవద్దు అధికారులు అన్ని ఏర్పాట్లు చేయాలి జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై సమీక్ష**

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** గోదావరి పుష్కరాలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు లేకుండా అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారుగోదావరి పుష్కరాలు-2027 నేపథ్యంలో జిల్లాలో చేపడుతున్న అభివృద్ధి పనులు, భక్తులకు కల్పించాల్సిన మౌలిక వసతులు, భద్రతా ఏర్పాట్లపై మంగళవారం జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. పుష్కరాలకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున ముందస్తు ప్రణాళికతో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.జిల్లాలో ధర్మపురి, కోటిలింగాల, వెల్గటూర్, ఇబ్రహీంపట్నం, మల్లాపూర్, బీర్పూర్, రాయికల్ మండలాల పరిధిలోని గోదావరి తీర ప్రాంతాల్లో పుష్కర ఘాట్లను అభివృద్ధి చేస్తున్నట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు. పుష్కరాల సందర్భంగా జిల్లాలో సుమారు 2.40 కోట్ల మంది భక్తులు వచ్చే అవకాశం ఉందని అంచనా వేశారు.పుష్కరాల ఏర్పాట్ల కోసం వివిధ శాఖలకు కలిపి రూ.220.41 కోట్ల నిధులు మంజూరైనట్లు వివరించారు. ఇరిగేషన్, ఎండోమెంట్స్, పంచాయతీరాజ్, ఆర్అండ్‌బీ, ప్రజారోగ్యం, నీటి సరఫరా-పారిశుధ్యం, పర్యాటకం తదితర శాఖల ఆధ్వర్యంలో వివిధ అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని అన్నారు. ధర్మపురి ఉగ్ర నరసింహస్వామి ఆలయ పునరుద్ధరణకు రూ.10 కోట్లు, కోటిలింగాల ఆలయ పునరుద్ధరణకు రూ.10 కోట్లు మంజూరై పనులు ప్రారంభమైనట్లు అధికారులు తెలిపారు. కోటిలింగాల ఆలయ పునరుద్ధరణలో భాగంగా పాత ఆలయ కూల్చివేత పనులు పూర్తయ్యాయని వివరించారు. ధర్మపురి ఘాట్లకు, కోటిలింగాల ఘాట్‌కు ఇరిగేషన్ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక నిధులతో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు అధికారులు వివరిం చారు. పుష్కరాలకు వచ్చే భక్తుల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా రహదారుల అభివృద్ధి, విస్తరణ, ఘాట్లకు అనుసంధాన రహదారుల నిర్మాణ పనులను సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమీక్షలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి. రాజ గౌడ్, ఆర్డీవోలు, కలెక్టరేట్ ఏవో కిషన్, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ శాఖ అధికారులు, తహసీల్దార్ లు, ఎంపిడివోలు, సంబంధిత అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు



# భార్యపై పెట్రోల్ యాసిడ్‌తో దాడి .. భర్త అరెస్ట్

**కొత్తపల్లి సెప్టెంబర్29( ప్రభాతవార్త)** కొత్తపల్లి మండలం చింతకుంట గ్రామానికి చెందిన మొలంగూరు అనుష కు దాదాపు 16 సంవత్సరాల క్రితం ఆంజనేయులు అనే వ్యక్తితో వివాహం జరిగింది వారికి ఇద్దరు పిల్లలు. కొంతకాలంగా అనూష భర్త ఆంజనేయులు తన భార్య భక్తు గోపి అనే వ్యక్తితో చనువుగా ఉంటుందని భార్యాభర్తలు మధ్య గొడవలు జరుగుతున్నాయి ఆమె గోపి తో అక్రమ సంబంధం పెట్టుకునిందని అనుమానంతో అనూష ను బెదిరించగా అనూష ప్రస్తుతం కరీంనగర్ కిసాన్ నగర్ లో ఉంటుంది ఆమె కదలికలను గమనించిన భర్త ఆంజనేయులు మంగళవారం చింతకుంట ప్రభుత్వ స్కూల్ వద్దకు అనూష రాగా ముందస్తు పథకం ప్రకారం ఆంజనేయులు అతని తండ్రి లక్ష్మీనారాయణ ఇద్దరు వచ్చి అనూషతో మాట్లాడేది ఉంది అని చెప్పి పక్కకు పిలిచి పెట్రోల్ , ఆసిడ్ పోసి కారంపొడి చల్లి అగ్గిపెట్టతో అంటించే ప్రయత్నం చేయగా తేరుకున్న అనూష గట్టిగా అరవడంతో పాఠశాలలోని టీచర్లు బయటకు రాగా ఇద్దరు అక్కడి నుండి పారిపోయారు. మొలంగూరి అనిషా ఫిర్యాదు మేరకు హత్యాయత్నం కేసు నమోదు చేసి నేరస్తుడు అయిన మొలంగూరు ఆంజనేయులు అరెస్టు చేశామని ప్రస్తుతం మొలంగూరు లక్ష్మీనారాయణ పరారీలో ఉన్నాడని కేసు దర్యాప్తు చేస్తున్నట్లు కొత్తపల్లి పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ బిల్లా కోటేశ్వర్ తెలిపారు

# సన్న బియ్యం పేరిట పీడీఎస్ బియ్యం రీసైక్లింగ్ దందా రట్టు

**కరీంనగర్ పద్మనగర్‌లో పోలీసుల దాడి**

**306.88 క్వింటాళ్ల రేషన్ బియ్యం, ట్రాలీ ఆటో స్వాధీనం**

**పాలిష్ చేసి ప్రముఖ బ్రాండ్ల సంచుల్లో ప్యాకింగ్.. ప్రజలకు అధిక ధరలకు విక్రయం.. మిల్లు యజమాని సహా ఐదుగురిపై కేసు నమోదు - కరీంనగర్॥ టౌన్ సీఐ వెల్లడి**

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త : పేదలకు అందాల్సిన పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్ (పీడీఎస్) రేషన్ బియ్యాన్ని తక్కువ ధరకు కొనుగోలు చేసి, వాటికి పాలిష్ పట్టి ప్రముఖ బ్రాండెడ్ సన్న బియ్యంగా మార్చి ప్రజలకు విక్రయిస్తున్న దందాను కరీంనగర్॥ టౌన్ పోలీసులు గుట్టురట్టు చేశారు. విశ్వసనీయ సమాచారం మేరకు కరీంనగర్ పట్టణంలోని పద్మనగర్ ఇండస్ట్రియల్ ఏరియాలో గల హనుమాన్ ఇండస్ట్రీస్ రైస్ మిల్లుపై పోలీసులు మెరుపు దాడి నిర్వహించారు. ఈ దాడిలో సుమారు 306.88 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యంతో పాటు రవాణాకు ఉపయోగిస్తున్న ట్రాలీ ఆటో (టీజీ02 హెచ్‌టీఆర్6674) ను స్వాధీనం చేసుకున్నారు.

**అక్రమ సంపాదనకు నకిలీ బ్రాండ్ల వల : పోలీసుల కథనం ప్రకారం..**

అశోక్‌నగర్‌కు చెందిన రైస్ మిల్ యజమాని తొడుపునూరి కరుణాకర్ (50) తన వద్ద పనిచేసే గుమాస్తా కొమ్మల్ల తిరుపతయ్య, అకౌంటెంట్ బోనాల సుమశ్రీ, సప్లయర్ కట్ట మురళిధర్, డ్రైవర్ మల్క తిరుపతిల సహాయంతో బీపీఎల్/పీడీఎస్ లబ్ధిదారుల నుంచి తక్కువ ధరకు రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేస్తున్నాడు. అనంతరం ఆ బియ్యాన్ని మిల్లులో రీ పాలిష్ చేసి బీపీటీ, హెచ్ఎమ్‌టీ, నం.1 కర్నూలు, టమాటో గోల్డ్, జేఎస్ఆర్, కిసాన్, రాజా గోల్డ్, డబుల్ హౌస్, అన్నపూర్ణ తదితర ప్రముఖ బ్రాండ్ల సంచులలో నింపి ప్రజలను నమ్మించి అధిక ధరలకు విక్రయిస్తున్నాడు. ఈ సమాచారంతో పంచుల సమక్షంలో దాడి చేసిన పోలీసులు మిల్లులో, ట్రాలీ ఆటోలో ఉన్న 306.88 క్వింటాళ్ల బియ్యాన్ని సీజ్ చేశారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి, తదుపరి దర్యాప్తు వేగవంతం చేసినట్లు కరీంనగర్॥ టౌన్ పోలీస్ స్టేషన్ సీఐ సృజన్ రెడ్డి తెలిపారు.



# మూడు కిలోమీటర్ల రోడ్డు కోసం మూడు మండలాల ప్రజల దశాబ్దాల నిరీక్షణ

### బురద నీటిలో కేక్ కట్ చేసి మన్నెగూడెం యువత వినూత్న నిరసన



**భీమారం, ప్రభాతవార్త :** కేవలం మూడు కిలోమీటర్ల రోడ్డు.. నిర్మిస్తే మూడు మండలాల ప్రజల రాకపోకల కష్టాలు తీరతాయి! కానీ పాలకుల నిర్లక్ష్యం, అధికారుల ఉదాసీనతతో దశాబ్దాలుగా ఆ మార్గం బాగుపడటం లేదు. హామీలు ఇవ్వడం.. ఓట్లు వేసిన తర్వాత విస్మరించడం పరిపాటిగా మారింది. భీమారం మండలంలోని మన్నెగూడెం నుంచి తక్కలపల్లి వెళ్లే రహదారి దుస్థితిపై విసిగివేసారిన స్థానిక యువత రాజకీయాలకు అతీతంగా వినూత్న నిరసన బాట పట్టారు. మంగళవారం రోజున

మన్నె గూడెం శివారులోని ఎల్లమ్మ గుడి సమీపంలో వర్షపు నీటితో నిండి, బురద మయంగా మారిన రోడ్డు గుంతల మధ్యలోనే యువకులు కేక్ కట్ చేసి పాలకుల తీరును తప్పు పట్టారు. రోడ్డు నిర్మాణం పూర్తయ్యేంత వరకు ఇకపై ప్రతి నెలా 29వ తేదీన ఇదే తరహాలో కేక్ కట్ చేస్తూ నిరసన తెలుపుతామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన సిహెచ్. కర్ణాకర్ రావు మాట్లాడుతూ ఈ మూడు కిలోమీటర్ల రోడ్డు కోసం దశాబ్దాలుగా పోరాడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. గత ఎమ్మెల్యే పదేళ్ల పదవీ కాలంలో కేవలం హామీలతోనే సరిపెట్టారని, అలాగే ప్రస్తుత ఎమ్మెల్యే సైతం ఎన్నికల ప్రచారంలో "నేను గెలిచిన 100 రోజుల్లోనే నిధులు తీసుకువచ్చి రోడ్డు వేయిస్తా" అని మన్నెగూడెం గ్రామ ప్రజల అందరిముందు హనుమండ్ల గుడి వద్ద హామీ ఇచ్చారని, కానీ ఆయన గెలిచి రెండున్నర సంవత్సరాలు గడిచినా ఇప్పటివరకు నిధులు మంజూరు చేయించ లేదన్నారు. అలాగే జంబి కుంట రమేష్, తొట్ల మహేష్ మాట్లాడుతూ ఈ మూడు కిలోమీటర్ల రహదారిని అభివృద్ధి చేస్తే భీమారం మండలంతో పాటు పరిసర మూడు మండలాల ప్రజలకు కోరుట్ల పట్టణానికి వెళ్లడానికి అత్యంత సమీప మార్గంగా మారు తుందని తెలిపారు. అత్యవసర సమయాల్లో రోగులను, గర్భిణులను కోరుట్లలోని ఆస్పత్రులకు తర లించాలంటే ఈ గుంతల రోడ్డు వల్ల తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం, సంబం ధిత శాఖల ఉన్నతాధి కారులు స్పందించి, తక్షణమే నిధులు మంజూరు చేసి పనులు ప్రారం భించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళ నలను మరింత ఉధృతం చేస్తామని అన్నారు. అనంతరం గ్రామ యువకులు మాట్లాడుతూ రోడ్డు సమస్యపై అధికారులు, పాలకుల దృష్టి ఆకర్షించేందుకే ఈ వినూత్న నిరసన చేపట్టాం అని హామీలు ఇచ్చి మరిచిపోవడం అలవాటుగా మారిందని రహదారి నిర్మాణం పూర్తి అయ్యేవరకు ప్రతినెలా 29వ తారీఖున ఇలాగే రోడ్డు గుంతల్లో కేక్ కట్ చేస్తూ ప్రభుత్వానికి నిరసన తెలుపుతామన్నారు. ఈ వినూత్న నిరసన కార్యక్రమంలో గ్రామ యువకులు సిహెచ్. కరుణాకర్ రావు, తొట్ల మహేష్, బండి ప్రదీప్, కైరంకొండ ప్రసాద్, వెంకటేష్, ఎస్. బిక్షపతి, జె. రమేష్, రాకేష్ రావు, అందె సాయి తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త



## ప్యారడైజ్ సినిమాను వీక్షించిన ఎమ్మెల్యే డా. సంజయ్

కోరుట్ల, ప్రభాతవార్త :



కోరుట్ల పట్టణంలోని కిన్నెర్ థియేటర్‌లో ప్రదర్శిస్తున్న ప్యారడైజ్ సినిమాను కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్ బీఆర్ఎస్ నాయ కులతో కలిసి వీక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. సంజయ్తో పాటు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు..

## పూల సాగుతో అధిక లాభాలు

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :



మండలంలోని ధర్మారం గ్రామంలో రైతు కడతల రాజు సాగుచేస్తున్న బంతి పూల తోటను ఉద్యాన విస్తరణ అధికారి అన్వేష్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధర్మారం గ్రామానికి చెందిన రైతు కడతల రాజు ఉద్యానశాఖ సూచనల మేరకు 2 ఎకరాలలో బంతి సాగు చేపట్టడం జరిగింది. ప్రస్తుతం ఆ తోటలో పూల దిగుబడి మొదలైంది ,సరిగ్గా పండగ సమయానికి అధిక దిగుబడి వచ్చి రైతుకు మంచి ఆదాయం వస్తుందని తెలిపారు. ప్రస్తుతం ఉన్న ఎల్నినో పరిస్థితుల దృశ్య రైతులు వరి కాకుండా ఈ విధంగా తక్కువ నీరు అవసరం ఉన్న , ఎక్కువ డిమాండ్ ఉన్న ప్రత్యామ్నాయ పంటలు పండించడం వలన అధిక ఆదాయం పొందవచ్చని పూల తోటలు సాగుచేసుకునే రైతులకు ఉద్యాన శాఖ ద్వారా సబ్సిడీ ఇవ్వడం జరుగుతుందని, ఇతర రైతులు కూడా సీజన్ దృష్టిలో పెట్టుకొని దానికి అనువుగా ఉండే ప్రత్యామ్నాయ పంటలు పండించుకొని ఉద్యాన శాఖ ద్వారా అందించే సబ్సిడీలు సద్వినియోగం చేసుకొని అధిక ఆదాయం పొందాలని ఆకాంక్షించారు.

## దేవి శరన్నవరాత్రోత్సవాల కరపత్రం, వాల్ పోస్టర్‌ల ఆవిష్కరణ

గడపలోపే కులం గడప దాటితే హిందువులం



**కోరుట్ల అర్బన్, ప్రభాతవార్త :** శ్రీ దుర్గా దేవాలయంలో అర్చకులు పాలెపు రామకృష్ణ శర్మ వైదిక నిర్వహణలో జరగబోయే దేవి శరన్నవ రాత్రోత్సవాల కరపత్రాలు, వాల్ పోస్టర్లను ప్రముఖ వ్యాపారవేత్తలు,ఎల్డి శ్రీనివాస్,ఎల్లాల సంతోష్ రెడ్డి, విజయ హాస్పిటల్ వైద్యులు రేగొండ రాజేష్ లు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహణ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు

## దేవుళ్లకు పేద-ధనిక భేదాలా?

### సీఎం రేవంత్ వ్యాఖ్యలను ఖండించిన కోరుట్ల పట్టణ బీజేపీ దిష్టిబొమ్మ దహనం



**కోరుట్ల, ప్రభాతవార్త :** హిందూ దేవతలను పేద, ధనిక అంటూ విభజించేలా సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ బీజేపీ కోరుట్ల పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఆయన దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు కస్తూరి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ దేవుళ్ల మధ్య భేదాలు చూపుతూ హిందువుల మధ్య విభేదాలు సృష్టించే ప్రయత్నం చేయడం తగదని విమర్శించారు. కాశీ విశ్వనాథుడి క్షేత్రమైన వారణాసి నుంచే నరేంద్ర మోదీ లోక్‌సభకు ఎన్నికైన విషయం మర్చిపోయారా? అని ప్రశ్నించారు. ప్రజల ఆరాధ్య దైవాలను రాజకీయ వివాదాల్లోకి లాగడం మానుకోవాలని, సీఎం తన వ్యాఖ్యలను ఉపసంహరించుకుని హిందూ సమాజానికి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ ప్రధాన కార్యదర్శులు ఎర్ర రాజేందర్, చెట్లపెల్లి సాగర్, గందె నవీన్, ఉపాధ్యక్షులు మైదం సత్యనారాయణ, వేమూరి విజయ్, కార్యదర్శులు చిట్యాల రాజేంద్ర కుమార్, నారవేణి విజయ్, బీజేవైఎం అధ్యక్షులు దమ్మ సంతోష్ రెడ్డి, దళిత మోర్చా అధ్యక్షులు బెక్కం అశోక్, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఉరుమడ్ల చరణ్ , బీజేవైఎం జిల్లా సోషల్ మీడియా కో కన్వీనర్ ధామ శ్రావణ్, సీనియర్ నాయకులు ఉరుమళ్ళ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ సమస్య పరిష్కరించాలి

### ఎంపీడీవోకు 5వ వార్డు సభ్యుడి వినతి



**మేడిపల్లి, ప్రభాతవార్త :** మేడిపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని 5వ వార్డు కొండాపూర్ రోడ్డు వైపు కేతనేని గంగారాజం ఇంటి సమీపంలో మురికి కాలువపై ర్యాంపు నిర్మించడంతో పాటు వీధిలో డ్రైనేజీ సౌకర్యం కల్పించాలని కోరుతూ 5వ వార్డు సభ్యుడు కేతవేణి రాజేష్ ఎంపీడీవోకు వినతిపత్రం సమర్పించారు. మురికి కాలువపై ర్యాంపు లేకపోవడంతో వీధిలోని ప్రజలు, పాఠశాల విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని ఆయన పేర్కొన్నారు. మురికి నీరు ప్రవహించే ప్రాంతంలో ప్రజలు రాకపోకలు సాగించాల్సి వస్తుండటంతో పారిశుద్ధ్య సమస్యలు తలెత్తుతున్నాయని తెలిపారు. సమస్యను అత్యవసరంగా పరిగణించి ర్యాంపుతో పాటు డ్రైనేజీ నిర్మాణ పనులు చేపట్టి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు.

## రైతు రిజిస్ట్రేషన్‌కు నేడు చివరి అవకాశం

### ప్రభుత్వ పథకాల ప్రయోజనాలకు నమోదు తప్పనిసరి



భీమారం, ప్రభాతవార్త: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు పొందేందుకు భీమారం మండల రైతులు ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేసుకోవాలని భీమారం ఏఈవో బి. సురేందర్ నాయక్ తెలిపారు. రైతులు తమకు సమీపంలోని వ్యవసాయ విస్తరణ అధికారి, మీ సేవ, సిఎస్సి కేంద్రాన్ని సంప్రదించి ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. రిజిస్ట్రేషన్‌కు సెప్టెంబర్ 30 చివరి తేదీ అని తెలిపారు.

## పురుషుల మహిళ జట్ల ఎంపిక పోటీలు



**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :** అక్టోబర్ 10,11,12 తేదీల్లో జరిగే సీనియర్ రాష్ట్రస్థాయి అత్య పాత్య పోటీలలో పాల్గొనే జగిత్యాల జిల్లా పురుషుల మహిళ జట్ల ఎంపిక పోటీలు జగిత్యాల జిల్లా అత్య పాత్య అసోసియేషన్ ఆధ్వర్యంలో కోరుట్ల కాలేజ్ గ్రౌండ్ లో నిర్వహించడం జరిగింది. ఇందులో సుమారు 150 క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ మాజీ మున్సిపల్ చైర్మన్ అన్నం లావణ్య అనిల్, జగిత్యాల జిల్లా అత్య పాత్య అసోసియేషన్ చైర్మన్ జిందం లక్ష్మీనారాయణ, ప్రెసిడెంట్ వాసం నవీన్ కుమార్ సెక్రటరీ కొక్కుల రాజేష్. ఫిజికల్ డైరెక్టర్లు రవీందర్, వాసాల రాజు మైపాల్ రెడ్డి వాసం సంజయ్ మల్లీశ్వరి విజయ, స్వప్న పిఈటీలు వేణు, సతీష్, సాయి, సుమతి, గౌతమి, అనసూయ, సీనియర్ క్రీడాకారులు దుర్గదాస్, సాయి తదితరులు పాల్గొన్నారు

## కెమిస్టుల డిప్యుటేషన్లపై అభ్యంతరం

**ఖాళీల్లో శాశ్వత పోస్టింగ్‌లు ఇవ్వాలి.. సుమారు 20 పోస్టులు ఖాళీ**



**గోదావరిఖని ,ప్రభాతవార్త:** సింగరేణి సంస్థలో కెమిస్టుల డిప్యుటేషన్ల విధానాన్ని నిలిపివేసి, గుర్తించిన ఖాళీల ఆధారంగా శాశ్వత పోస్టింగ్‌లు కల్పించాలని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి డైరెక్టర్ (పీఏ అండ్ డబ్ల్యూ)కు వినతిపత్రం సమర్పించారు. సంస్థలో జూనియర్ కెమిస్టులు, అసిస్టెంట్ కెమిస్టులు, కెమిస్టులు, సీనియర్ కెమిస్టులు డిప్యుటేషన్ల కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొ న్నారు. వివిధ రకాల నూనెలు, వాయువులు, బొగ్గు నాణ్యత, గ్రేడ్లు, ఇతర పదార్థాలపై అనుభవం కల్పించాలనే ఉద్దేశంతో కెమిస్టులను ఒక ఏరియా నుంచి మరో ఏరియాకు డిప్యుటేషన్‌పై పంపుతున్నారని తెలిపారు. అయితే ఇతర విభాగాల్లో ఖాళీల ఆధారంగా పోస్టింగ్‌లు కల్పిస్తూ, విధుల్లోనే అవస రమైన అనుభవాన్ని పొందే అవకాశం కల్పిస్తున్నారని వివరించారు. అదే విధానాన్ని కెమిస్టుల విషయంలోనూ అమలు చేయాలని కోరారు. తరచూ దూర ప్రాంతాలకు డిప్యుటేషన్‌పై పంపడం వల్ల ఉద్యోగుల కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నాయని పేర్కొన్నారు. పిల్లల చదువులు, కుటుంబ బాధ్యతలు, నివాసం, ప్రయాణ ఖర్చులు, కుటుంబ స్థిరత్వంపై ప్రభావం పడుతోందన్నారు. అనుభవం అవసరమైతే దీర్ఘకాలిక డిప్యుటేషన్లకు బదులుగా ప్రత్యేక శిక్షణ, ఓరియంటేషన్, స్వల్పకాలిక పరిచయ పర్యటనలు నిర్వహించాలని సూచించారు. ఇటీవల 12 మంది కెమిస్టులు సైంటిఫిక్ ఆఫీసర్లుగా పదోన్నతి పొందడంతోపాటు, మరికొందరు పదవీ విరమణ చేయడంతో సుమారు 20 కెమిస్టుల పోస్టులు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. ఈ ఖాళీల్లో అర్హులైన వారికి శాశ్వత పోస్టింగ్‌లు కల్పించడంతోపాటు, ఖాళీ పోస్టులను నియామకాల ద్వారా త్వరగా భర్తీ చేయాలని కోరారు.

## జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్‌పై రైతులకు అవగాహన



**జూలపల్లి,ప్రభాతవార్త:** జూలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామంలో మంగళవారం జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్ (ఎన్ఎంఎన్ఎఫ్) పై రైతు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. రైతులకు ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సీడ్ సర్టిఫికేషన్ ఆఫీసర్ వై. సునీల్ మాట్లాడుతూ రైతులకు రసాయన ఎరువులు, పురుగు మందుల వినియోగాన్ని క్రమంగా తగ్గించి ప్రకృతి వ్యవసాయ పద్ధతులను అవలంబించాలని సూచించారు. ప్రకృతి వ్యవసాయంలో భాగంగా పచ్చిరొట్ట ఎరువులైన జనుము, జీలుగు, పిల్లిపెసర వంటి పంటలను సాగు చేయడం, పశువుల పేడ, వర్మీకంపోస్ట్ వినియోగం, అంతర పంటల సాగు చేపట్టాలని తెలిపారు. అలాగే జీవ ఎరువులైన అజోల్లా, అజోస్పైరిలం, పీఎస్‌బీ, అజటోబాక్టర్, జీవ శిలీంద్ర నాశనులైన ట్రైకోడెర్మా విరిడీ, సూడోమోనాస్, సహజ కీటక నాశనిగా వేపనూనె, వేపపిండి వంటి వాటిని వినియోగించాలని సూచించారు. రైతులు పంటలతో పాటు ఆవులు, గేదెలు, ఎడ్లు, మేకలు, కోళ్ల వంటి పశుపక్ష్యాదులను పెంచుకుంటూ సమగ్ర వ్యవసాయం చేపట్టాలని కోరారు. దేశవాళీ జాతులైన గిర్, సహివాల్, ఒంగోలు ఆవుల పెంపకాన్ని ప్రోత్సహించాలని తెలిపారు. ఆవు పేడ, ఆవు మూత్రంతో తయారు చేసే జీవామృతం, బీజామృతం వంటి ప్రకృతి వ్యవసాయ ఇన్‌పుట్లను వినియోగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తొగరు శ్రీనివాస్ ,ఉప సర్పంచ్ జె కె యాదవ్ , ఏఈఓ జి. కిరణ్మయి, సిపెల్లి గోపాలకృష్ణ, కృషి సఖీలు, పెద్దాపూర్ గ్రామ రైతులు పాల్గొన్నారు.



## రైల్వే కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని ధర్నా..

**అంతర్గాం, ప్రభాత వార్త :** రైల్వే కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రామగుండం రైల్వే స్టేషన్ లో గల క్రూ లాబీ ముందు మంగళవారం సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూరు యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్బంగా యూనియన్ రామగుండం బ్రాంచ్ చైర్మన్, సెక్రెటరీ లు రామారావు, ఓ వై స్వామి లు మాట్లాడారు. లోకో పైలెట్‌ల పని గంటలను 10 గంటలకు కుదించాలని, టిటిఏ లకు ప్రయాణ భత్యా నికి సంబందించిన బకాయిలను వెంటనే విడుదల చేయాలి. రైల్వే ఆసుపత్రి లో సరిపడా సిబ్బంది ని నియమించాలి, అన్ని విభాగాలలో గల ఖాళీలను వెంటనే భర్తీ చేయాలి. 8 వ వేతన కమీషన్ ను వెంటనే అమలు చేయాలనీ డిమాండ్ చేశారు. రైల్వే యాజమాన్యం కార్మికుల సమస్య ల పరిష్కారం లో చూపెడుతున్న నిర్లక్ష్యంను వెంటనే విడనాడాలని పేర్కొ న్నారు. ఈకార్యక్రమం లో మజ్దూరు యూనియన్ నాయకులు వీరన్న, రాథోడ్ ఆనంద్, మోజస్, కుమారస్వామి, కుమార్, రామరాజు, అన్సా రి, అభిరామ్, కిరణ్, సతీష్, రఘు, రవీందర్ పాల్గొన్నారు.

## జీజీహెచ్‌లో అదనపు కలెక్టర్ తనిఖీ

**వైద్య సేవలపై ఆరా**



**గోదావరిఖని, ప్రభాత వార్త:** గోదావరి ఖని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి (జీజీహెచ్), డీఅడిక్షన్ కేంద్రాన్ని పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీరాములు మంగళవారం సందర్శించారు. సంబంధిత అధికారులతో కలిసి ఆయా కేంద్రాల్లో కొనసాగుతున్న సేవలు, అందుబాటులో ఉన్న సౌకర్యాలను పరిశీలించారు. జీజీహెచ్‌లోని వివిధ విభాగాలను సందర్శించిన ఆయన ఆసుపత్రి నిర్వహణ, రోగులకు అందుతున్న వైద్య సేవల గురించి అధికారుల ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం డీఅడిక్షన్ కేంద్రాన్ని పరిశీలించి అక్కడ కొనసాగుతున్న కార్యక్రమాలు, చికిత్స పొందుతున్న వారికి అందు తున్న సేవల వివరాలను తెలుసుకున్నారు. ప్రజలకు అందుతున్న ప్రభుత్వ వైద్య సేవల్లో ఇబ్బందులు లేకుండా చూడాల్సి న అంశాలపై అధికారులతో చర్చించారు. క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలను గుర్తించి అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించినట్లు తెలిసింది. ఈ పర్యటనలో రామగుండం తహసీల్దార్ అలేఖ్య, సీడీపీవో కోటేశ్వరరావు, కలెక్టరేట్ సూపరింటెండెంట్ రాజేందర్, గిర్దావర్‌తో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి పర్యటనకు 550 మంది పోలీసులతో పటిష్ట బందోబస్తు: సీపీ గౌష్ ఆలం



**కరీంనగర్ క్రైమ్,ప్రభాత వార్త :** నూతన సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన ప్రారంభోత్సవం, పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనేందుకు ముఖ్య మంత్రి ఎ. రేవంత్ రెడ్డి నేడు కరీంనగర్‌కు రానున్నారు. ఈ నేపథ్యంలో పటిష్ట భద్రత, ట్రాఫిక్ ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం తెలిపారు. జిల్లా కలెక్టర్, ఇతర ప్రభుత్వ శాఖల సమన్వయంతో ముఖ్యమంత్రి పర్యటన సజావుగా సాగేలా చర్యలు తీసుకున్నామన్నారు. 550 మందితో భద్రత: కమిషనరేట్ పరిధి నుంచి సుమారు 550 మంది పోలీస్ అధికారులు, సిబ్బందిని బందోబస్తు విధుల్లో నియమించారు. **ప్రత్యేక తనిఖీలు:** హెలిప్యాడ్, కాన్వాయ్ మార్గాలు, పాత కలెక్టరేట్ నూతన ఐ డీ ఓ సి పరిసర ప్రాంతాల్లో కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేశారు. **యాక్సెస్ కంట్రోల్ మీడియా:** సభ ప్రాంగణాల్లో అనుమతి పత్రాలు ఉన్న వారికి మాత్రమే ప్రవేశం ఉంటుంది. మీడియా ప్రతినిధుల కోసం ప్రత్యేక గ్యాలరీని కేటాయించారు. **ట్రాఫిక్ మళ్లింపులు:** ప్రతిమ థియేటర్ నుండి మమత థియేటర్ వరకు వాహనాల రాకపోకలను నియంత్రించి, ప్రత్యామ్నాయ మార్గాల్లోకి మళ్లిస్తున్నారు. **అత్యవసర బలగాలు:** ఎలాంటి అత్యవసర పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు ప్రత్యేక రిజర్వ్ బలగాలను సిద్ధంగా ఉంచారు. వాహనదారులు, ప్రజలు ట్రాఫిక్ మళ్లింపులను గమనించి విధుల్లో ఉన్న పోలీసులకు సహకరించాలని పోలీస్ కమిషనర్ విజ్ఞప్తి చేశారు.



## కళాకారుల మండల అధ్యక్షుడికి సన్మానం

**గంగాధరి శ్రీనివాస్‌గౌడ్‌కు అభినందనలు**

**గోదావరిఖని,ప్రభాతవార్త:** అంతర్గాం మండల కళాకారుల అధ్యక్షుడిగా నూతనంగా ఎన్నికైన గంగాధరి శ్రీనివాస్‌గౌడ్‌ను ఆకెనపల్లి గ్రామ సర్పంచ్ గాదె స్రవంతి–సుధాకర్ దంపతులు శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనకు అభినందనలు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో కళాకారులను ప్రోత్సహిస్తూ, కళలు, సాంస్కృతిక కార్యక్రమాల అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఐలవేణి అనసూర్య, వార్డు సభ్యులు, రామాయణం కళాకారుల బృందం సభ్యులు కానుగంటి తిరుపతి, ఐలవేణి సంతోష్, బరిగెల సతీష్, సామల కుమార్, కట్కూరి లక్ష్మణ్, గుడికందుల గురువయ్య, శ్రీరాముల సత్తయ్య, ఆకుల రాము, మాదారవేణి గట్టయ్య, మామిడాల రాయబోసు, మహిళా కళాకారులు పిట్టల మంజుల, నంది లావణ్య, శ్రీరాముల విజయ పాల్గొన్నారు.



## మండల స్థాయి దివ్యాంగుల పిల్లల ఆటల పోటీలు

**జూలపల్లి,ప్రభాతవార్త:** జూలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామంలో మంగళవారం రోజున మండల విద్యాధికారి ఎస్. లక్ష్మణ్ ఆధ్వర్యంలో మండల స్థాయి దివ్యాంగుల ఆటల పోటీలు భవిత సెంటర్ ఎంపీపీఎస్ పెద్దాపూర్ నందు నిర్వహించారు. ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు మండల విద్యాధికారి, సర్పంచ్, ఉప సర్పంచ్ చేతుల మీదుగా బహుమతులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి లక్ష్మణ్ మాట్లాడుతూ దివ్యాంగులను అన్ని రంగాల్లో రాణించేందుకు అందరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తొగరు శ్రీనివాస్, ఉప సర్పంచ్ జెకె యాదవ్, ఎంపిపిఎస్ పెద్దాపూర్ ఇంచార్జి ప్రదానోపాధ్యాయులు జి. పద్మజ, ఉపాధ్యాయులు, ఐఈ ఆర్ పి అనిల్ కుమార్, స్పెషల్ ఎడ్యుకేటర్ శోభ, సీఆర్పీ లు పాల్గొన్నారు.

## ఇందిరా మహిళా శక్తి చీరల పథకం నిధులు విడుదల

**141.48 కోట్లు విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన అధికారులు**

**సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త** ఇందిరా మహిళా శక్తి చీరల పథకం 2025 26 సంవత్సరానికి గాను రూ.92.54 కోట్ల రూపాయాలు విడుదల చేయడం జరిగింది. వివిధ ప్రభుత్వ శాఖలకు యూనిఫారం మరియూ బెడ్డింగ్ మెటీరియల్ సరాఫరాకు గాను 202526 సంవత్సరానికి రూ. 48.94 కోట్ల రూపాయాలు విడుదల చేయడం చేసింది. మొత్తము రూ. 141.48 కోట్లు విడుదల చేయడము జరిగింది. కాగా నిధుల విడుదల చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృషి చేసిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, గ్రంథాల ఛైర్మెన్ నాగుల సత్యనారాయణ, జిల్లా అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్, నియోజకవర్గ ఇంచార్జీ కేకే మహేందర్ రెడ్డి లకు నేతన్నలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## సీఎం పర్యటన సందర్భంగా ట్రాఫిక్ ఆంక్షలు



**కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి కరీంనగర్ పర్యటన సందర్భంగా బుధవారం నగరంలో ట్రాఫిక్ ఆంక్షలు అమల్లో ఉంటాయని పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం, తెలిపారు. ప్రతిమ థియేటర్ టీ జంక్షన్ నుంచి మమత థియేటర్ మీదుగా భగత్ నగర్ టీ జంక్షన్ వరకు వాహనాల రాకపోకలను నియంత్రించనున్నట్లు తెలిపారు. అవసరమైన ప్రాంతాల్లో ట్రాఫిక్‌ను ప్రత్యామ్నాయ మార్గాలకు మళ్లిస్తామని పేర్కొన్నారు. ప్రజలు ట్రాఫిక్ ఆంక్షలను గమనించి, పోలీసులకు సహకరించాలని సీపీ కోరారు. వాహనదారులు ముందస్తుగా ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకుని తమ ప్రయాణాలను కొనసాగించాలని సూచించారు.

## మైనార్టీల అభివృద్ధికి కాంగ్రెస్ పెద్దపీట

### హుజురాబాద్ కాంగ్రెస్ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:**

హుజురాబాద్ నియోజకవర్గంలో మైనార్టీల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తోందని ఆ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు స్పష్టం చేశారు. ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న పనులకు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే మోక్షం కలుగుతోందని ఆయన అన్నారు. మంగళవారం హుజురాబాద్ పట్టణంలోని 13వ వార్డులో గల షాదీఖానా ప్రహరీ గోడ నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన (భూమిపూజ) చేశారు. ఈ సందర్భంగా ప్రణవ్ బాబు మాట్లాడుతూ.... కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ, అభివృద్ధి ఫలాలు అందుతున్నాయన్నారు. మైనార్టీల సంక్షేమం కోసం తమ ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుందని ఉద్ఘాటించారు. ఇందులో భాగంగానే షాదీఖానా ప్రహరీ నిర్మాణం కోసం ప్రత్యేకంగా రూ. 17 లక్షలు కేటాయించినట్లు తెలిపారు. రానున్న రోజుల్లో మైనార్టీల అభ్యున్నతికి, నియోజకవర్గ అభివృద్ధికి మరిన్ని నిధులు కేటాయించేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. వానాకాలం సీజన్‌కు సంబంధించి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. పంట విక్రయించే సమయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు తగిన ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ రొంటాల సుహాసిని, పలువురు వార్డు కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

### జిల్లా వ్యవసాయ అధికారి ఛత్రు నాయక్ హెచ్చరి

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:**

నిబంధనలు ఉల్లంఘించి ఎరువులు, పురుగు మందులు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కరీంనగర్ జిల్లా వ్యవసాయ అధికారి (డీఏఓ) ఛత్రు నాయక్ హెచ్చరించారు. హుజురాబాద్‌లోని పలు ఎరువులు, పురుగుమందుల దుకాణాల్లో మంగళవారం ఉదయం కరీంనగర్ జిల్లా వ్యవసాయ అధికారి (డీఏఓ) ఛత్రు నాయక్, మండల వ్యవసాయ అధికారి (ఎంఏఓ) భూమి రెడ్డి ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా దుకాణాల్లోని రికార్డులను, ఎరువుల నిల్వలను వారు పరిశీలించారు. అనంతరం అధికారులు డీలర్లను ఉద్దేశించి మాట్లాడుతూ... ప్రభుత్వం ధ్రువీకరించిన నాణ్యమైన ఎరువులు, పురుగుమందులను మాత్రమే రైతులకు విక్రయించాలని స్పష్టం చేశారు. వాటిని నిర్ణీత ధరలకే అందించాలని, దొంగ దారిలో విక్రయాలు జరిపినా, కృత్రిమ కొరత సృష్టించినా, చట్ట విరుద్ధమైన చర్యలకు పాల్పడినా



చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృష్ట్యా వరి పంటను కాండం తొలుచు పురుగు, వరి నల్లి, సుడిదోమ ఆశించే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. వీటి నివారణకు రైతులు అప్రమత్తంగా ఉండి, వ్యవసాయ శాఖ అధికారులు సూచించిన మందులను మాత్రమే తగిన జాగ్రత్తలతో, సరైన మోతాదులో పిచికారీ చేయాలని కోరారు. అలాగే, రైతులు పురుగుమందులను ప్రభుత్వం ధ్రువీకరించిన, లైసెన్స్ పొందిన దుకాణాల వద్దనే కొనుగోలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి భూమి రెడ్డితో పాటు పలువురు డీలర్లు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త



## కన్నూరులో పేకాట స్థావరంపై పోలీసుల దాడి ఆరుగురు అరెస్ట్

**కమలాపూర్: ప్రభాత వార్త**

.కమలాపూర్ మండలం కన్నూరు గ్రామంలో అక్రమంగా పేకాట ఆడుతున్న స్థావరంపై మంగళవారం కమలాపూర్ పోలీసులు దాడి నిర్వహించారు. నమ్మదగిన సమాచారం మేరకు ఎస్ఐ అనంతగిరి మధు ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది ఈ దాడి చేపట్టారు. పేకాట ఆడుతున్న రాజు, విజయ్, సురేష్, తిరుపతి, నవీన్ కుమార్, భాస్కర్ అనే ఆరుగురిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ. 9,000 నగదు, 52 పేక ముక్కలు, 3 బైక్‌లు, 4 సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. ఈ సందర్భంగా సీఐ నవీన్ మాట్లాడుతూ.. మండలంలో పేకాట, ఇతర అక్రమ కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపుతామని హెచ్చరించారు. ప్రజలు ఇలాంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, ఎక్కడైనా అక్రమ కార్యకలాపాలు జరుగుతున్నట్లు తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

## వైద్య పరీక్ష కేంద్రాన్ని సందర్శించిన మున్సిపల్ చైర్మన్...



**జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;**

జమ్మికుంట మున్సిపల్ పబ్లిక్ హెల్త్ వర్కర్లకు మండలంలోని వావిలాల పిహెచ్సి సెంటర్ వైద్యులు నిర్వహించిన వైద్య పరీక్ష కేంద్రాన్ని మంగళవారం మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణాన్ని రోజు శుభ్రంగా , సుందరీకరణంగా ఉంచేటటువంటి పబ్లిక్ హెల్త్ వర్కర్ల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా నిర్వహిస్తున్న ఈ ఆరోగ్య క్యాంప్ లో ప్రతి ఒక్కరు, ఆరోగ్యం విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన అన్నారు .ప్రతి ఒక్కరూ విధిగా పరీక్షలు చేయించుకోవాలని ఆయన తెలిపారు. విధులు నిర్వర్తిస్తున్న సమయంలో అందరూ తప్పకుండా మాస్కులు ధరిస్తూ ,గ్లౌజెస్ తప్పనిసరిగా పెట్టుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ రమేష్,వావిలాల పీహెచ్‌సీ డాక్టర్ మొలుగు చందన , మున్సిపల్ పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

## గడప గడపకు సి.ఏం.ఆర్.ఎఫ్ చెక్కులను అందజేసిన.. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి

**జమ్మికుంట/ హుజురాబాద్, ప్రభాతవార్త:**

అనారోగ్యంతో ఆస్పత్రుల్లో చికిత్స పొందుతూ వైద్య ఖర్చులు భరించలేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నిరుపేద కుటుంబాలకు సి.ఏం.ఆర్.ఎఫ్ చెక్కులతో భరోసానిస్తోందని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. మంగళవారం కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలంలోని మడిపల్లి, మాచనపల్లి, సైదాబాద్, కోరపల్లి, విలాసాగర్, తనుగుల, వావిలాల, గండ్రపల్లి గ్రామాలలో గడప గడపకు వెళ్ళి లబ్ధిదారులకు మంజూరైన రూ.2 లక్షల విలువైన సి.ఏం.ఆర్.ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కౌశిక్ మాట్లాడుతూ పేద కుటుంబంలో ఒక వ్యక్తికి అనారోగ్యం వస్తే ఆ కుటుంబం మొత్తం ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఉంటుందని, అలాంటి కుటుంబాలకు సి.ఏం.ఆర్.ఎఫ్ ద్వారా అందుతున్న ఆర్థిక సహాయం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ఖరీదైన వైద్య చికిత్సల కోసం అప్పులు చేసి ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు ఈ సహాయం కొంత ఆర్థిక ఉపశమనం కల్పిస్తుందని పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్యం,అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. ప్రజలకు ఏ సమయంలో ఏ సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకువస్తే, పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని తెలిపారు.



సి.ఏం.ఆర్.ఎఫ్ చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. వైద్య చికిత్సకు ఖర్చు చేసిన సమయంలో తమకు అందిన ఈ ఆర్థిక సహాయం ఎంతో అండగా నిలుస్తుందని, తమ కుటుంబంపై ఉన్న ఆర్థిక భారాన్ని కొంత మేర తగ్గించేందుకు ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కెడిసిసి జిల్లా వైస్ చైర్మెన్ పింగిలి రమేష్, జమ్మికుంట మున్సిపల్ చైర్మెన్ మొలుగు ప్రశాంత్ కుమార్, వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పొల్సాని మనోహర్ రావు, జవ్వాజి కుమారస్వామి, మాజీ ఎంపీటీసీ మమత, నాయకులు పర్లపల్లి నాగరాజు, కొమ్ము నరేష్, రాచమల్ల వంశీలతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సిఎం రేవంత్ వ్యాఖ్యలపై భగ్గుమన్న బిజెపి



**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:**

హిందూ దేవుళ్లపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా హుజురాబాద్ పట్టణంలో భారతీయ జనతా పార్టీ నాయకులు కదం తొక్కారు. దేవుళ్లను సైతం ధనిక, పేద వర్గాలుగా విభజిస్తూ సిఎం చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ మంగళవారం పట్టణ కేంద్రంలో రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ముఖ్యమంత్రికి వ్యతిరేకంగా పెద్దపెట్టున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పలువురు బిజెపి నాయకులు మాట్లాడుతూ... శ్రీరాముడిని ధనికుల దేవుడిగా, పరమశివుడిని పేదల దేవుడిగా ముఖ్యమంత్రి అభివర్ణించడం కోట్లాది మంది హిందువుల మనోభావాలను దెబ్బతీయడమేనని మండిపడ్డారు. దైవ భక్తికి పేద, ధనిక భేదాలు ఉండవన్న కనీస జ్ఞానం లేకుండా సీఎం స్థాయిలో ఉన్న వ్యక్తి మాట్లాడటం శోచనీయమన్నారు. ఉత్తర, దక్షి ణ భారతదేశం అంటూ ఆర్య, ద్రావిడ సిద్ధాంతాలను తెరపైకి తెచ్చి ప్రజల మధ్య ప్రాంతీయ



విద్వేషాలు రెచ్చగొట్టేలా సీఎం వ్యాఖ్యలు ఉన్నాయని ధ్వజమెత్తారు. భారతదేశం ఒక్కటేనని, భారతీయతే మనందరి ఐక్యత అని వారు స్పష్టం చేశారు. దక్షి ణకాశీగా పేరుగాంచిన వేములవాడ రాజన్నను దర్శించుకున్న ఏకైక ప్రధాని నరేంద్ర మోడీ అని ఈ సందర్భంగా వారు గుర్తుచేశారు. హిందూ దేవతలతో పాటు, దేశ ప్రధానిపై చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని సిఎం తక్షణమే బహిరంగ క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు. దేవుళ్లను రాజకీయాల కోసం వాడుకోవడం మానుకోవాలని హితవు పలికారు. ప్రజల మధ్య విభజనలు తెచ్చే చిల్లర రాజకీయాలకు స్వస్తి పలికి.. రాష్ట్ర అభివృద్ధి, యువత భవిష్యత్తు, ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం దృష్టి సారించాలని సూచించారు. ఈ నిరసన కార్యక్రమంలో బిజెపి హుజురాబాద్ పట్టణ అధ్యక్షుడు తూర్పాటి రాజు, జిల్లా కౌన్సిల్ సభ్యుడు రావుల వేణు, పట్టణ ప్రధాన కార్యదర్శి తిప్పబత్తిని రాజు, సీనియర్ నాయకులు నరాల రాజశేఖర్, అంకటి వాసు, యంసాని శశిధర్, ఉపాధ్యక్షులు యల్ల సంజీవరెడ్డి, ఒడ్నాల విజయ్, కార్యదర్శులు గుర్రం సంతోష్, కొడిమ్యాల పవన్ కుమార్, బొడిగె రాధ, కోశాధికారి క్యాష వెంకటేష్, నాయకులు గంధం అనిల్, పురాణం కృష్ణయ్య, తూర్పాటి సురేష్, నీలం రవీందర్, పురాణం రాజు, పర్ధం విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## బచ్చు భాస్కర్ కు ఘన సన్మానం..



**...జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త**

;ఉమ్మడి కరీంనగర్ జిల్లా కాటన్,జిన్నింగ్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా జమ్మికుంట పట్టణానికి చెందిన బచ్చు భాస్కర్ నూతనంగా ఎన్నికైన సందర్భంగా శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా దేవాలయ అర్చకులు డింగరి హరికృష్ణ ఆచార్యులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు హరికృష్ణ ఆచార్యులు,కౌన్సిలర్ శీలం శ్రీనివాస్,విశ్రాంత ఏఈ కేదారేశ్వర్,పి సమ్మారావు, వెంకటేశ్వర్లు,సుంకరి యాదయ్య, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేడే పాక్స్ సర్వసభ్య సమావేశం...

**వీణవంక, ప్రభాత వార్త:** నేడు వీణవంక మండల కేంద్రంలో నీ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ ఆవరణలో ,ఆ సంఘ సర్వసభ్య సమావేశం నిర్వహించబడుతుంద నీ ,దీనికి సభ్యులంతా హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని ముఖ్య కార్య నిర్వహణ అధికారి సి.హెచ్.ప్రకాష్ రెడ్డి మంగళవారం తెలిపారు.

# సిరిసిల్ల గడ్డ కేటీఆర్ అడ్డా..

**దండయాత్ర పేరుతో సిరిసిల్లకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి..**

**బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజన్న..**

**తంగళ్ళపల్లి,ప్రభాతవార్త..**

తంగళ్ళపల్లి మండల బిఆర్ఎస్ నాయకులు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజన్న,మాజీ ఎంపీపీ పడగల మానస,మాజీ జెడ్పిటిసి కోడి అంతయ్య,బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు జక్కులు నాగరాజు,మాజీ సర్పంచ్ మాట్ల మధు,ఫ్యాక్స్ వైస్ చైర్మన్ వెంకటరమణారెడ్డి లు మాట్లాడారు.సీఎం రేవంత్ సిరిసిల్ల పర్యటన పై ఫైర్ అయ్యారు. కేటీఆర్‌ను తిడితే సహించేది లేదు అని హెచ్చరించారు.దండయాత్ర పేరుతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిరిసిల్లకు వస్తున్నాడు అని అన్నారు.అభివృద్ధి ఫలాలు ఇస్తే స్వాగతిస్తాం తిట్టడానికి వస్తే అడ్డుకుంటాం అని అన్నారు.మూడేళ్లయినా సిరిసిల్లకు నయా పైసా ఇవ్వలేదు అని ఆరోపించారు.మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చారు అని అన్నారు.సిరిసిల్లను అభివృద్ధి పథంలోకి తెచ్చింది కేటీఆరే అని అన్నారు.12,000 కోట్లతో సిరిసిల్లను అభివృద్ధి చేసిన ఘనత కేటీఆర్ దే అని పేర్కొన్నారు. ఉరిసిల్లను సిరిగళ్ల సిరిసిల్లగా మార్చింది కేటీఆర్ అని స్పష్టం చేశారు.కేటీఆర్ గురించి మాట్లాడే అర్హత కాంగ్రెస్ నేతలకు లేదు అని అన్నారు నిరుపేదల గుండెల్లో ఉన్న నేత కేటీఆర్ అని తెలియజేశారు.రేపటి సభలో డెవలప్మెంట్ గురించే మాట్లాడాలి.. మా నేతలను విమర్శిస్తే అడ్డుకుంటాం ఒక్క మాట అంటే 100 మాటలు అంటాం అని తెలిపారు.మూడేళ్లకు సిరిసిల్ల గుర్తొచ్చిందా అంటూ సీఎం రేవంత్ ను ప్రశ్నించారు.ముంపు గ్రామాలను కడుపులో



పెట్టుకుంటామన్నారు..ఇప్పుడు మరిచిపోయారా అని అన్నారు.ముంపు సమస్యలు వెంటనే పరిష్కరించాలి అని డిమాండ్ చేశారు.ప్రజలకు బాకీపడ్డ హామీల సొమ్మును అదే వేదిక పై ప్రకటించాలి అని అన్నారు.సిరిసిల్ల మోడల్ చూసి రాష్ట్రమంతా అభివృద్ధి చేయండి అని అన్నారు.కేటీఆర్ ను ఓడిస్తామంటున్నారు.. మరింత మెజారిటీతో గెలిపిస్తాం అని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలకు భయపడి తప్పించుకుంటున్నారు అని అన్నారు.సిరిసిల్ల నుండి కాంగ్రెస్ పతనం ప్రారంభమవుతుంది రానున్న భవిష్యత్తు బిఆర్ఎస్ దే అని తెలియజేశారు.ఈ సమావేశంలో సర్పంచులు,మండల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

# సిరిసిల్ల వార్త





## సీఎం రేవంత్ రెడ్డి భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలి

**మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్**

**తంగళ్ళపల్లి ప్రభాతవార్త..**

తంగళ్లపల్లి మండల కాంగ్రెస్ నాయకులు మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్,మండల అధ్యక్షుడు మునిగెల రాజు,సర్ కో ఆర్డినేటర్ జలగం ప్రవీణ్ లు మాట్లాడారు.రేపు సిరిసిల్లలో సీఎం రేవంత్ రెడ్డి భారీ బహిరంగ సభ ను విజయవంతం చేయాలన్నారు.350 కోట్లతో సిరిసిల్ల అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి శ్రీకారం చుడుతున్నారని అన్నారు.తంగళ్లపల్లి తహశీల్దార్ కార్యాలయానికి భూమి పూజ చేయడం జరుగుతుందన్నారు.మధ్యాహ్నం 3 గంటలకు అంబేద్కర్ చౌరస్తా నుండి వేలాదిమంది ప్రజలు అభిమానులతో సీఎం పాదయాత్ర మీటింగ్ స్థలం వరకు ఉంటుందని అన్నారు.బిఆర్ఎస్ 10 ఏళ్ల అవినీతి,అక్రమాలు,భూకబ్జాలను ఆధారాలతో బయటపెడతాం అని హెచ్చరించారు.చట్టపరమైన చర్యలు తీసుకునేందుకే సీఎం సిరిసిల్లకు వస్తున్నారు అని తెలిపారు.షాడో సీఎం గా కేటీఆర్ సిరిసిల్లను దోపిడీ చేశారు అని పేర్కొన్నారు.8000 ఎకరాల కబ్జా లేదంటున్నారు..ఎంత చేశారో మీరే చెప్పాలి అని డిమాండ్ చేశారు.10 ఏళ్ల అవినీతిని బయటపెట్టేందుకే సీఎం పర్యటన అని అన్నారు.సిరిసిల్ల జిల్లా కావడానికి కారణం మేమే గుర్తుపెట్టుకోండి అని అన్నారు.మీ తప్పులు ప్రజాక్షేత్రంలో రుజువయ్యాయి..ప్రజలే శిక్షి ంచారు అని ఆరోపించారు.ముఖ్యమంత్రి రేవంత్ సభను డిస్టర్బ్ చేస్తే ఊరుకోం దీటుగా బదులిస్తాం అని హెచ్చరించారు.ఖబర్దార్ బిఆర్ఎస్ నాయకుల్లారా.. మీ బండారం బయటపెడతాం అని అన్నారు.తెలంగాణ పేరుతో కోట్లు దోపిడీ చేశారు అని అన్నారు.కాంగ్రెస్ తోనే సిరిసిల్ల అభివృద్ధి చెందుతుంది అని తెలిపారు.ఇందిరమ్మ లబ్ధిదారులు,రైతులు,మహిళలు,యువకులు, మేధావులు,విద్యార్థులు,పార్టీ అభిమానులు, నాయకులు,కార్యకర్తలు భారీగా తరలివచ్చి కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## పౌష్టికాహార ప్రాధాన్యతపై అవగాహన ఉండాలి

**మండల ప్రత్యేక అధికారి రామకృష్ణ**

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**



మండలంలోని తాళ్లల్లపల్లె అంగన్వాడీ కేంద్రంలో మంగళవారం పోషణ మాస కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి మండల ప్రత్యేక అధికారి రామకృష్ణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గర్భిణీలు ,బాలింతలు, మహిళలు, చిన్నారులకు పౌష్టికాహారం ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. పోషకాహారం తీసుకోవడం ద్వారా తల్లి,బిడ్డ ఆరోగ్యంగా ఉంటారని వివరించారు.చిన్నారులకు సమతుల ఆహారం అందించడంతో పాటు అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందుతున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.గర్భవతి నుండి రెండు వసంతాల పిల్లలకు వేయి రోజుల్లో తీసుకోవాల్సిన పోషక ఆహారం గూర్చి వివరించారు.కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కనకరాజు,ఎంపీడీవో శశికళ,సూపర్ వైజర్ చంద్రకళ,అంగన్వాడీ టీచర్ స్వప్నతో పాటు గర్భిణీలు,బాలింతలు,మహిళలు,చిన్నారులు పాల్గొన్నారు.



## తంగళ్లపల్లి కేంద్రీయ విద్యాలయాన్ని సందర్శించిన మంత్రి పొన్నం ప్రభాకర్

**విద్యార్థులు మంచిగా చదువుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్ష..**

**తంగళ్ళపల్లి,ప్రభాతవార్త..**

తాను పార్లమెంట్ సభ్యుడిగా ఉన్న సమయంలో మంజూరు చేయించిన తంగళ్లపల్లి కేంద్రీయ విద్యాలయాన్ని రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సందర్శించారు.ఈ సందర్భంగా పాఠశాలలోని ఒక్కో తరగతి గదిని సందర్శిస్తూ విద్యార్థులను ఆప్యాయంగా పలకరించారు.వారి చదువులు,యోగక్షేమాలు, పాఠశాలలో అందుతున్న సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు.విద్యార్థులకు స్వీట్లు పంచి శుభాకాంక్షలు తెలిపారు.విద్యార్థులు చదువుతో పాటు క్రీడలు,సాంస్కృతిక కార్యక్రమాలు, కో కరిక్యులర్ యాక్టివిటీస్‌లో కూడా చురుకుగా పాల్గొనాలని మంత్రి సూచించారు. విద్యార్థులు కూడా ఉత్సాహంగా పాటలు పాడుతూ మంత్రితో తమ ఆనందాన్ని పంచుకున్నారు. విద్యార్థుల చిరునవ్వులు, వారి ప్రతిభను ప్రోత్సహించడం తనకు ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.మంత్రి వెంట కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## పెండింగ్ బిల్లులు విడుదల

**సుమారు 2 కోట్ల రూపాయలను కాంట్రాక్టర్ ఖాతాలో జమ చేసిన అధికారులు**

**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :**

అసంపూర్తిగా ఉన్న రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని పద్మశాలి భవన్ కు గతంలో చేసిన పనులకు సంబంధించిన పెండింగ్ బిల్లులు 2 కోట్ల రూపాయలు చెల్లించాలని సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జీ కేకే మహేందర్ రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరగా వెంటనే స్పందించిన ముఖ్యమంత్రి గారు 2 కోట్లను విడుదల చేశారు. నిధులు మంజూరు చేయడంతో పద్మశాలి భవన నిర్మాణ పనులు ముమ్మురం కానున్నాయి.నిధులు మంజూరు కృషి చేసిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా గ్రంధాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ , జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్ సిరిసిల్ల పద్మశాలిలు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## హమాలీ డబ్బులు చెల్లించాలని కలెక్టర్‌కు రైతుల ఫిర్యాదు

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**

యాసంగి సీజన్ కు సంబంధించిన హమాలి డబ్బులు చెల్లించాలని మండలములోని అనంతారం,వల్లంపట్ల,తిప్పాపూర్,ఓబులాపురం గ్రామాలకు చెందిన రైతులు మంగళవారం జిల్లా కలెక్టర్ గరిమా అగ్రవాల్ కు విన్నవించారు.యాసంగి సీజన్ లో ఐకెపి ద్వారా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోవడ్లు అమ్ముకోవడం జరిగిందని వాపోయారు.అధికారుల సూచన మేరకు తూకం వేసిన ధాన్యాన్ని రహీంఖాన్ పేట గ్రామ గోదాంకు ట్రాక్టర్ల ద్వారా వడ్లు తరలించినట్లు తెలిపారు.అధికారులు హమాలీ డబ్బులు చెల్లిస్తామని ఇప్పటి వరకు నాలుగు నెలలు గడుస్తున్నా చెల్లించలేదని,అనేక సార్లు పౌర సరఫరా అధికారుల చుట్టూ తిరిగిన లాభం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.హమాలి డబ్బులు వారి సొంత ఖాతాలోకి జమ చేసుకున్నారని రైతులు వాపోయారు. ఇప్పటికైనా హమాలి డబ్బులు ఇప్పించి ఆదుకోవాలని నాలుగు గ్రామాల రైతులు జిల్లా కలెక్టర్ ను కోరారు.

## కొండాపూర్‌లో పోషన్ అభియాన్ కార్యక్రమం

**ముస్తాబాద్ ప్రభాత వార్త:**

ముస్తాబాద్ మండలం కొండాపూర్ గ్రామములో పోషన్ అభియాన్ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ మహిపాల్ రెడ్డి ఆధ్వర్యములో మంగళవారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు,సమతుల్య ఆహారం తీసుకోవడంతో పాటు వైద్యుల సూచనలు పాటించాలని కోరారు.ఈ



కార్యక్రమములో గ్రామ సర్పంచ్ మహిపాల్ రెడ్డి, మండల స్పెషల్ ఆఫీసర్,ఎంపీడీవో ఐసిడిఎస్ సూపర్వైజర్,గ్రామ కార్యదర్శి, హైస్కూల్ హెచ్ఎం,ప్రైమరీ స్కూల్ హెచ్ఎం, ఉపసర్పంచ్,వార్డ్ మెంబర్లు పిల్లలతల్లులు, గర్భిణీ స్త్రీలు పాల్గొన్నారు.

## రెచ్చగొట్టే వాఖ్యలకు నిరసనగా ముఖ్యమంత్రి దిష్టిబొమ్మ దహనం

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిల్లీలో మీడియాతో రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసినందుకు నిరసనగా మంగళవారం దిష్టి బొమ్మ దహనం చేశారు.బీజేపీ అధ్యక్షుడు అనిల్ ఆధ్వర్యంలో బస్ స్టాండ్ ఆవరణలో దగ్ధం చేశారు.హిందు దేవుళ్ళను కించపరిచే విధంగా రాముడు పైసలు ఉన్నవారికి దేవుడని,శివుడు పేదల దేవుడని హిందువుల మనోభావాలు దెబ్బతినే విధంగా మాట్లాడటం ముఖ్యమంత్రి హోదాలో ఉన్న వ్యక్తికి సరైన పద్ధతి కాదని అన్నారు.ఉత్తర భార తదేశానికి చెంది నవారు ఒక దేవున్ని,దక్షిణ భారతదేశానికి చెందినవారు ఒక దేవుణ్ణి ఆదరిస్తారని మాట్లాడటం సరికాదని అన్నారు.ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టేందుకు కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి ప్రయత్నం చేయడం సబబు కాదన్నారు.దేశ ప్రజలకు వెంటనే క్షమాపణ చెప్పాలని, ఆయన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.ఈ కార్యక్ర మంలో అసెంబ్లీ కో కన్వీనర్ బత్తిని స్వామి, జిల్లా మామిడి హరీష్ పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం

**ముస్తాబాద్ ప్రభాతవార్త:**

ముస్తాబాద్ మండల కేంద్రములో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు ఆదేశాల మేరకు ముస్తాబాద్ మండల కేంద్రంలో పార్టీ అధ్య క్షులు సొల్లక్రాంతి ఆధ్వర్యములో మంగళ వారం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందూ దేవుళ్ళ పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసి,రాముడు ఉత్తరాది,శివుడు దక్షిణాది అని హిందూ దేవుళ్ళను వేరు చేసి మాట్లాడిన సిఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేశారు.ఈ కార్యక్ర మములో ఉపాధ్యక్షులు మాళ్లరపు సంతోష్ రెడ్డి,మండల ఉపాధ్యక్షులు కాసోడి రమేష్,గుండవేని తిరుపతి,చిటీనేని శ్రీనివాస్ రావు,మార్గాల వేణుగోపాల్,శక్తి కేంద్ర ఇన్చార్జి కటకం మహేష్,దీ టీ సత్తయ్య,బీజేపీ నాయకులు,కార్యకర్తలు,పాల్గొన్నారు.



# రాయికల్ మండలంలో రెసిడెన్షియల్ పాఠశాలల్లో ఆకస్మిక తనిఖీ

## విద్యార్థుల భద్రత, సౌకర్యాలకు అత్యంత ప్రాధాన్యత : జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

**రాయికల్ ప్రభాతవార్త:**

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మంగళవారం రాయికల్ మండలంలోని జగన్నాథ్ పూర్, ఒడ్డె లింగాపూర్ గ్రామాల్లోని రెసిడెన్షియల్ విద్యాసంస్థలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు, పాఠశాలల నిర్వహణ, ఆహారం, పారిశుధ్యం, ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు, మౌలిక వసతులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూరెసిడెన్షియల్ విద్యాసంస్థల్లో విద్యార్థుల భద్రత, ఆరోగ్యం, విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ఆహారం తయారీ, ఆహార పదార్థాల నిల్వ, వినియోగంలో నిర్దేశిత ప్రామాణిక నిర్వహణ విధానాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. విద్యార్థులకు అందించే ఆహారం నాణ్యత, వంటశాలల పరిశుభ్రత, పారిశుధ్య నిర్వహణ, ఉపాధ్యాయుల హాజరు, విద్యార్థుల హాజరు తదితర అంశాలను సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. రెసిడెన్షియల్ విద్యాసంస్థల్లో వంటశాలల పరిస్థితులను పరిశీలించి, అవసరమైన చోట ఆధునీకరణ పనులను వీలైనంత త్వరగా చేపట్టాలని కలెక్టర్ సూచించారు. విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలు అందుతున్నాయా, మౌలిక వసతుల్లో ఏవైనా లోపాలు ఉన్నాయా అనే అంశాలను క్షేత్రస్థాయిలో నిరంతరం పరిశీలిస్తూ, సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. రానున్న శీతాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని విద్యార్థులకు స్నానానికి వెచ్చని నీరు అందుబాటులో ఉండేలా ముందస్తు చర్యలు చేపట్టాలని, అవసరమైన దుప్పట్లు, ఇతర వసతులను ముందుగానే సమకూర్చాలని తెలిపారు.



రెసిడెన్షియల్ విద్యాసంస్థల భవనాల్లో అవసరమైన మార్పులు, మరమ్మతులు చేపట్టి విద్యార్థులకు సురక్షితమైన, అనుకూలమైన వాతావరణం కల్పించాలని సూచించారు. అనంతరం ఉప్పుమడుగు గ్రామంలో నిర్మాణంలో ఉన్న రెసిడెన్షియల్ పాఠశాల భవనాన్ని పరిశీలించారు. నిర్మాణ పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. మిగిలిన పనులను వేగవంతం చేసి నెలలోపు భవన నిర్మాణాన్ని పూర్తి స్థాయిలో పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ పరిశీలనలో జగిత్యాల ఆర్డీవో మధు సూదన్, జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ అధికారి పి. నరేష్, జిల్లా విద్యాశాఖ అధికారి కె.రాము, తహసీల్దార్ నాగార్జున, ఎంపిడివో నాగార్జున, ఉపాధ్యాయులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల కష్టాలు తీర్చండి..

# ప్రత్యేక బస్సును ఏర్పాటు చేయండి!..

### ఎమ్మెల్యేకు కండ్లపల్లి, రంగసాగర్, చర్లపల్లి గ్రామాల సర్పంచుల వినతి....

### సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

**బీర్పూర్ (ప్రభాత వార్త):** కండ్లపల్లి, చర్లపల్లి, రంగసాగర్ గ్రామాల నుండి పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే విద్యార్థులు సాయంత్రం వేళల్లో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారి కోసం ప్రత్యేక బస్సు సౌకర్యాన్ని కల్పించాలని కండ్లపల్లి, రంగసాగర్, చర్లపల్లి గ్రామాల సర్పంచులు తొగిటి సత్తవ్వ, సురేందర్, బోడ సాగర్, మసీదు తిరుపతి లు ఐక్యంగా కలిసి జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ ఎం. సంజయ్ కుమార్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సర్పంచులు మాట్లాడుతూ.. కండ్లపల్లి, చెర్లపల్లి, రంగసాగర్ గ్రామాల నుండి బీర్పూర్ లోని పాఠ శాలలకు మరియు జగిత్యాల లోని కళాశాలలకు అనేకమంది విద్యార్థులు ప్రతిరోజూ వెళ్తుంటారని తెలిపారు. అయితే సాయంత్రం 4:30 గంటలకు తరగతులు ముగిసినప్పటికీ, తిరుగు ప్రయాణంలో సమయానికి బస్సులు లేకపోవడంతో విద్యార్థులు రాత్రి 7:30 నుండి 8:00 గంటల వరకు ఇళ్లకు చేరుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా విద్యార్థినులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, సమయానికి పిల్లలు ఇళ్లకు చేరక తల్లి



దండ్రులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని పేర్కొన్నారు. కావున ప్రతి రోజు సాయంత్రం 4:30 గంటలకు జగిత్యాల నుండి వయా చర్లపల్లి, రంగసాగర్ మీదుగా విద్యార్థుల కోసం ప్రత్యేక బస్సును ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేని కోరారు. సర్పంచులు ఇచ్చిన వినతిపత్రంపై శాసన సభ్యులు డాక్టర్ ఎం. సంజయ్ కుమార్ సానుకూలంగా స్పందించారు. వెంటనే సమస్యను పరి శీలించి, పరిష్కరించాలని జగిత్యాల ఆర్టీసీ డిపో మేనేజర్‌ను ఆదేశించారు. అనంతరం సర్పంచులు డిపో మేనేజర్‌ను కలిసి వినతిపత్రం అంద జేయగా.. ఆయన సానుకూలంగా స్పందిస్తూ, దసరా పండుగ తర్వాత ప్రత్యేక బస్సు సర్వీసును ప్రారంభిస్తామని హామీ ఇచ్చారని సర్పంచులు తెలిపారు.

# జిల్లా స్థాయి అండర్14 వాలీబాల్ కైవసం చేసుకున్న జగిత్యాల రూరల్ బాలికలు



**జగిత్యాల, రూరల్ ప్రభాతవార్త:** జగిత్యాల జిల్లా పాఠశాలల క్రీడల సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వ హించిన జిల్లా స్థాయి అండర్14 బాలికల వాలీబాల్ పోటీలలో జగిత్యాల రూరల్ మండల జట్టు ప్రతిభ చాటి విజేతగా నిలిచింది. జిల్లాలోని 20 మండలాల నుంచి వచ్చిన జట్లు హోరాహోరీగా తలపడిన ఈ పోటీలలో రూరల్ బాలికల జట్టు అత్యుత్తమ ప్రదర్శనతో ఛాంపియన్‌షిప్‌ను సొంతం చేసుకుంది. మండల జట్టు విజయం సాధించడం పట్ల రూరల్ మండల విద్యాధికారి మూలస్తం గంగాధర్ సంతోషం వ్యక్తం చేశారు. 20 మండలాల పోటీని తట్టుకుని విజేతగా నిలవడం గొప్ప విషయమని, క్రీడాకారిణులు చూపిన పట్టుదల అభినందనీయమని కొనియాడారు. అనంతరం జిల్లా ఎస్ జిఎఫ్ సెక్రటరీ చేతుల మీదుగా విజేతలకు ఛాంపియన్‌షిప్ ట్రోఫీతో పాటు బహు మతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యా యులు కోటేశ్వరరావు, అజయ్ బాబు, మల్లీశ్వరి, వెంకటలక్ష్మి, జమున, హారిక, రాజ్ చందర్, రాధిక తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోళ్లపై రైతు ప్రతినిధులకు శిక్షణ..

### రైతులకు కనీస మద్దతు ధర, సన్నరకానికి బోనస్ అందాలి..

### అదనపు డి.ఆర్.డి.ఓ సునీత

**బీర్ పూర్ ప్రభాత వార్త.** ఉమ్మడి సారంగాపూర్ మండల జాగృతి సమాఖ్య ప్రాంగణంలో సారంగాపూర్ మరియు బీర్పూర్ మండలాలకు చెందిన మార్కెటింగ్ కమిటీ సభ్యులకు, గ్రామ సమాఖ్య పుస్తకాల నిర్వాహకులకు వానాకాలం (20262027) ధాన్యం మార్కెటింగ్ శిక్షణా కార్య క్రమం ఘనంగా నిర్వహించారు. ఈ శిక్షణా కార్యక్రమానికి జిల్లా అదనపు జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారిణి సునీత ముఖ్య అతిథిగా హాజరై పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మండలా ల్లో ధాన్యం కొనుగోలు ప్రక్రియ ఎలాంటి అవాంతరాలు లేకుండా సజావుగా సాగాలని సూచించారు. ప్రభుత్వ నిబంధనలకు కట్టుబడి, నిర్ణీత ప్రమాణాల (ఎఫ్.ఎ.క్యూ) ప్రకారమే ధాన్యాన్ని కొనుగోలు చేయా లని అధికారులను, సిబ్బందిని ఆదేశించారు. ధాన్యం విక్రయానికి వచ్చే ఏ ఒక్క రైతుకూ ఇబ్బంది కలగకుండా చూడాలని, ప్రభుత్వ మద్దతు ధరతో పాటు సన్నరకం వరి పంటకు ఇచ్చే ప్రత్యేక ప్రోత్సాహకాన్ని (బోనస్) ప్రతి రైతుకూ సక్రమంగా అందించేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ రమేశ్, సహాయ ప్రాజెక్ట్ మేనేజర్, సమాజ సమన్వయకర్తలు, మార్కెటింగ్ వనరుల వ్యక్తులు మండల సమాఖ్య కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త

# నర్సింగాపూర్ అంగన్వాడీ కేంద్రాల్లో పోషణ మాసం వేడుకలు

**జగిత్యాల, రూరల్ ప్రభాతవార్త:**



జగిత్యాల మండలం రూరల్ నర్సింగాపూర్ గ్రామ పంచాయితీ పరిధిలోని అంగన్వాడీ కేంద్రాలలో పోషణ మాసం సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ ఉప్పునూరి వంశీ ఆధ్వర్యంలో, సూపర్వైజర్ లావణ్య సమన్వయంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు పోషకాహారంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ లావణ్య మాట్లాడుతూ సెప్టెంబర్ 9 నుండి అక్టోబర్ 8వ తేదీ వరకు నెల రోజుల పాటు పోషణ మాసం కార్యక్రమాలు కొనసాగుతాయని తెలిపారు. ప్రతిరోజూ ఆహారంలో విటమిన్లు ఏ, బి, సీ, డీ, ఈ, కే లభించే ఆకుకూరలు, కూరగాయలు, మొలకెత్తిన గింజలు రోగనిరోధక శక్తిని పెంచే పోషకాహారాన్ని తప్పనిసరిగా భాగం చేసుకోవాలని తల్లులకు సూచించారు. అనంతరం అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలతో కలిసి పోషణ ప్రతిజ్ఞ చేయించారు. అలాగే గర్భిణీల ఇళ్లను సందర్శించి పోషకాహార ప్రాధాన్యత, ఆరోగ్య పరిరక్షణ సూచనలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉప్పునూరి వంశీ, సూపర్వైజర్ లావణ్య, పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ కుమార్, ఆశా కార్యకర్తలు సుజాత, సువర్ణ, సుజన, అంగన్వాడీ టీచర్లు లత, శోభారాణి, ఆయా, తల్లులు, చిన్నారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# బీర్ పూర్ మండల కార్యదర్శుల నూతన కార్యవర్గం ఎన్నిక..

### అధ్యక్షుడిగా నరేష్, ప్రధాన కార్యదర్శిగా మల్లికార్జున్!

**బీర్పూర్ ప్రభాత వార్త .** తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల ఫెడరేషన్ బీర్పూర్ మండల నూతన కార్యవర్గ ఎన్నిక మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఉత్సాహపూరిత వాతావరణంలో నిర్వ హించారు. మండలంలోని పంచాయతీ కార్యదర్శులందరూ ఈ సమావేశానికి హాజరై నూతన నాయకత్వాన్ని ఎన్నుకున్నారు.



ఈ ఎన్నికల్లో మండల టి.పి.ఎస్.ఎఫ్ నూతన అధ్యక్షుడిగా అందే నరేష్, కోశాధికారిగా నరేందర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే జనరల్ సెక్రటరీగా మల్లికార్జున్ (ఎన్నిక ద్వారా), ఉపాధ్యక్షుడిగా వినోద్, కార్యవర్గ సభ్యురాలిగా విజయ ఎన్నికైనట్లు ఎన్నికల సమన్వయకర్తలు అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు అందే నరేష్, ప్రధాన కార్యదర్శి మల్లికార్జున్ మాట్లాడుతూ.. తమపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన కార్యదర్శులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పంచాయతీ కార్యదర్శులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి, వారి న్యాయపరమైన హక్కుల సాధనకు నిరంతరం శ్రమిస్తామని స్పష్టం చేశారు. మండలంలో గ్రామాల అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న కార్యదర్శుల సంక్షేమానికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని, ఫెడరేషన్‌ను మరింత బలోపేతం చేసేందుకు అందరినీ ఏకతాటిపైకి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. నూతన కార్యవర్గం ఎన్నిక పట్ల మండలంలోని పంచాయతీ కార్యదర్శులు తీవ్ర హర్షం వ్యక్తం చేస్తూ, ఎన్నికైన నాయకులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## కష్టకాలంలో జర్నలిస్టుకు అండగా ఐజేయూ మెట్‌పల్లి

### జర్నలిస్టు నాగరాజుకు రూ.22 వేల ఆర్థిక సాయం

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త :

ప్రమాదంలో తీవ్రంగా గాయపడి కరీంనగర్‌లోని ఐకాన్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న జగిత్యాల పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్టు నాగరాజును ఐజేయూ మెట్‌పల్లి ప్రెస్ క్లబ్ ప్రతినిధులు పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని, వైద్య ఖర్చులకు రూ.22 వేల ఆర్థిక సాయం అందించారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, మెరుగైన వైద్యం



కోసం తమవంతు సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు.జర్నలిస్టుల కష్టకాలంలో అండగా నిలవడం తమ బాధ్యతని ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు బూరం సంజీవ్, ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అజీమ్ తెలిపారు. కార్యక్రమంలో దానం కిషన్, మహమ్మద్ అఫ్రోజ్‌తో పాటు పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు. నాగరాజు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షి ంచారు.

## సెకండరీ గ్రేడ్ టీచర్లపై బోధనేతర భారం తగ్గించాలి!

### జీవో నం.25ను వెంటనే సవరించాలి

### !- పి ఆర్ టి యు టీఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు కుంబాల శ్రీనివాస్ రెడ్డి డిమాండ్!

!మల్లాపూర్ ప్రభాతవార్త:

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సుమారు 49 వేల మంది ఎస్ జి టి ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు కుంబాల శ్రీనివాస్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ప్రాథమిక పాఠశాలల్లో జీవో 25 వలన అనేక పాఠశాలల్లో కేవలం ఇద్దరు లేదా ముగ్గురు ఉపాధ్యాయులతోనే బహుళ తరగతులు, బహుళ సబ్జెక్టులను బోధించాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. దీనికి తోడు యాప్‌ల నిర్వహణ, డేటా ఎంట్రీలు, వివిధ రకాల ఆన్‌లైన్ పనులు, రికార్డుల నిర్వహణ, ట్రైనింగులు, మీటింగులు ఇతర బోధనేతర బాధ్యతలు ఉపాధ్యాయులపై అదనపు భారాన్ని మోపుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగాఎఫ్ ఎల్ ఎన్ (ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసి/) పేరుతో ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులపై మరింత అదనపు పనిభారం పెంచే చర్యలను వెంటనే విరమించుకోవాలని విద్యాశాఖ అధికారులను ఆయన కోరారు. పాఠశాలలో ఉన్న ముగ్గురు ఉపాధ్ రకా పనులతో ని విద్యార్థుల అభ్యస. అలాగే యాప్‌లు, డేటా




ఎంట్రీలు, ఇతర బోధనేతర పనుల కోసం ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేసి ఎస్ జి టి ఉపాధ్యాయులను బోధనకే పరిమితం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.ప్రభుత్వం వెంటనే ఉపాధ్యాయ సంఘాలతో చర్చించి, రాష్ట్రవ్యాప్తంగా ఎస్ జి టి ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు.

## అంగన్ మిలన్ సేవ సంకల్ప అభియాన్

మల్లాపూర్ ప్రభాతవార్త:

మల్లాపూర్ మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రంలో ఈరోజు"అంగన్ మిలన్ సేవ సంకల్ప అభియాన్" కార్యక్రమం నిర్వహించారు.భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు అంగన్‌వాడీ, ఆశా వర్కర్లను సన్మానించి, పోషకాహారం ప్రజారోగ్యంపై అవగాహన కార్యక్రమం మంగళవారం రోజున నిర్వహించారు. అనంతరం పండిట్ దీన దయల్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా గోల్డెన్ మ్యాంగో మొక్కను నాటారు, అలాగే గుండంపల్లి గ్రామంలో 83 బూత్ సభ్యుడు కడ అనిల్ కుటుంబాన్ని పరామర్శించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు పుదారి అరుణ హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన



కార్యదర్శి వోడ్డేపల్లి శ్రీనివాస్ , బీజేపీ జిల్లా ఉపాధ్యక్షురాలు ఎర్ర లక్ష్మి ,మండల అధ్యక్షులు గోపిడి శ్రీనివాస్ బీజేవైఎం ఉపాధ్యక్షులు పాండిరి నాగరాజు ఎస్టి మోర్చా భూక్య శేఖర్ కార్యకర్తలు ముత్యాల గంగరాజు ,ఎర్ర రాజు తదితరులు పాల్గొన్నారు

## జాతీయ స్థాయి కరాటే పోటీలకు వెల్లుల్ల విద్యార్థిని

మెట్‌పల్లి రూరల్,ప్రభాతవార్త:

హైదరాబాద్ లో నవంబర్ నెలలో జరిగే జాతీయ స్థాయి కరాటే పోటీలకు మండలంలోని వెల్లుల్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని నిత్య వర్థిని ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు గడ్డం శ్రీనివాస్ రెడ్డి మంగళవారం తెలిపారు.జపాన్ కరాటే అసోసియేషన్ ఇండియా,ఎస్.ఎస్.కరాటే జిమ్నాస్టిక్ అకాడమీ నల్గొండ వారి ఆధ్వర్యంలో నల్గొండలో ఆదివారం నాడు జరిగిన 11వ తెలంగాణ స్టేట్ కరాటే ఛాంపియన్ షిప్ వారియర్స్ కప్ 2026 పోటీలలో నిత్య వర్థిని కటాసు,కుమిటే రెండు విభాగాలల్లో రాష్ట్ర స్థాయి లో రెండవ స్థానం సాధించి, నవంబర్ లో హైదరాబాద్ లో జరిగే జాతీయ స్థాయి కరాటే



పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు గడ్డం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినికి మెరిట్ సర్టిఫికెట్స్ ,సిల్వర్ మెడల్స్ అందజేయగా..సర్పంచ్ గూడూరు తిరుపతి,ఉప సర్పంచ్ రాజశేఖర్ రెడ్డి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ పోచంపల్లి లక్ష్మి ,వ్యాయామ ఉపాధ్యాయులు కొమురయ్య,లు

## సంపూర్ణ ఆరోగ్యానికి సమగ్ర ఆహారం

.మల్లాపూర్ ప్రభాతవార్త

:పోషకాలతో కూడిన ఆహారం తీసుకుంటే చిన్నారుల ఆరోగ్యం ఎదుగుదల ఎంతో అభివృద్ధి చెందుతుందని వేంపల్లి సర్పంచ్ గుగ్గవత్ రాజేందర్ అన్నారు. మండలంలోని వేంపల్లి గ్రామంలో పోషణ మాస కార్యక్రమంలో భాగంగా అంగన్వాడి కేంద్రాల్లోని తల్లులకు పిల్లలకు పోషక ఆహారంపై మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కేసరి మాట్లాడుతూ గర్భిణీలు బాలింతలు శిశు పోషణపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. అనంతరం అంగన్వాడి కేంద్రాల్లోని పిల్లలకు బోధిస్తున్న



పనితీరు వలు రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి. మధ్యాహ్నం భోజనాన్ని తనిఖీ చేశారు. పిల్లల నమోదు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడి సూపర్వైజర్ ప్రతిభ.అంగన్వాడి టీచర్స్ నర్మదా, జ్యోతి, భాగ్యలక్ష్మి , ఆశ వసంత, ఆయా విమల.తల్లులు పిల్లలు ప్రజలు పాల్గొన్నారు.

## జిల్లా ఉపాధ్యక్షుడు ఖలీద్‌కు ఘన సన్మానం

మెట్‌పల్లి టౌన్, ప్రభాతవార్త:

ఇటీవల జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడిగా నియమితులైన మెట్‌పల్లి పట్టణానికి చెందిన మహమ్మద్ ను మెట్ పల్లి మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ ఎర్రోళ్ల నర్సక్క, హనుమండ్ల యాదవ్ దంపతులు మంగళవారం తమ నివాసానికి ఖలీద్‌ను ఆహ్వానించి శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా నర్సక్క, హనుమండ్ల యాదవ్ మాట్లాడుతూ.. గత 30 ఏళ్లుగా ఎలాంటి పదవులు ఆశించకుండా పార్టీ కోసం పనిచేసిన ఖలీద్‌కు జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్ష పదవి కల్పించడం అభినందనీయమన్నారు. ఆయన నియామకానికి సహకరించిన జిల్లా అధ్యక్షుడు గాజెంగి నందయ్య,



నియోజకవర్గ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు, సీనియర్ నాయకులు కొమిరెడ్డి కరణ్‌చంద్, విజయ్ ఆజాద్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

# హుజూరాబాద్ వార్త



## అంగన్ మిలన్ సేవ సంకల్ప అభియాన్

మల్లాపూర్ ప్రభాతవార్త:

మల్లాపూర్ మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రంలో ఈరోజు "అంగన్ మిలన్ సేవ సంకల్ప అభియాన్" కార్యక్రమం నిర్వహించారు.భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు అంగన్‌వాడీ, ఆశా వర్కర్లను సన్మానించి, పోషకాహారం ప్రజారోగ్యంపై అవగాహన కార్యక్రమం మంగళవారం రోజున నిర్వహించారు. అనంతరం పండిట్ దీన దయల్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా గోల్డెన్ మ్యాంగో మొక్కను నాటారు, అలాగే గుండంపల్లి గ్రామంలో 83 బూత్ సభ్యుడు కడ అనిల్ కుటుంబాన్ని పరామర్శించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు పుదారి అరుణ హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వోడ్డేపల్లి శ్రీనివాస్ , బీజేపీ జిల్లా ఉపాధ్యక్షురాలు ఎర్ర లక్ష్మి ,మండల అధ్యక్షులు గోపిడి శ్రీనివాస్ బీజేవైఎం ఉపాధ్యక్షులు పాండిరి నాగరాజు ఎస్టి మోర్చా భూక్య శేఖర్ కార్యకర్తలు ముత్యాల గంగరాజు ,ఎర్ర రాజు తదితరులు పాల్గొన్నారు

## ఆర్‌పీఐ పార్టీ భివాండి జిల్లా అధ్యక్షుడు మహేంద్ర గైక్వాడ్‌కు ఘన సన్మానం



రుద్రంగి ప్రభాత వార్త :

రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా ఆర్పీఐ భివాండి జిల్లా అధ్యక్షుడు మహేంద్ర గైక్వాడ్, సినీ నిర్మాత మార్గం గోపి మహారాష్ట్ర నుండి రుద్రంగి మండలానికి వచ్చిన సందర్భంగా స్థానిక దళిత సంఘాల ఆధ్వర్యంలో ఆయనను ఘనంగా సన్మానించారు. అనంతరం మహేంద్ర గైక్వాడ్ మాట్లాడుతూ.. దళితుల హక్కుల సాధనకు,వారి అభ్యున్నతికి ఆర్‌పీఐ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. సమాజంలో వెనుకబడిన వర్గాల హక్కుల కోసం అందరూ ఐక్యంగా పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. ఆయనను ఇంతగా ఆదరించి, గౌరవించిన రుద్రంగి మండల దళిత సంఘాల నాయకులకు ఆయన ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల ముఖ్య నాయకులు దయ్యాల నారాయణ, గసికంటి రాజు, కట్కూరి దాసు, తర్రె లింగం, సింగారపు గంగరాజం, దయ్యాల పెద్దులు, సుంచు అనిల్ కుమార్, సింగారపు గంగిరెడ్డి, లింగంపెల్లి సుదర్శన్, గొల్లెం నర్సింగ్, కుమార్ మరియు స్థానిక యువకులు పాల్గొన్నారు.

### తడగొండ ప్రభుత్వ పాఠశాలలో మత్తు పదార్థాలపై అవగాహ

**బోయిన్ పల్లి ప్రభాత వార్త** బోయిన్ పల్లి మండలం తడగొండ ప్రభుత్వ పాఠశాలలో 6వ తరగతి విద్యార్థులకు మత్తు పదార్థాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఏఎన్ఎం వసంత ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మద్యం, సిగరెట్లు, గుట్కా, పొగాకు వంటివి ఆరోగ్యానికి ఎంత హానికరమో వివరించారు. ఒక్కసారి ట్రై చేస్తే ఏమీ కాదనే ఆలోచనతో కూడా వీటి జోలికి వెళ్లవద్దని, స్నేహితుల ఒత్తిడికి లొంగకుండా ధైర్యంగా ఖచ్చితంగా వద్దు అని చెప్పాలని సూచించారు.మత్తుకు బదులుగా క్రీడలు, పుస్తక పఠనం, సంగీతం వంటి మంచి అలవాట్లను అలవర్చుకోవాలని, ఎవరైనా బలవంతం చేస్తే తల్లిదండ్రులు, టీచర్లకు చెప్పాలని విద్యార్థులకు తెలిపారు. ఉపాధ్యాయులు అంగన్వాడి టీచర్ రాజమణి, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి వార్త

## అల్ట్రాటెక్ పర్మినెంట్ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** అల్ట్రాటెక్ పర్మినెంట్ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని అల్ట్రాటెక్ పర్మినెంట్ యూనియన్ అధ్యక్షుడు మల్కా రామస్వామి, జనరల్ సెక్రెటరీ రమేష్ మోరియా అన్నారు. అల్ట్రాటెక్ పర్మినెంట్ యూనియన్ ఆధ్వర్యంలో 18 డిమాండ్లతో కూడిన సమస్యల పరిష్కారానికి వినతి పత్రాన్ని హెచ్ ఆర్ అండ్ ఐ ఆర్ హెడ్ పార్థసారథికి డిమాండ్ నోటీసు రూపంలో మంగళవారం అందజేశారు. అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులు కంపెనీ అభివృద్ధికి కృషి చేస్తున్నారని, వారి చెమట చిందిస్తేనే కంపెనీ అభివృద్ధి చెందుతుందని, కంపెనీ అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తున్న కార్మికుల న్యాయమైన డిమాండ్లను యాజమాన్యం సానుకూలంగా పరిశీలిస్తూ 18 డిమాండ్లతో కూడిన నోటీసులోని అంశాలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. గతంలో కుదిరిన ఒప్పందం ప్రకారం దీపావళికి 10 రోజుల ముందే 47,000 రూపాయల బోనస్, 15,000 రూపాయల గిఫ్ట్ లేదా 60 గ్రాముల వెండిని అందించాలని, దసరా అడ్వాన్సు కింద 20,000 రూపాయలను 10 రోజుల ముందే ఇవ్వాలని, 50 ఏళ్ల నాటి కార్మికుల క్వార్టర్లకు వైట్ వాష్, వైరింగ్, సెప్టిక్ ట్యాంకులు, డ్రైనేజీలు, కాంపౌండ్ గోడ ఎత్తు పెంపుతో పాటు అదనపు గదులు నిర్మించాలని, 300 యూనిట్ల వరకు కరెంటు బిల్లు మాఫీ చేయాలని, ప్రతి ఉద్యోగికి 10 లక్షల రూపాయల హెల్త్ ఇన్సూరెన్స్ కార్డు మంజూరు చేయాలని, ప్రతి ఏటా అర్హులైన 25 మందికి



5వ గ్రేడు కల్పించాలని కోరారు. కార్మికులకు సాలరీ డిడక్షన్ పద్ధతిలో పెట్రోలు సౌకర్యం కల్పించాలని, మైన్స్ లో 24 గంటలు అంబులెన్సు ఏర్పాటు చేయాలని, వర్కర్స్ కాలనీలో ఇంటింటా వాహనం ఏర్పాటు చేసి చెత్త సేకరించాలని, భద్రత కోసం సిసిటీవీలు ఏర్పాటు చేయాలని, క్వార్టర్లలో నీటిని ఫిల్టర్ చేసి శుద్ధి చేసిన తర్వాతే సరఫరా చేయాలని, సి.ఎల్. 10కి, ఎస్.ఎల్. 15 నుంచి 20కి పెంచాలని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్లపై యాజమాన్యం స్పందించి కార్మికుల హక్కుల కోసం న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు, బాడీ మెంబర్స్, కార్మికులు పాల్గొన్నారు.

## గుండెను ఆరోగ్యంగా ఉంచుకోవడానికి క్రమబద్ధమైన జీవనశైలి ఎంతో అవసరం



**పెద్దపల్లి, ప్రభాతవార్త:** గుండెను ఆరోగ్యంగా ఉంచుకోవడానికి ఆహార నియమాలు, వ్యాయామం, క్రమబద్ధమైన జీవనశైలి ఎంతో అవసరమని మెడికవర్ ఆసుపత్రి కార్డియాలజిస్ట్ డాక్టర్ సతీష్‌కుమార్ తెలిపారు. వరల్డ్ హార్ట్ డే సందర్భంగా కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో బసంతనగర్‌లోని అల్ట్రాటెక్ సిమెంట్ ఫ్యాక్టరీలో మంగళవారం హెల్త్‌టాక్ నిర్వహించారు. ఫ్యాక్టరీ అధికారులు, సిబ్బందికి గుండె ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ సతీష్‌కుమార్ మాట్లాడుతూ, మారుతున్న జీవనశైలి, అధిక ఒత్తిడి, అనారోగ్యకరమైన ఆహారపు అలవాట్లు, శారీరక శ్రమ లోపించడం వంటి కారణాలతో గుండె జబ్బుల ముప్పు పెరుగుతోందని వివరించారు. మెడికవర్ సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ ఆధ్వర్యం లో జరిగిన ఈ కార్యక్రమంలో అల్ట్రాటెక్ సిమెంట్ ఫ్యాక్టరీ సీఎంవో డాక్టర్ రాము, ఆసుపత్రి మార్కెటింగ్ మేనేజర్ కర్ణాకర్, చంద్రశేఖర్, సంజీవ్, పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్లలో వసూళ్ల ఆరోపణలు?

### కేసుల మళ్లింపుపై ఆరా

### ఎఫ్ఐఆర్ సమాచార లీకేజీ?.. ముగ్గురిపై విచారణ ముమ్మరం

**గోదావరిఖని, ప్రభాతవార్త:** గోదావరిఖని సబ్ డివిజన్ పరిధిలోని పోలీస్ స్టేషన్లలో కొందరు సిబ్బంది వ్యవహరిస్తున్న తీరుపై ఉన్నతాధికారుల దృష్టి సారించినట్లు సమాచారం. కేసులను డైవర్ట్ చేయడం, డ్రంకన్ డ్రైవింగ్ కేసుల్లో నిందితుల నుంచి అదనపు మొత్తాలు వసూలు చేస్తున్నారన్న ఆరోపణలపై విచారణ జరుగుతున్నట్లు తెలిసింది. మరోవైపు స్టేషన్లలో అనధికారికంగా రైటర్లుగా వ్యవహరిస్తున్న కొందరు.. ఎఫ్ఐఆర్ నమోదైన వెంటనే కేసులకు సంబంధించిన సమాచారాన్ని తమకు అనుకూలమైన వ్యక్తులకు చేరవేస్తున్నారన్న ఆరోపణలు కూడా అధికారుల దృష్టికి వెళ్లినట్లు సమాచారం. గంజాయి కేసుల్లో అరెస్టైన నిందితుల వివరాలు బయటకు చేరుతున్నాయన్న ఫిర్యాదులపైనా ఆరా తీస్తున్నట్లు తెలుస్తోంది. ఈ వ్యవహారాలపై మూడు పోలీస్ స్టేషన్ల పరిధిలో కొందరిపై అంతర్గత విచారణ కొనసాగుతున్నట్లు సమాచారం. ఆరోపణలు నిర్ధారణ అయితే శాఖాపరమైన చర్యలు తీసుకునే అవకాశం ఉందని పోలీస్ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

## శ్రీనగర్ వేదికగా థాంగ్‌టా సమరం..

### ఐపీఎస్ విద్యార్థుల సత్తా




**సుల్తానాబాద్, ప్రభాతవార్త:** జమ్మూకశ్మీర్‌లోని శ్రీనగర్ వేదికగా జరుగుతున్న జాతీయ స్థాయి థాంగ్‌టా మార్షల్ ఆర్ట్స్ పోటీల్లో సుల్తానాబాద్ ఇండియన్ పబ్లిక్ పాఠశాల (ఐపీఎస్) విద్యార్థులు తెలంగాణ రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఈ నెల 28 నుంచి 30 వరకు నిర్వహిస్తున్న ఈ పోటీల్లో నలుగురు విద్యార్థులు వివిధ విభాగాల్లో బరిలోకి దిగారు. ఏ. అద్వైత్ 56 కేజీల విభాగంలో, ఎం. సంప్రీత్ 46 కేజీల విభాగంలో, కె. మైత్రి వరుణ్ 52 కేజీల విభాగంలో, టి. ధనుష్‌కుమార్ 56 కేజీల విభాగంలో పోటీల్లో పాల్గొం టున్నారు. క్రీడలతో విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెంపొం దుతాయని పేర్కొంటూ.. పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి పాఠశాలకు, తెలంగాణ రాష్ట్రానికి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

## ఈసీపై అనుచిత వ్యాఖ్యలు సరికాదు



**గోదావరిఖని, ప్రభాతవార్త:** సర్ ప్రక్రియను విమర్శిస్తూ ఎన్నికల సంఘంపై అనుచిత వ్యాఖ్యలు చేయడం, జ్ఞానేష్‌కుమార్ దిష్టిబొమ్మను దహనం చేయడం వంటి చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని బీజేపీ రాష్ట్ర నాయకురాలు, వన్ నేషన్ వన్ ఎలక్షన్ జోన్-1 ఇన్‌చార్జి సోమరపు లావణ్య తెలిపా రు. మంగళవారం ఆమె ఒక ప్రకటనలో కాంగ్రెస్‌పై విమర్శలు చేశారు. ఎన్నికల్లో ఓటమి ఎదురైనప్పుడల్లా ఈవీఎంలు, ఎస్ఐఆర్ పేరుతో ఎన్నికల సంఘాన్ని నిందించడం కాంగ్రెస్ వైఖరిగా మారిందన్నారు. ఓటర్ల జాబితాలను క్రమబద్ధీకరించి పారదర్శకత పెంచడమే ఎస్ఐఆర్ లక్ష్యమని పేర్కొన్నారు. అర్హులైన నిజమైన ఓటర్ల హక్కులకు భంగం కలగకుండా చర్యలు తీసుకుంటారని తెలిపారు. గతంలో ఓటర్ల జాబితాల సవరణను సమర్థించిన కాంగ్రెస్ నేతలే ఇప్పుడు వ్యతిరేకించడం ద్వంద్వ వైఖరికి నిదర్శనమన్నారు. రాజ్యాంగబద్ధ సంస్థలను బద్నాం చేయడం మానుకోవాలని లావణ్య సూచించారు.

## అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టాలి : సానికొమ్ము రాంరెడ్డి



**పెద్దపల్లి, ప్రభాతవార్త:** అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి తవ్వకాలు జరిగిన ప్రాంతాల్లో కొలతలు నిర్వహించాలని శాంతానగర్ రెండో వార్డుకు చెందిన అంధుడు సానికొమ్ము రాంరెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో రాంరెడ్డి మాట్లాడుతూ, జిల్లాలో ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతున్న అక్రమ మైనింగ్‌పై పలుమార్లు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినా ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అక్రమ తవ్వకాలకు సంబం ధించిన ఆధారాలతో ఫిర్యాదులు చేసినప్పటికీ అధికారులు స్పందించకపోవడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. అక్రమ మైనింగ్‌పై ఎన్నిసార్లు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లాలి, ఫిర్యాదులు చేస్తూ ఆధారాలు అందిస్తున్నా చర్యలు ఎందుకు కనిపించడం లేదు, ప్రభుత్వ ఆదాయానికి నష్టం జరుగుతుంటే బాధ్యత ఎవరిది అని ప్రశ్నించారు. అక్రమంగా మట్టి, ఖనిజ తవ్వకాలు జరిగిన ప్రాంతాలను అధి కారులకు ఆధారాలతో సహా చూపించేందుకు తాను సిద్ధంగా ఉన్నానని తెలిపారు. ఎన్ని క్యూబిక్ మీటర్ల మట్టి, ఖనిజాలను తవ్వారు, పోలీస్, రెవెన్యూ, మైనింగ్ శాఖల అధికారులతో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వ హించి, జిల్లాలో జరుగుతున్న అక్రమ మైనింగ్‌పై సమగ్ర విచార ణకు ఆదేశాలు జారీ చేయాలని కలెక్టర్‌ను డిమాండ్ చేశారు. ఇప్పటికే పలుమార్లు ఫిర్యాదులు చేసిన నేపథ్యంలో వాటిపై ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకున్నారో ప్రజలకు స్పష్టం చేయాలని కోరారు. ప్రభుత్వ ఆదాయానికి నష్టం జరుగుతోందని ఫిర్యాదులు వస్తున్నప్పుడు అధికారులు మౌనం వహించడం సరికాదని, అక్రమ మైనింగ్‌పై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని, లేకపోతే ప్రజల తరపున ఈ అంశాన్ని మరింత బలంగా ముందుకు తీసుకెళ్తామని రాంరెడ్డి స్పష్టం చేశారు.



## ముగిసిన ఎస్‌జీఎఫ్ క్రీడా పోటీలు....

### బహుమతులు అందజేసిన మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ

**సుల్తానాబాద్, ప్రభాతవార్త:** మండల కేంద్రంలో స్పోర్ట్స్ క్లబ్ సహకారంతో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో రెండు రోజులుగా నిర్వహించిన పెద్దపల్లి జిల్లా ఎస్‌జీఎఫ్ వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, అథ్లెటిక్స్ పోటీలు మంగళవారం విజయవంతంగా ముగిశాయి. జిల్లాలోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు పోటీల్లో ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ హాజరై విజేతలకు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షు డు ముస్త్యాల రవీందర్, నోడల్ ఆఫీసర్ శోభారాణి, జోనల్ కన్వీనర్ దాసరి రమేష్, మండల కన్వీనర్ ప్రణయ్, సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు, పీఈటీలు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎన్టీపీసీ కాంట్రాక్ట్ కార్మికులు ఏఐటీయూసీలో భారీగా చేరిక



**ఎన్టీపీసీ, ప్రభాతవార్త:** రామగుండం ఎన్టీపీసీ విద్యుత్ కేంద్రంలోని విద్యుత్ నిర్వహణ విభాగంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులు భారీ సంఖ్యలో ఏఐటీయూసీలో చేరారు. డి. రాజబాబు, టి. నారాయణరెడ్డి, ఎం. రవి, ఎండి. సత్తార్, ఎస్. వేణుగోపాల్, ఎ. మధునయ్య, ఎం. సాంబయ్య, ఎం. రమేష్, ఎం. సంతోష్, ఎండి. అజీమ్, పి. సంతోష్, వి. శ్రవణకుమార్ తదితరులు యూనియన్‌లో చేరారు. కార్మికుల ఐక్యతే బలమని, సమాన వేతనం, ఉద్యోగ భద్రత, కార్మికుల సంక్షేమం కోసం ఏఐటీయూసీ నిరంతరం పోరాడు తుందని నాయకులు తెలిపారు. కార్మికుల హక్కుల సాధనలో సంఘం ముందుంటుందని స్పష్టం చేశారు.

## ఖాతాదారుల నమ్మకం, సిబ్బంది సమష్టి కృషి వల్లే ఉత్తమ బ్రాంచ్ అవార్డు



**పెద్దపల్లి, ప్రభాతవార్త:** ఖాతాదారుల నమ్మకం, సిబ్బంది సమష్టి కృషి వల్లే ఉత్తమ బ్రాంచ్ అవార్డు సాధ్యమైందని పెద్దపల్లి బ్రాంచ్ మేనేజర్ కొమ్ము రమేష్ అన్నారు. గోల్డ్ లోన్ సేవల్లో విశేష పనితీరుతో పెద్దపల్లి బ్రాంచ్ ప్రత్యేక గుర్తింపు సాధించింది. గోదావరి అర్బన్ మల్టీస్టేట్ క్రెడిట్ కోఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్‌లో రాష్ట్ర స్థాయి ఉత్తమ బ్రాంచ్ అవార్డును పెద్దపల్లి బ్రాంచ్ సొంతం చేసుకుంది. గోల్డ్ లోన్ వ్యాపారంలో సాధించిన పురోగతి, ఖాతాదారులకు అందిస్తున్న సేవలకు గుర్తింపుగా ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారం లభించింది. ఈ నెల 27న హెడఆఫీస్‌లో నిర్వహించిన సంస్థ 13వ వార్షిక సర్వసభ్య సమావేశం సందర్భంగా ఈ అవార్డును ప్రదానం చేశారు. పెద్దపల్లి బ్రాంచ్ మేనేజర్ కొమ్ము రమేష్ సంస్థ చైర్‌పర్సన్ రాజశ్రీ తాయి, వ్యవస్థాపకులు హేమంత్ పాటిల్, ఎండీ ధనుజయ్ తంభేకర్ చేతుల మీదుగా పురస్కారాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమానికి నాందేడ్ సౌత్ ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఏజీఎం రవి ఇంగ్లే, డీజీఎం సురేఖ, బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లు, 5 రాష్ట్రాలకు చెందిన ఉద్యోగులు, హెడఆఫీస్ అధికారులు పాల్గొన్నారు. పెద్దపల్లి బ్రాంచ్‌కు రాష్ట్ర స్థాయి ఉత్తమ బ్రాంచ్ అవార్డు లభించడంపై సిబ్బంది, ఖాతాదారులు హర్షం వ్యక్తం చేశారు. ఈ పురస్కారం బ్రాంచ్ సేవలకు దక్కిన గుర్తింపుగా భావిస్తున్నామని, ఇదే స్ఫూర్తితో మరింత మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు.

# చొప్పదండి బస్టాండ్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన రెండవ డిపో మేనేజర్ రవీంద్రనాథ్




**చొప్పదండి,ప్రభాతవార్త:** చొప్పదండి పట్టణంలోని టీఎస్ఆర్టీసీ బస్టాండ్ లో కరీంనగర్ రెండవ డిపో మేనేజర్ రవీంద్రనాథ్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా బస్సుల వేళలకు సంబంధించిన రిజిస్టర్ ను పూర్తిగా తనిఖీ చేశారు. బస్సులు సరైన సమయంలో బస్టాండ్ కు వస్తున్నాయా లేదో రిజిస్టర్ నిర్వహణ ద్వారా తెలుసుకున్నారు. సమయ వేళలు పాటించని బస్సులకు సంబంధించిన వివరాలు ఏమైనా ఉన్నాయో అడిగి తెలుసుకున్నారు. బస్టాండ్ లో ఉన్న పరిసరాలను పరిశీలిస్తూ శుభ్రంగా ఉంచాలని సిబ్బందిని కోరారు. బస్టాండ్ పరిధిలో సమస్యలు ఏమైనా ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. బస్సు వేళలకు సంబంధించిన రిజిస్టర్ ను సక్రమంగా నిర్వహించాలని, సమయానికి బస్టాండ్ కు బస్సులు వస్తున్నాయా లేదో పూర్తిస్థాయిలో నివేదికను ఏర్పాటు చేసుకోవాలని, బస్టాండ్ లో మౌలిక సదుపాయాలు ఉన్నాయా లేదో పరిశీలించారు.

## కొండగట్టు అంజన్న సేవలో రాష్ట్ర కాంగ్రెస్ నేత వి.హనుమంతరావు



**మల్యాల, ప్రభాతవార్త:** ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారిని మంగళవారం రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు, తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ అభివృద్ధి వ్యవహారాల ప్రభుత్వ సలహాదారు వి, హనుమంతరావు దర్శించుకున్నారు, ఆయన స్థానిక నేతలకు ఎటువంటి సమాచారం, ఆర్భాటం లేకుండా నేరుగా కొండగట్టు కు చేరుకున్నారు, ఈ సందర్భంగా ఆలయ అర్చకులు అధికారులు ఆయనకు స్వాగతించి అనంతరం శ్రీ స్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకుడు చిరంజీవి శ్రీ స్వామివారి తీర్థ ప్రసాదలను అందించి స్వామివారి ఆశీర్వచనాలను అందజేశారు, అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ , కొండగట్టు అంజన్న క్షేత్రం అభివృద్ధికి ఏపీ డిప్యూటీ సీఎం పవన్ 35,46 కోట్ల టిటిడి నిధుల తో భక్తులకు వసతి గదులు, మాల విరమణ మండలం వంటి కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిసిందని, ఈ పనులను త్వరితగతిన జరిపేందుకు అవసరమైతే ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుతో మాట్లాడతానని అన్నారు, కొండగట్టు అంజన్న ఆలయం భవిష్యత్తులో మరింత విశ్వ ప్రఖ్యాతి గ్నా చుతుందన్నారు, ఈ సందర్భంగా మండలంలోని గుడి పేట గ్రామ కాంగ్రెస్ నాయకులు అంజిరెడ్డి ఆయన తో కలిసి కాసేపు ముచ్చటించారు,



## బిజెపి నాయకుల అంగన్వాడి కేంద్రాల సందర్శన

**చొప్పదండి,ప్రభాతవార్త:** భారతీయ జనతా పార్టీ చొప్పదండి పట్టణ మహిళా మోర్చా అధ్యక్షురాలు పెంచికాల రమాదేవి ఆధ్వర్యంలో సేవా సంకల్ప్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం చొప్పదండి పట్టణంలోని అంగన్వాడీ కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలు గుర్రాల నిర్మల రెడ్డి మాట్లాడుతూ సేవా సంకల్ప్ అభియాన్ లో భాగంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి మోడీ ప్రభుత్వం అమలు చేస్తున్న పోషణ, ఆరోగ్యం, మహిళలకు సంబందించిన పథకాల గురించి పిల్లలకు వారి తల్లులకు వివరించారు. అంగన్వాడీ కేంద్రాలు బాల్యం లో ఉన్న పిల్లలను బడికి చేర్చే గొప్ప ప్రదేశమ ని కొనియాడారు. ప్రధాని నరేంద్ర మోడీ గారు అన్ని వర్గాలకు సేవ చేయాలనే లక్ష్యంతో 25 సంవత్సరాలుగా దేశ ప్రజలకు సంక్షేమ పథకాలు క్రింది స్థాయి వరకు అందేలా నిరంతరం పని చేస్తున్నారని, అందులో భాగంగానే అంగన్వాడి కేంద్రంలోని టీచర్లను, ఆయాలు ఎదుర్కొంటున్న సమస్యల్ని అడిగి తెలుసు కుంటున్నామని ఈ సందర్భంగా తెలిపారు. అనంతరం పిల్లలకు స్వీట్లు, పండ్లు పంపిణి చేసి అంగన్వాడీ టీచర్లను, ఆయాలను సన్మానిం చారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ, పట్టణ ప్రధాన కార్యదర్శి జిట్ట కుమార్, బీజేవైయం జిల్లా కార్యవర్గ సభ్యులు మంచి కట్ల మల్లేశ్, పెద్ది రేణుక, నూనె జ్యోత్స్న, బుర్ర లావణ్య, పాల్గొన్నారు.

## 103 ఏళ్ల సంగని మల్లయ్య కన్నుమూత



**మల్యాల , ప్రభాతవార్త:** జగిత్యాల జిల్లా మల్యాల మండలంలోని బలవంతపురం గ్రామానికి చెందిన 103 ఏళ్ల వృద్ధుడు ్నసగని మల్లయ్య వృద్ధాప్య కారణాలతో తీవ్ర అనారోగ్యంతో మంగళవారం మృతి చెందారు, మల్లయ్యకు ముగ్గురు కుమారులు ముగ్గురు కుమార్తెలు ఉన్నారు, వందేళ్లు దాటి జీవించను మల్లయ్య నిద్రలోనే కన్నుమూయడంతో కుటుంబ సభ్యులు బంధువులు రోదించారు, కాగా, మల్లయ్య మరణ వార్త విని గ్రామస్తులు, బంధువులు వచ్చి విచారణ వ్యక్తం చేశారు, గ్రామంలో సుదీర్ఘకాలంగా జీవించిన మల్లయ్య రైతు కుటుంబం కావడంతో పలువురు ఆయన మృతి పట్ల సంతాపం వెలిబుచ్చారు, అంత్యక్రియల్లో కూడా పాల్గొన్నారు.



## అంగన్వాడీ టీచర్ ఆయా లకు సన్మానం

**మల్యాల, ప్రభాతవార్త ;** ప్రధాని నరేంద్ర మోదీ జన్మదిన సంధర్భంగా భారతీయ జనతా పార్టీ సేవ కార్యక్రమాల్లో భాగంగా, మంగళవారం మల్యాల మండలం గుడి పేట బిజెపి బూత్ స్థాయి అధ్యక్షులు కోటే మధు సూదన్ ఆధ్వర్యంలో అంగన్వాడీ టీచర్ గంగాభవాని. ఆయా లక్ష్మి లను సన్మానించారు, కార్యక్రమంలో బిజెపి కార్యవర్గ సభ్యులు ఇట్టిరెడ్డి లింగా రెడ్డి, పరశురాములు , నాగరాజు, జలపతి రెడ్డి,మహేశ్, మేడిపల్లి శ్రీకాంత్, రవి తదితరులు పాల్గొన్నారు,

## కులం, మతం, ప్రాంతం పేరుతో ప్రజలను విభజించే రాజకీయాలు మానుకోవాలి

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం

**చొప్పదండిప్రభాతవార్త:** బిజెపి చొప్పదండి మండల మరియు పట్టణ శాఖ ఆధ్వర్యంలో చొప్పదండిలోని తెలంగాణ చౌరస్తా వద్ద హిందువుల మనోభావాలను కించపరిచే విధంగా మాట్లాడిన రేవంత్ రెడ్డి వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ మంగళవారం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ రామేశ్వరం నుంచి కేదార్నాథ్ వరకు, కాశీ నుంచి భద్రాద్రి వరకు భారతీయుల ఆధ్యాత్మిక విశ్వాసాల్లో శివుడు, శ్రీరాముడు విడదీయరాని దైవ స్వరూపమని అన్నారు. కాంగ్రెస్ పార్టీపై విమర్శలు చేస్తూ, దేశంలో దశాబ్దాలుగా కాంగ్రెస్ పాలనలో కులం, మతం, ప్రాంతం పేరుతో ప్రజలను విభజించే రాజకీయాలు కొనసాగాయని బీజేపీ నాయకులు ఆరోపించారు. ముఖ్యంగా దక్షిణాదిఉత్తరాది, ద్రావిడఆర్య వంటి విభజన చర్చలను రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించారని వారు విమర్శించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండలాధ్యక్షుడు మొగిలి మహేష్, పట్టణ అధ్యక్షులు శ్రావణ్ కుమార్, కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు సింగిరెడ్డి కృష్ణారెడ్డి, జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ, జిల్లా కౌన్సిల్ మెంబర్ గుండేటి శివశంకర్, మండల ప్రధాన కార్యదర్శి కొమ్ము రమేష్, జిట్ట కుమార్, కార్యదర్శి సాయికృష్ణ, ఉప సర్పంచ్ సముద్రాల సాయి కిరణ్, సీనియర్ నాయకులు భూమి రెడ్డి, సారయ్య, కిట్టు గౌడ్, తోట కోటేష్, మంచికట్ల మల్లేష్, జక్కుల శంకర్, జక్కుల అంజయ్య, జొంగోని తిరుపతి గౌడ్, మహిళా మోర్చా పట్టణ అధ్యక్షులు పెంచికల రమాదేవి, అమరగొండ తిరుపతి, సంకరి రాజేష్, నెల్లి అనిల్, మడ్డి పరుశురాములు, జాగిరి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# చొప్పదండి వార్త



## సీఎం సభను విజయవంతం చేయాలి



**మల్యాల ,ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి బుధవారం ఉమ్మడి కరీంనగర్ జిల్లా పర్యటన విజయవంతం చేయాలని జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నక్క అనిల్ కోరారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కరీంనగర్ నూతన కలెక్టరేట్ భవన సముదాయ ప్రారంభ కార్యక్రమం తో పాటు,సిరిసిల్ల జిల్లా కేంద్రంలో జరిగే భారీ బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొంటున్నందున కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావాలని బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు,



## కొలిమికుంటలో సమగ్ర ఓటరు రీ సర్వే

**చొప్పదండి,ప్రభాతవార్త:** చొప్పదండి మండలం కొలిమికుంట గ్రామంలో మంగళవారం రీసర్వే పై గ్రామ ప్రజలను ఉద్దేశించి తహసీల్దార్ పొనగంటి నవీన్ కుమార్ ప్రత్యేక ఓటరు సవరణ పై వివరించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ కిషన్ రావు, డిప్యూటీ ఇన్స్పెక్టర్ రమణయ్య, గిర్దావార్ త్రిపాల్ సింగ్, జి పి ఒ వనిత, మమత, సర్పంచ్ చొక్కల్ల తిరుపతి, ఉప సర్పంచ్ పంజాల లక్ష్మణ్, మాజీ ఎంపిటిసి తోట కొటేశ్ , మాజీ సర్పంచ్ నేర్మట్ల మల్లేశం వార్డు సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బీజేవైఎం ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

**మల్యాల, ప్రభాతవార్త;** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మ దినోత్సవాన్ని పురస్కరించుకొని సేవ సంకల్ప అభియాన్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం బీజేవైఎం ఆధ్వర్యంలో స్థానిక పద్మశాలి కళ్యాణ మండపంలో మల్యాల, కొడిమ్యాల మండలాల రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు, కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా అధ్యక్షులు నరేష్, మండల బిజెపి అధ్యక్షులు మల్లేశం, కరీంనగర్ వన్ ఆస్పత్రి అధినేత, ప్రముఖ వైద్యులు మర్రి మహేష్ రెడ్డి, బీజేవైఎం అధ్యక్షులు పోనగంటి గౌతం, బోట్ల ప్రసాద్, మద్దుట్ల సర్పంచ్ సంకుర్తి తిరుపతి, గొల్లపల్లి సర్పంచ్ గడ్డం నడిపి మల్లేశం, తక్కలపల్లి, మ్యా డంపల్లి గ్రామాల ఉప సర్పంచ్ లు కందుల వినోద్ , కొక్కెర మల్లేశం, సుంకేపాక టైటాస్, రాచర్ల రాములు, బండారి రాజు, సదాశివరెడ్డి,రాజశేఖర్, సురేష్, లత తదితరులు పాల్గొన్నారు,



## భీమన్న సేవలో మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్‌లు

### ..సంకష్టహర చతుర్థి సందర్భంగా ప్రత్యేక పూజలు.

.వేములవాడ ప్రభాతవార్త

:ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామివారి ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్‌లు ఆది శ్రీనివాస్, చింతకుంట విజయరమణారావు, వేముల వీరేశం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న ప్రజాప్రతినిధులకు అర్చకులు, వేద పండితులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. సంకష్టహర చతుర్థి సందర్భంగా సంకష్టి వినాయకునితో పాటు భీమేశ్వర స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందారు. పూజల అనంతరం స్వామివారి మండపంలో వేద పండితులు ప్రజాప్రతినిధులకు వేదాశీర్వచనం అందజేశారు. వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మంత్రి పొన్నం ప్రభాకర్‌తో పాటు ఇతర



ప్రజాప్రతినిధులకు స్వామివారి శేషవస్త్రాలను కప్పి సత్కరించారు. ఆలయ ఈవో రమాదేవి స్వామివారి లడ్డూ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ డీఈవో ప్రతాప్ నవీన్ కుమార్, ఏఈవోలు జయకుమారి, నాగుల మహేష్, ఆలయ ఉద్యోగులు, అర్చకులు, వేద పండితులు పాల్గొన్నారు.

# వేములవాడ వార్త



## ఎన్గల్ లో బ్రిడ్జిలు నిర్మాణాలు చేపట్టాలి

### బిజెపి మండల అధ్యక్షులు విజేందర్

చందుర్తి ? ప్రభాతవార్త

చందుర్తి మండలం ఎన్గల్ గ్రామంలో బ్రిడ్జి నిర్మాణాలు. అలాగే అంతర్గత రహదారి నిర్మాణాలు చేపట్టాలని బిజెపి చందుర్తి మండల అధ్యక్షుడు మెకిలే విజేందర్ అన్నారు. చందుర్తి మండలం ఎన్గల్ గ్రామంలో మంగళవారం మాట్లాడుతూ గ్రామంలో వర్షాకాలంలో ఎల్లమ్మ గుడి ఇతర ప్రాంతాలకు వెళ్లాలంటే ఒర్రెల వద్ద నీటి ప్రవాహం ఎక్కువగా ఉండడంతో కష్టంగా మారిందని గత పది సంవత్సరాలు బీ ఆర్ఎస్ నాయకులు పట్టించుకోలేదని. ఇప్పుడున్న కాంగ్రెస్ నాయకులకు కూడా బ్రిడ్జి నిర్మాణాలు. అంతర్గత రోడ్ల నిర్మాణాలను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బ్రిడ్జి నిర్మాణాలు చేపడతామని. అంతర్గత రోడ్లు నిర్మిస్తామని హామీ ఇచ్చారని ఇప్పుడు మాట తప్పారని అన్నారు.



వెంటనే రోడ్ల నిర్మాణాలు. బ్రిడ్జి నిర్మాణాలు చేపట్టాలని లేకపోతే నవంబర్ 5వ తేదీన అంబేద్కర్ విగ్రహం ముందు దీక్ష చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానికులు పాల్గొన్నారు,.

## .. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభను విజయవంతం చేయండి

### చందుర్తి మండల కాంగ్రెస్ నాయకులు

చందుర్తి : ప్రభాతవార్త

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో బుధవారం నిర్వహించే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని చందుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గొట్టే ప్రభాకర్. చందుర్తి సింగిల్ విండో చైర్మన్ గసికంటి ప్రభాకర్ లు అన్నారు. సీఎం పర్యటన విజయవంతం కోసం మంగళవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు మండలంలో అన్ని గ్రామాల్లో పర్యటించి సీఎం సభ విజయవంతం చేయాలని ఆయా గ్రామాల నాయకులతో చర్చించారు. గ్రామాలలో జనాన్ని తరలించేందుకు వాహనాల ఏర్పాటు తదితర వాటిపై సమీక్షి ంచారు. వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సీఎం బహిరంగ సభ విజయవంతం కోసం ఇప్పటికే చందుర్తి మండల కేంద్రంలో సన్నాహాక సమావేశాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. అన్ని గ్రామాల నుండి పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ అభిమానులు. ప్రజా ప్రతినిధులు. కార్యకర్తలు తరలివచ్చి ముఖ్యమంత్రి బహిరంగ సభను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి నాగం కుమార్ నాయకులు చింతపంటి రామస్వామి. చంటి దాసు. అవారు రమేష్. ధర్మపురి శ్రీనివాస్. పసుల ప్రణయ్. చంటి ప్రసాద్. లాండే సత్యం తదితరులు పాల్గొన్నా

## ఎన్నికల్లోఇచ్చిన హామీలను నెరవేర్చాలి

### బీఆర్ఎస్ నాయకుల డిమాండ్

చందుర్తి ప్రభాతవార్త

ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి నెరవేర్చాలని. హామీలను నెరవేర్చిన అనంతరం సిరిసిల్లలో ముఖ్యమంత్రి పర్యటించాలని బీఆర్ఎస్ చందుర్తి మండల శాఖ అధ్యక్షులు మ్యాకల ఎల్లయ్య. మాజీ ఎమ్మెల్యే తిప్పని శ్రీనివాస్. చిలుక పెంటయ్య లు అన్నారు. చందుర్తి మండల కేంద్రంలో మంగళవారం వారు మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల ముందు 6 గ్యారంటీ లతోపాటు 420 హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేశారన్నారు. కేటీఆర్ ప్రాతినిధ్య వహిస్తున్న సిరిసిల్ల నియోజకవర్గంలో వేలాది కోట్ల రూపాయల అభివృద్ధి పనులు జరిగాయని ఇందుకు నిదర్శనం కలెక్టరేట్. నర్సింగ్ కళాశాల. వ్యవసాయ విశ్వవిద్యాలయం. పోలీస్ శాఖ కార్యాలయం. కేంద్రీయ విశ్వవిద్యాలయం తో అనేక అభివృద్ధి కార్యక్రమాలను



చేశారన్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి అభివృద్ధి చేయకుండా విమర్శలకే ఎక్కువ సమయాన్ని కేటాయిస్తున్నారన్నారు. ఇప్పటికైనా ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చి సిరిసిల్లలో పర్యటించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు దప్పుల అశోక్, బైరగోని రమేష్, ఇస్మాయిల్, నగేష్, దుమ్ము అంజయ్య. పులి మనోహర్. ముద్రకోల వెంకటేశం. మరాటి మల్లిక్ , శంకర్, తదితరులు పాల్గొన్నారు

## సీఎం బహిరంగ సభను విజయవంతం చేయండి



### ఏఎంసి చైర్మన్ చెలుక తిరుపతి

.రుద్రంగి ప్రభాత వార్త

:రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో నేడు జరుగనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని వ్యవసాయ మార్కెట్ చైర్మన్ చెలుకల తిరుపతి పిలుపునిచ్చారు. మంగళవారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సభకు సంబంధించిన ఏర్పాట్లు, గ్రామాల వారీగా ప్రజలు, కార్యకర్తలను పెద్ద సంఖ్యలో తరలించడం, పార్టీ శ్రేణులను సమన్వయం చేయడం వంటి అంశాలపై విస్తృతంగా చర్చించామని తెలిపారు. వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులంతా ఐక్యంగా ముందుకు సాగుతూ సభను జయప్రదం చేయాలని కోరారు. మండలంలోని ప్రతి గ్రామం నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, అభిమానులు భారీగా తరలిరావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గండి నారాయణ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎర్రం గంగానర్సయ్య నాయకులు గడ్డం శ్రీనివాస్ రెడ్డి, గట్ల మీనయ్య, అక్కెనపెల్లి శ్రీనివాస్,

## సీఎం సభను అడ్డుకుంటాం

### !హామీలు నెరవేర్చకుంటే ప్రజా ఉద్యమం: బీఆర్ఎస్ శ్రేణులు

వేములవాడ రూరల్ ప్రభాతవార్త

వేములవాడ నియోజకవర్గ ఇంచార్జ్ చెలిమెడ లక్ష్మి ్మనరసింహారావు ఆదేశాల మేరకు, వేములవాడ రూరల్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు గోస్కుల రవి ఆధ్వర్యంలో చెక్కపల్లి గ్రామంలో సమావేశం నిర్వహించారు. రేపు జరగనున్న ముఖ్యమంత్రి బహిరంగ సభను ఉద్దేశించి కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. హామీలను అమలు చేయకపోతే సీఎం సభను అడ్డుకుంటామని హెచ్చరించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని, హామీల అమలుపై స్పష్టత ఇవ్వాలని బీఆర్ఎస్ శ్రేణులు డిమాండ్ చేశాయి. ఈ సందర్భంగా ప్రభుత్వ వైఖరిపై నిరసన వ్యక్తం చేస్తూ, హామీల సాధన కోసం పార్టీ శ్రేణులు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గోస్కుల రవి, మాజీ ఏఎంసీ చైర్మన్ గడ్డం హన్మండ్లు, మాజీ సర్పంచులు పెండ్యాల తిరుపతి,



జంకె విజయశ్రీనివాస్ రెడ్డి, మొగిలీ దేవరాజు, తుంపుల సుమన్, ఉపసర్పంచ్ పొన్నం మహేష్ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు పెండ్యాల శంకర్, లక్కే మధు తదితరులు పాల్గొన్నారు. అలాగే నాయకులు పసుల అంజిబాబు, తుంగతుర్తి తిరుపతిరావు, కోడిమాల మురళి, తలారి రవి, ఎడపల్లి మహేష్, ఎడపల్లి లక్ష ్మణ్, పులి దేవయ్య, పొత్తూరి జనార్ధన్, రావికంటి సాయి, ఏస పరశురాం, బండారి శ్రీనివాస్, చెరుకు రవీందర్ రెడ్డి, అరిగేలా వెంకటేష్, విలాసాగరం రాము, మ్యక నరేష్, రత్నాకర్ రెడ్డి, శివరాత్రి రాము, బాపురెడ్డి, రాములు, మొగిలిపాలెం గంగయ్య, చిందం నరసయ్య, సోమినేని అంజయ్య, వంగ సత్తయ్య, ఎగుర్ల రాజమల్లయ్య, ఎగుర్ల శ్రీనివాస్ తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సిరిసిల్ల సభను జయప్రదం చేయండి

### మాజీ బోయిన్ పల్లి జడ్పీటీసీ పులి లక్ష్మీపతి గౌడ్

బోయిన్ పల్లి ప్రభాత వార్త

రేపటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన ను విజయవంతం చేసేందుకు బోయినపల్లి మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, రైతులు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలనీ మాజీ జెడ్పీటీసీ పులి లక్ష్మీ ్మ పతి గౌడ్ కోరారు. బోయినపల్లి లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ రేపు జరుగబోయే సభ తో సిరిసిల్ల జిల్లా రూపురేఖలు మారబోతోంది అని అన్నారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం లో అనేక అవినీతి జరిగిందని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని అన్నారు. ఉచిత విద్యుత్, మహాలక్ష్మి ్మ పథకం, రేషన్ కార్డు, పెన్షన్ లతో పాటు అనేక సంక్షేమ పతకాలు ప్రవేశ పెట్టిన ఘనత రేవంత్ రెడ్డి కి దక్కుతుందని అన్నారు. ముఖ్యమంత్రి సిరిసిల్ల సభతో చేనేత కుటుంబాలతో పాటు జిల్లా ప్రజలకు ఎంతో మేలు చేకూరుతుందని అన్నారు. బోయినపల్లి మండలం నుండి అధిక సంఖ్యలో రైతులు ,మహిళలు, కాంగ్రెస్ శ్రేణులు అధిక సంఖ్యలో హాజరై సి ఎం సభను విజయవంతం చేయాలని సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఏనుగుల కనకయ్య, మాజీ సర్పంచ్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు సంబ లక్మిరాజం, శ్రీపతి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు వృత్తి విద్య శిక్షణ ఎంతో అవసరం

**తెలంగాణ మోడల్ స్కూల్ అండ్ జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ సంతోష్ కుమార్ కేసరి**

**మోడల్ స్కూల్లో బ్యూటీ అండ్ వెల్‌నెస్ వొకేషనల్ ఎడ్యుకేషన్ ట్రైనింగ్ ప్రోగ్రాం**




**ముత్తారం, ప్రభాతవార్త:**
విద్యార్థులకు విద్యతో పాటు వృత్తి నైపుణ్యాలు అందించడం ద్వారా వారు భవిష్యత్తులో స్వయం ఆధారితంగా ఎదగడంతో పాటు, చదువును కొనసాగిస్తూనే స్వయం ఉపాధి ద్వారా ఆదాయం పొందే అవకాశాలను సృష్టించుకోవచ్చని తెలంగాణ మోడల్ స్కూల్ అండ్ జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ సంతోష్ కుమార్ కేసరి తెలిపారు. ముత్తారం మండలంలోని దరియాపూర్ తెలంగాణ మోడల్ స్కూల్ అండ్ జూనియర్ కాలేజీలో 9వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు విద్యార్థులకు బ్యూటీ అండ్ వెల్ నెస్ వృత్తి విద్యా శిక్షణా కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్‌కు చెందిన బ్యూటీ అండ్ వెల్‌నెస్ రంగంలో 18 సంవత్సరాలకు పైగా అనుభవం కలిగిన అనుభవజ్ఞులైన శిక్షకురాలు సిహెచ్. అభినయ విద్యార్థులకు రోజంతా థియరీతో పాటు ప్రాక్టికల్ శిక్షణ అందించారు. వ్యక్తిగత గ్రూమింగ్, పరిశుభ్రత, వెల్‌నెస్, ప్రొఫెషనల్ ఎటికెట్, ప్రాథమిక నైపుణ్యాలు, కెరీర్ అవకాశాలపై అవగాహన కల్పించారు. 9వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు బాలురు, బాలికలు శిక్షణలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రాక్టికల్ సెషన్లలో విద్యార్థులు ఎంతో చురుకుగా పాల్గొని, నేర్చుకున్న అంశాలను ఆసక్తిగా అభ్యసించారు. ఈ కార్యక్రమంలో వృత్తి విద్యా శిక్షకురాలు రత్న గోలి, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## కోల్ ఇండియా స్థాయి లో రాణించాలి

**జిఎంలు**



**రామగిరి ప్రభాతవార్త**
కోల్ ఇండియా స్థాయిలో రాణించి సింగరేణి సంస్థ పేరు నిలబెట్టాలని రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు లు అన్నారు. రామగుండం3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న కంపెనీ స్థాయి కబడ్డీ, బాల్ బ్యాడ్మింటన్ పోటీలను మంగళవారం స్థానిక రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణం నందు రామగుండం 3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు లు ముఖ్య అతిథులుగా పాల్గొని, పతాకావిష్కరణ గావించి, రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు. ఈ పోటీల్లో బెల్లంపల్లిమందమర్రి, శ్రీరాంపూర్, రామగుండం 1!!2, రామగుండం 3 భూపాలపల్లి, మణుగూరుఇల్లందు, కార్పోరేట్‌కొత్తగూడెం ఆరు రీజియన్ల నుండి సుమారు 200 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడల వల్ల శారీరక దారుఢ్యం తోపాటు, మానసిక ఉల్లాసం కలుగుతుందని, కబడ్డీ, బాల్ బ్యాడ్మింటన్ క్రీడలను ప్రతి గ్రామంలో ఆడేవారని అన్నారు. సింగరేణి సంస్థ ఉద్యోగుల సంక్షేమంలో భాగంగా ఉద్యోగుల క్రీడల కోసం ప్రత్యేక బడ్జెట్ కేటాయిస్తూ క్రీడాకారులను ప్రోత్సహిస్తుందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రతి క్రీడాకారుడు నైపుణ్యాన్ని పెంచుకొని రాణించాలని, ఆరోగ్యమైన ఉద్యోగులు ఉంటే, ఆరోగ్య సింగరేణి గా ఉంటుందన్నారు. కోల్ ఇండియా స్థాయి పోటీల్లో రాణించి సింగరేణి సంస్థ పేరు నిలబెట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు ఎం.రామచంద్ర రెడ్డి, కోట రవీందర్ రెడ్డి, అధికారుల సంఘం అధ్యక్షుడు కోల శ్రీనివాస్, ఎస్వోటుజిఎం యం.రామ్మోహన్, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, గౌరవ కార్యదర్శి ఎన్.వంశీధర్, కార్పొరేట్ స్పోర్ట్స్ సూపర్వైజర్ ఫాస్ట్ నెట్, స్పోర్ట్స్ సూపర్వైజర్ పర్స శ్రీనివాస్, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ బుర్ర సదానందం, వివిధ విభాగాల అధిపతులు, అధికారులు, స్పోర్ట్స్ సూపర్వైజర్లు, కార్మిక సంఘాల నాయకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## మంత్రి శ్రీధర్ బాబుపై విమర్శలు చేస్తే సహించేది లేదు మంథని సత్యం




**మంథని ప్రభాతవార్త:**
మంత్రి శ్రీధర్ బాబును బీఆర్ఎస్ నాయకులు విమర్శిస్తే సహించేది లేదని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ డివిజన్ అధ్యక్షుడు మంథని సత్యం, రచ్చపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు కన్నవేన రమేష్ యాదవ్ హెచ్చరించారు. మంగళవారం మంథని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు ఫామ్ హౌస్ లో ఎస్సీల భూములు ఉన్నాయని నిరూపిస్తే అంబేద్కర్ చౌక్ లో ముక్కు నేలకు రాస్తారా అని ప్రశ్నించారు. రచ్చపల్లి సర్పంచ్ కనవేయిన శ్రీనివాస్ చేసిన ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కాంగ్రెస్ హామీల గురించి మాట్లాడే ముందు కేసీఆర్ దళితుడిని సీఎం చేస్తా, దళితులకు మూడెకరాల భూమి ఇస్తా అన్న హామీల సంగతి గుర్తు తెచ్చుకోవాలని సూచించారు. ప్రజలను మోసం చేయబట్టే ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పారన్నారు. ఇప్పటికైనా బీఆర్ఎస్ నాయకులు నోరు అదుపులో పెట్టుకోవాలని, మంత్రి శ్రీధర్ బాబుపై ఆరోపణలు చేస్తే కనవేన శ్రీనివాస్ కు ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో వార్డు సభ్యులు శనిగరం తిరుపతి, మాజీ వార్డు సభ్యులు గుర్రం కుమార్, దాసరి ప్రసాద్, వాంకుడోత్ రాజు నాయక్, బొద్దుపల్లి ఓదెలు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణిలో ఎన్నికలు వెంటనే నిర్వహించాలి అన్ని సంఘాలకు సమానావకాశాలు కల్పించాలి

**సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తుమ్మల రాజారెడ్డి**



**రామగిరి ప్రభాతవార్త**
సింగరేణిలో ఎన్నికలు నిర్వహించి రెండు సంవత్సరాల కాలం గడిచిపోయిందని కావున వెంటనే ఎన్నికలునిర్వహించాలని అప్పటివరకు అన్ని సంఘాలకు అన్ని కమిటీల్లో సమాన ప్రాతినిధ్యం కల్పించాలని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తుమ్మల రాజారెడ్డి యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఆర్ జి త్రీ సెంటనరీ కాలనీలో ఈ.కుమార్ అధ్యక్షతన డివిజన్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ వాస్తవ లాభాలు ప్రకటించి, కార్మికులకు 35 శాతం వాటా చెల్లించాలని కోరారు. సెంటనరీ కాలనీలో సింగరేణి భూములు అన్యాక్రాంతమైన, అని ఆదారాల తో వార్తలు వస్తున్నాయని. కాపాడాల్సిన అధికారులు కొందరు అమ్ముకొనే పరిస్థితి దాపురించిందని వెంటనే అధికారులపై తగిన చర్యలు తీసుకోవాలని లేనిచో సిఐటియు ఆధ్వర్యంలో కార్మికుల భాగస్వామ్యం తో పోరాటం చేయాల్సి ఉంటుందని హెచ్చరించారు. సరైన స్పేర్స్ సప్లై జరగడం లేదని, ఏ ఎల్ పి లో బూట్లు సరిగా అందించడం లేదని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యం రావు పనిపద్ధతులు, సంస్థ పరిరక్షణ, ఉద్యోగాభద్రత నాలుగు లేబర్ కోడ్స్ వలన జరిగే నష్టాలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విధానాలు వాటిని ఎలా ఎదుర్కోవాలి అనే విషయాలు మరియు నిర్మాణ కర్తవ్యాలను వివరించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి దొమ్మటి కొమురయ్య, నాయకులు కె.వేణుగోపాల్ , ఏ.మహేష్,ఎండి అహ్మద్ పాషా,ఎం ప్రభాకర్, కే.సత్తయ్య, ఐ.శ్రీనివాస్, డి .రవికుమార్, హబీబ్‌పాషా, ఎం సదానందం ,బి.రాయమలు ,,రాజేష్,యు .రాజబాబు, నాగభూషణం ,రాజేశం, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మంథని వార్త

## గ్రామీణ మహిళలు సరికొత్త ఒరవడి సృష్టించేలా వ్యాపారాభివృద్ధికి బాటలు వేయాలి

**డి ఆర్డిఎ పిడి, కాళిందిని**



కొత్త ఆలోచనలతో గ్రామీణ మహిళల ఆర్థిక స్వాలంభన కోసం సరికొత్త ఒరవడి సృష్టించేలా వ్యాపారాభివృద్ధికి బాటలు వేయాలని పెద్దపల్లి జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కాళిందిని అన్నారు. రుకమాన్ పూర్ మండల కేంద్రంలోని మండల స్వశక్తి మహిళా సంఘం భవనంలో మంగళవారం కమాన్ పూర్, మంథని, రామగిరి, ముత్తారం, అంతర్గాం, పాలకుర్తి మండలాల ఏపీఎం, సీసీ ల తో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. మహిళలు ఆర్థిక స్వాలంభన సాధించే దిశలో వ్యాపారభివృద్ధిలో కొత్త ఆలోచనలతో ముందుకు సాగాలని సూచించారు. ప్రజల అవసరాలను గుర్తించి వాటిని తీర్చే విధంగా వ్యాపారాలు చేయడం వల్ల వ్యాపారం లాభదాయకంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎంలు పద్మ, రమదేవి, స్వరూప రాణి, డి పద్మ, సీసీలు బాపు, శంకర్, బి, శ్రీధర్ రాంబాబు, బిక్షపతి, మల్లన్న, తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సభకు యువత పెద్ద ఎత్తున పాల్గొనాలి

**యువజన సంఘాల సమితి జిల్లా అధ్యక్షుడు అమిరి శెట్టి భూమిరెడ్డి**



**బోయిన్ పల్లి ప్రభాత వార్త**
బోయిన్ పల్లి మండల కేంద్రంలో యువజన సంఘాల సమితి జిల్లా అధ్యక్షులు కాంగ్రెస్ మండల కార్యదర్శి అమిరి శెట్టి భూమిరెడ్డి మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో జరగబోయే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభను జయప్రదం చేయాలని ఈ కార్యక్రమానికి యువత పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పలువురు యువజన సంఘాల నాయకులు సురేష్ వంశీ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

బతుకమ్మ తేప్పకు భూమి పూజ

## తడగొండలో ఘనంగా నిర్వహణ



**బోయిన్ పల్లి ప్రభాత వార్త**
బోయిన్ పల్లి మండలం తడగొండ గ్రామంలో మంగళవారం బతుకమ్మ తెప్ప నిర్మాణానికి భూమి పూజ చేశారు. మహిళల పండుగ అయిన బతుకమ్మ పండుగ సాంస్కృతిని చాటి చెప్పే విధంగా ఈ తెప్పను నిర్మిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. త్వరలో బతుకమ్మ పండుగ వస్తున్న నేపథ్యంలో మహిళలు ఆడి పాడేందుకు వీలుగా ఈ తెప్పను అందంగా తీర్చిదిద్దుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉయ్యాల శ్రీనివాస్ గౌడ్, ఉపసర్పంచ్, గ్రామపంచాయతీ పాలకవర్గం, డైరెక్టర్ గుడి శ్రీనివాసరెడ్డి, మండల మాజీ కోఆప్షన్ హైమద్ హుస్సేన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు .

## పేద కుటుంబాలకు సీఎం సహాయనిధి అండ

**పెగడపల్లి, ప్రభాతవార్త:**
అనారోగ్యంతో ఆసుపత్రుల్లో చికిత్స పొందిన పేదలకు ప్రభుత్వం అందించే సీఎం సహాయనిధి ఆర్థికంగా అండగా నిలుస్తోందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కడారి తిరుపతి అన్నారు. మండల కేంద్రానికి చెందిన కాటం మంగ, నర్సింహారెడ్డికి ప్రభుత్వం మంజూరు చేసిన రూ.2 లక్షల సీఎం సహాయనిధి చెక్కును పార్టీ కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా కడారి తిరుపతి మాట్లాడుతూ.. పేదలకు మెరుగైన వైద్యం అందించేందుకు ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రవేశపెట్టిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన అనంతరం ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.10 లక్షలకు పెంచిన ఘనత సీఎం రేవంత్‌రెడ్డిదని పేర్కొన్నారు. అర్హులైన పేదలు మెరుగైన వైద్యం పొందిన అనంతరం సీఎం



సహాయనిధి ద్వారా ఆర్థిక సాయం పొందవచ్చని తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్, డైరెక్టర్లు చాట్ల విజయ్ భాస్కర్, చెట్ల కిషన్, బాలుసాని శ్రీనివాస్ గౌడ్, నాయకులు సంధి మల్లారెడ్డి, రవి నాయక్, సుంకరి రవి, పూసల తిరుపతి, నీరటి రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన కార్యవర్గం ఎన్నిక

**ధర్మపురి, ప్రభాతవార్త:**
తెలంగాణ ధూప దీప నైవేద్యం సంఘం ధర్మపురి మండల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ధర్మపురిలోని శ్రీ అక్కపెల్లి రాజరాజేశ్వర స్వామి దేవాలయంలో సోమవారం మండలంలోని అర్చకుల సమావేశం నిర్వహించారు. సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ఏటూరి ఆంజనేయచారి సమావేశానికి హాజరై నూతన కార్యవర్గం ఎంపికను పర్యవేక్షి ంచారు. మండల అధ్యక్షులుగా బూస ప్రవీణ్‌కుమార్, ఉపాధ్యక్షులుగా పెరంబదూరి శ్రీధరాచార్య, గౌరవ అధ్యక్షులుగా పెంట గంగారం, ప్రధాన కార్యదర్శిగా పాంచాల లక్ష్మీ ్మకాంతచారి,



కోశాధికారిగా పెరంబదూరి శ్రీనయన్, కార్యనిర్వహణ అధ్యక్షులుగా పురాణపు సాంబమూర్తిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గం సంఘ అభివృద్ధికి, అర్చకుల సంక్షేమానికి కృషి చేయాలని ఈ సందర్భంగా

## బీజేపీ ఆధ్వర్యంలో నిరసన

**ధర్మపురి, ప్రభాతవార్త:**
ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శ్రీరాముడు, శివుడిపై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ బీజేపీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు ధర్మపురి గాంధీ చౌక్ వద్ద బీజేపీ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి దిష్టిబొమ్మను దగ్ధం చేసేందుకు బీజేపీ నాయకులు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా పలువురు బీజేపీ నాయకులు మాట్లాడుతూ, రాజకీయ ప్రయోజనాల కోసం ప్రజల విశ్వాసాలు, దేవుళ్లను వివాదంలోకి తీసుకురావడం సరికాదన్నారు. మత విశ్వాసాలను గౌరవిస్తూ బాధ్యతాయుతంగా వ్యాఖ్యలు చేయాలని సూచించారు. హిందువుల మనోభావాలను దెబ్బతీసే వ్యాఖ్యలు చేస్తే ప్రజాస్వామ్య పద్ధతుల్లో నిరసనలు



కొనసాగిస్తామని తెలిపారు. పట్టణ ప్రధాన కార్యదర్శి తిరుమాందాస్ సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పిల్లి శ్రీనివాస్, కుమ్మరి తిరుపతి, సోమిశెట్టి శివసాయి, బీజేవైఎం నాయకులు సూరజ్, రాజు, మధు, అంజన్న, ఠాగూర్ రాకేష్, కిషన్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## వరి పంటల్లో తెగుళ్లపై పరిశీలన

**ధర్మపురి, ప్రభాతవార్త:**
ధర్మపురి మండలంలోని రాజారం, జైన గ్రామాల్లో వరి పంటలను తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం జగిత్యాల సమన్వయకర్త డా. ఐ. తిరుపతి, మండల వ్యవసాయ అధికారి రాజ్‌కుమార్ మంగళవారం పరిశీలించారు. వరి చిరుపొట్ట దశలో ఉండగా కాండం తొలిచే పురుగు, బ్యాక్టీరియా ఎండాకు తెగులు, ఆకుముడత, అగ్గితెగులు ఉన్నట్లు గుర్తించారు. రైతులకు తెగుళ్ల నివారణపై సూచనలు చేస్తూ, కాండం తొలిచే పురుగు, అగ్గితెగులు, బ్యాక్టీరియా ఎండాకు తెగుళ్లకు సంబంధిత మందులను సూచించిన



మోతాదులో పిచికారీ చేయాలని తెలిపారు. తెగుళ్ల, పురుగుల ఉధృతి ఉన్న పొలాల్లో యూరియా వాడకాన్ని తగ్గించాలని సూచించారు. క్షేత్రస్థాయి పరిశీలనలో రైతులు సొల్ల భీమయ్య, సాగర్‌రావుతో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

## హామీ నెరవేర్చిన ఉప సర్పంచ్ బుచ్చిరెడ్డి

### 9వ వార్డులో నూతన విద్యుత్ స్తంభాలు, వైర్ల ఏర్పాటు

**గొల్లపెల్లి, ప్రభాతవార్త:**
గొల్లపెల్లి మండల కేంద్రం లోని 9వ వార్డులో దీర్ఘకాలంగా ఉన్న విద్యుత్ సమస్యకు పరిష్కారం లభించింది. వార్డు ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు నూతన విద్యుత్ స్తంభాలు, వైర్లను మంత్రి అడ్లూరి లక్ష ్మణ్ కుమార్ సహకారంతో ఏర్పాటు చేయించినట్లు ఉప సర్పంచ్ గురజాల బుచ్చిరెడ్డి తెలిపారు. గత గ్రామపంచాయతీ ఎన్నికల సమయంలో 9వ వార్డులోని ప్రజలు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యను పరిష్కరిస్తానని బుచ్చిరెడ్డి హామీ ఇచ్చారు. ఎన్నికల అనంతరం ఎనిమిది నెలల వ్యవధిలోనే సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుని విద్యుత్ స్తంభాలు, వైర్ల ఏర్పాటు పనులను పూర్తి చేయించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్




గురజాల బుచ్చిరెడ్డి మాట్లాడుతూ.. ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు ప్రాధాన్యతా క్రమంలో సమస్యలను పరిష్కరిస్తున్నట్లు చెప్పారు. విద్యుత్ సమస్య కారణంగా చిన్నారుల చదువుతో పాటు మహిళలు, స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారని, అందుకే ఈ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి లక్ష ్మణ్ కుమార్‌కు వార్డు ప్రజలు ,ఉప సర్పంచ్ కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజుల్లో రోడ్లు, డ్రైనేజీ, మంచినీటి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని బుచ్చిరెడ్డి పేర్కొన్నారు.

## 200 మీటర్ల పరుగు పందెంలో మోడల్ స్కూల్ విద్యార్థికి రెండవ స్థానం

### ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక

**ముత్తారం, ప్రభాతవార్త:**
ముత్తారం మండలం దరియాపూర్ మోడల్ స్కూల్ 9వ తరగతి విద్యార్థి ఎం.హర్షిత్ మంగళవారం జరిగిన ఎస్ జి ఎఫ్ అథ్లెటిక్ పెద్దపల్లి క్రీడా పోటీల్లో 200 మీటర్ల పరుగు పందెంలో ప్రతిభ కనబరిచారు. ఈ పోటీల్లో



అతను రెండవ స్థానం సాధించాడు. దీంతో త్వరలో జరుగనున్న ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి ఎస్ జి ఎఫ్ పోటీలకు ఎంపికయ్యాడు. పరుగు పందెంలో 2వ స్థానం సాధించిన విద్యార్థి ఎం.హర్షిత్‌ను ఎంఈఓ హరిప్రసాద్, పాఠశాల ప్రిన్సిపల్ డాక్టర్ కేసరి సంతోష్ కుమార్, సర్పంచ్ రాపెల్లి రాజయ్య, ఉపాధ్యాయులు అభినందించారు.

# ధర్మపురి వార్త



## నకిలీ ఎరువులు విక్రయిస్తే కఠిన చర్యలు

### ముత్తారం మండల వ్యవసాయ అధికారి మండలంలోని పలు ఎరువుల దుకాణాల్లో తనిఖీలు



**ముత్తారం, ప్రభాతవార్త:**
నకిలీ ఎరువులు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ముత్తారం మండల వ్యవసాయ అధికారి జె.అనూష హెచ్చరించారు. మంగళవారం ముత్తారం మండలంలోని ముత్తారం, మైదంబండ, మచ్చుపేట గ్రామాల్లో ఉన్న పలు ఫెర్టిలైజర్ దుకాణాలను తనిఖీ చేశారు. ఈ తనిఖీలలో భాగంగా ఎరువుల డీలర్ల వద్ద ఉన్న స్టాక్ బోర్డు, స్టాక్ రిజిస్టర్, నిల్వ ఉన్న స్టాక్‌ను క్షుణ్ణంగా పరిశీలించారు

## వి బి జి రాంజీ పనులను సద్వినియోగం చేసుకోవాలి

### సర్పంచ్ కొండవేన దివ్య



**రామగిరి ప్రభాతవార్త**
కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో కొనసాగుతున్న విబిజి రాంజీ పనులను ఉపాధి కూలీలు సద్వినియోగం చేసుకోవాలని నాగ పెల్లి సర్పంచ్ కొండవేన దివ్య సుధాకర్ అన్నారు. మంగళవారం రామగిరి మండలం నాగపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో విబిజి రాంజీ పనుల గుర్తింపునకు ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. మిగిలిపోయిన పనులను చేపట్టేందుకు ఆయా పనుల యొక్క వివరాలను నమోదు చేశారు. అలాగే ప్రభుత్వం ప్రతికూలికి 125 రోజులు పనికలిపిస్తోందని ప్రతి కూలికి రోజుకు కొలతల ప్రకారం 308రూపాయలు కూలీ కలి పిస్తుందని కావున ప్రతికూలి విబిజి రాంజీ పనులను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో ఉపసర్పంచ్ యాసం సతీష్ పంచాయతీ కార్యదర్శి స్వప్న, ఈసీ మోనిక, టీఏ సుప్రియ ఫీల్డ్ అసిస్టెంట్ నాగేష్ వార్డు సభ్యులుతదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంగారక చతుర్థి వేడుకలు

### గణపతి దేవాలయానికి భక్తుల తాకిడి

**మంథని ప్రభాతవార్త:**



అంగారికి చతుర్థి పురస్కరించుకొని మంగళవారం మంథని లోని గణపతి దేవాలయానికి భక్తుల తాకిడి పెరిగింది. వినాయక నవరాత్రుల ఉత్సవాల తర్వాత అంగారక చతుర్థి రావడం ఎంతో శ్రేష్టమైనది. మానవులు ఎదుర్కొంటున్న సమస్యలన్నీ సంకష్టహర చతుర్థి దీక్షతో తొలగిపోతాయని భక్తుల నమ్మకం . కొత్తగా చతుర్థి దీక్ష తీసుకునేవారు అంగారక చతుర్థి రోజున దీక్ష తీసుకోవడం ఎంతో శ్రేయస్కారం. భక్తులు ఎదుర్కొంటున్న సమస్యలను అధికమించడానికి సంకష్టహర చతుర్థి రోజున ఉపవాస దీక్ష చేపట్టడం అనాదిగా పాటిస్తున్న నియమం. సంకష్టహర చతుర్థి రోజున శ్రీ విఘ్నేశ్వరుని పూజించి ఆలయంలో 21 ప్రదక్షి ణాలు చేసి మోదకులు ఉండ్రాళ్ళు నైవేద్యంగా సమర్పిస్తే అన్ని సంకటాలు తొలగిపోతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం. మంథని పట్టణంలోని శ్రీ మహా గణపతి దేవాలయంలో సిద్ధి, బుద్ధి సమేతంగా కొలువుతీరిన గణనాథున్ని సంకష్టహర చతుర్థిని పురస్కరించుకొని భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. ప్రతి నెలలో పౌర్ణమి తర్వాత వచ్చే చవితి తిథి రోజున సంకష్టహర చతుర్థి వస్తుంది ఏడాదిలో ఒకసారి మంగళవారం వచ్చే చతుర్థి ని అంగారక అంటారు. ఈ సందర్భంగా శ్రీ మహాగణత దేవాలయాన్ని ఎంతో అందంగా అలంకరించారు. ఆలయ పూజారి పల్లి రాము భక్తుల సౌకర్యార్థం అన్ని రకాల ఏర్పాట్లు చేశారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభను జయప్రదం చేయాలి

**బోయిన్ పల్లి ప్రభాత వార్త**
బోయిన్ పల్లి మండలం లోని బూరుగు పల్లి గ్రామ ఉప సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కల్లేపల్లి చంద్రయ్య మాట్లాడుతూ నేడు సిరిసిల్ల జిల్లా కేంద్రం లో జరిగే సభను ప్రతి ఒక్కరు జయప్రదం చేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు అతికం చంద్రయ్య గౌడ్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డుపై పశువులను వదిలే వారిపై రూ.10,000 జరిమానా విధించాలి : కలెక్టర్ శ్రీహర్ష

### పెద్దపల్లిలో ట్రాఫిక్ నియంత్రణ, రోడ్డు భద్రత ప్రమాణాలపై సమీక్ష



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** రోడ్డుపై పశువులను వదిలే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, నిబంధనల ప్రకారం రూ.10,000 జరిమానా విధించి, పశువులను గోశాలలకు తరలించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశించారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో రోడ్డు భద్రత ప్రమాణాల అమలు, తీసుకోవాల్సిన చర్యలపై అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ అరుణశ్రీతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పెద్దపల్లి పట్టణంలోని జంక్షన్ల వద్ద ఉన్న ఆక్రమణలను తొలగించి, ట్రాఫిక్‌కు ఇబ్బందులు లేకుండా అభివృద్ధి చర్యలు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. ప్రమాదాల నివారణకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. సుల్తానాబాద్‌కాట్నపల్లి నిరుకుళ్ల వద్ద గ్రామసభ తీర్మానం మేరకు అవసరమైన చోట యూ టర్న్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. పెద్దపల్లి పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణకు అవసరమైన చర్యలు చేపట్టాలని, హెచ్‌కేఆర్ సిబ్బంది, మున్సిపల్ అధికారులు, ట్రాఫిక్ పోలీసులతో సమన్వయం చేసుకుంటూ అవసరమైన మేర రోడ్డు విస్తరణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. రోడ్డు విస్తరణ సజావుగా జరిగేలా మున్సిపల్ అధికారులు చొరవ తీసుకుని సంబంధిత వీధి వ్యాపారులతో సమన్వయం చేసుకోవాలని అన్నారు. పట్టణంలోని డివైడర్లను పరిశీలించి ప్రమాదాలు జరగకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. టౌన్‌లో ట్రాఫిక్ నియంత్రణకు అవసరమైన యూ టర్న్‌లను సమీక్షించి తగిన నిర్ణయం తీసుకోవాలని అన్నారు. రామగుండం నగరంలో అవసరమైన ప్రాంతాల్లో సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రతిపాదనలు సమర్పించాలని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా గత సంవత్సరం జరిగిన రోడ్డు ప్రమాదాలపై సమగ్ర నివేదిక అందించాలని అధికారులను ఆదేశించారు. పట్టణ ప్రాంతాల్లో రోడ్డు స్ట్రిప్స్, రేడియం స్టిక్కరింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు. అధిక ట్రాఫిక్ ఉండే జంక్షన్ల వద్ద ప్రమాదాల నివారణకు అవసరమైన అన్ని జాగ్రత్తలు చేపట్టాలని అన్నారు. ప్రతి పాఠశాల వద్ద స్కూల్ జోన్ బోర్డులు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని, హిట్ అండ్ రన్ కేసుల బాధితులకు నష్టపరిహారం అందించేందుకు అవసరమైన ప్రతిపాదనలను త్వరగా పంపాలని పోలీస్ అధికారులకు సూచించారు. జిల్లాలోని రహదారుల పక్కన పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. లారీలు, ట్రాక్టర్లు, ఇతర భారీ వాహనాలు, కార్ల ముందు, వెనుక భాగాల్లో తప్పనిసరిగా రేడియం స్టిక్కర్లు ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. హెల్మెట్ ధరించకపోవడం, ట్రిపుల్ రైడింగ్, మద్యం సేవించి వాహనం నడపడం, సీట్ బెల్ట్ ధరించకపోవడం, మొబైల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపడం, అతివేగం వంటి వాటి వల్ల ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. ఇవి చట్టవిరుద్ధమైన చర్యలని ప్రజలకు తెలియజేస్తూ రోడ్డు భద్రత నిబంధనలపై విస్తృత ప్రచారం నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాలను నియంత్రించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తూ, రోడ్డు భద్రత ప్రమాణాలను కట్టుదిట్టంగా అమలు చేయాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఆర్ అండ్ బి ఈఈ భావ్ సింగ్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పవిత్ర, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## సీఎం పర్యటనకు భద్రతా ఏర్పట్ల పరిశీలన

**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా పర్యటన నేపథ్యంలో మంగళవారం రోజున మల్టీ జోన్-I ఐజీపీ చంద్రశేఖర్ రెడ్డి, ఐపీఎస్., వీ.బీ. కమలాసన్ రెడ్డి, ఐపీఎస్ (రిటైర్డ్) ఓఎస్డీ ఐఎస్డబ్ల్యూ ,డైరెక్టర్ టీజీఐసీసీసీ , సీఎం భద్రత విభాగం ఎస్పీ చక్రవర్తి , జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే , కామారెడ్డి ఎస్పీ రాజేష్ చంద్ర లతో కలిసి ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన భద్రతా ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.అనంతరం హెలిప్యాడ్ నుంచి సభా ప్రాంగణం వరకు ముఖ్యమంత్రి ప్రయాణించే మార్గంలో రిహార్సల్స్ నిర్వహించి, రూట్ క్లియరెన్స్, ట్రాఫిక్ నియంత్రణ, వాహనాల కాన్వాయ్ రాకపోకలు, బారికేడ్ల ఏర్పాటు తదితర భద్రతా చర్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని పోలీస్ అధికారులకు సూచించారు.

## సీఎం సభను విజయవంతం చేయాలి

### మాజీ రాజ్యసభ సభ్యుడు వి హనుమంతరావు

**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త. :** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సభను విజయవంతం చేయాలని మాజీ రాజ్యసభ సభ్యులు, ప్రభుత్వ సలహాదారు వి హనుమంతరావు కోరారు. మంగళవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో ఆయన మాట్లాడారు. సిరిసిల్ల ప్రాంతంలో గతంలో జరిగిన అన్యాయంపై పోరాటం చేసి, అనంతరం పెద్ద ఎత్తున ఆందోళనలు జరిగాయని తెలిపారు. బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలని ప్రజలు ఉద్యమించామని తెలిపారు . మాజీ లోక్‌సభ స్పీకర్ మీరాకుమార్ సైతం అప్పట్లో సిరిసిల్లకు వచ్చి పరిస్థితులను పరిశీలించారని గుర్తుచేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సిరిసిల్లకు వస్తున్న సందర్భంగా కేవలం సభ నిర్వహణకే పరిమితం కాకుండా స్థానికంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలు, అభివృద్ధి పనులపై దృష్టి సారించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, పట్టణ అధ్యక్షుడు సూర దేవరాజు, కళ్యాణ్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





### ముఖ్యమంత్రి పర్యటనకు

# పటిష్ట భద్రత ఏర్పాట్లు పూర్తి

**1600 మంది పోలీస్ అధికారులు, సిబ్బందితో భారీ బందోబస్తు**

బందోబస్తు విధులలో అప్రమత్తంగా ఉండాలి

భద్రతా విధులపై దిశానిర్దేశం జిల్లా ఎస్పీ మహేష్ బి .గితే.

**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా కి విచ్చేయనున్న నేపథ్యంలో పర్యటనకు సంబంధించి బందోబస్తు విధుల్లో పాల్గొనే పోలీసు అధికారులు, సిబ్బందితో కళ్యాణ లక్ష్మీ ఫంక్షన్ హాల్ నుందు సమావేశమైన జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే భద్రతా ఏర్పాట్లు, విధుల నిర్వహణపై సమగ్ర దిశానిర్దేశం చేశారు.ఈసందర్భంగా విధి నిర్వహణలో పాటించాల్సిన భద్రతా చర్యలు, వీఐపీ భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, తదితర భద్రత అంశాలపై పలు సూచనలు చేస్తూ, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా అప్రమత్తంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. అనంతరం ఎస్పీ గారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటన భద్రతా ఏర్పాట్లలో భాగంగా బందోబస్తు 12 సెక్టార్లుగా విభజించి సుమారు 1600 (అదనపు ఎస్పీ లు 02, డిఎస్పీ లు 15, సిఐ/ఆర్ఐ 50 ఎస్ఐ/ఆర్ఎస్ఐ లు 148 , ఏఎస్ఐ/ హెడ్ కానిస్టేబుల్ 328, కానిస్టేబుల్‌లు 482, మహిళ సిబ్బంది 121, హోమ్ గార్డ్స్ 196, బెటాలియన్ సిబ్బంది 60, డిస్టిక్ గార్డ్స్ 190 మంది పోలీసు అధికారులు, సిబ్బందిని బందోబస్త్ విధులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అధికారులకు,సిబ్బందికి కేటాయించిన డ్యూటీ పాయింట్స్ లలో అప్రమత్తంగా ఉంటూ ఎలాంటి అవాంఛనీయ సంఘట నలకు తావులేకుండా విధులు నిర్వర్తించాలని, ముఖ్యంగా పార్కింగ్ ప్రదేశాల్లో, ట్రాఫిక్ విధులలో ఉన్న సిబ్బంది ట్రాఫిక్ జామ్ కాకుండా అప్రమ త్తంగా ఉండాలని సూచించారు. భద్రత ఏర్పాట్లలో ఎలాంటి లోపాలకు తావులేకుండా విధులు నిర్వహిచాలన్నారు. ఎస్పీ వెంట డిఎస్పీ లు నాగేంద్రచారి, వెంకటేశ్వర్లు, వివిధ జిల్లాల నుండి వచ్చిన డిఎస్పీ లు, సిఐ లు, ఆర్.ఐ లు, ఎస్ ఐ లు, పోలీస్ సిబ్బంది ఉన్నారు.





## దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలి అని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని పలు కార్యాలయాలను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ నిర్వహించి, ఆయా కార్యాలయాల పనితీరును, ప్రజలకు లభిస్తున్న సేవలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజలకు ప్రభుత్వ సేవలు సత్వరంగా, సమర్థవంతంగా అందించేందుకు అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు. రికార్డులు, ఫైళ్లను పద్ధతి ప్రకారం నిర్వహించడంతో పాటు కార్యాలయాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పేర్కొన్నారు. ప్రజలకు అవసరమైన సమాచారం, సేవలు సులభంగా లభించేలా చర్యలు తీసుకోవాలని, ప్రజల విజ్ఞప్తులను నిబంధనలకు అనుగుణంగా తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ ఆకస్మిక తనిఖీలలో కలెక్టరేట్ ఏవో బండి ప్రకాష్, తదితర సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## విదేశీ ఉద్యోగాల కోసం పేర్లు నమోదు చేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** జిల్లాలోని నిరుద్యోగ యువతకు విదేశాల్లో ఉపాధి అవకాశాలు కల్పించేందుకు తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్ పవర్ కంపెనీ ఆధ్వర్యంలో వివిధ దేశాల్లో పలు ఉద్యోగ అవకాశాలు అందుబాటులో ఉన్నాయని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జర్మనీ, ఇజ్రాయెల్, ఆస్ట్రియా, ఐర్లాండ్, సౌదీ అరేబియా, మారిషస్, ఖతార్, దుబాయ్, ఒమన్, మలేషియా, అమెరికా, ఆస్ట్రేలియా తదితర దేశాల్లో వివిధ ఉద్యోగాలు అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ పేర్కొన్నారు. విదేశాల్లో ఉద్యోగ అవకాశాలపై ఆసక్తి ఉన్న అభ్యర్థులు జిల్లా ఉపాధికల్పనాధికారి కార్యాలయం, కలెక్టరేట్ కాంప్లెక్స్, మొదటి అంతస్తు, రూమ్ నెం. 233లో తమ పేర్లను నమోదు చేసుకోవాలని, మరిన్ని వివరాల కోసం 08035524946, 8125737731, 9291237999, 0423342040 నంబర్లను సంప్రదించాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## హెలిప్యాడ్, సభాప్రాంగణం ఏర్పాట్లను పరిశీలించిన మంత్రులు

**సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త** రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి బుధవారం సిరిసిల్ల పర్యటన నేపథ్యంలో ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో చేపడుతున్న ఏర్పాట్లను సమాచార సాంకేతికత, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్, పరిశ్రమలు అండ్ వాణిజ్యం, శాసన వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్, ప్రభుత్వ విప్ లు ఆది శ్రీనివాస్, చింతకుంట విజయరమణా రావు, వేముల వీరేశం, బల్మూరు వెంకట్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితె, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ మంగళవారం రాత్రి పరిశీలించారు.అంతకుముందు రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో సిద్ధం చేసిన హెలిప్యాడ్, అంబేద్కర్ జంక్షన్, నేతన్న జంక్షన్ మీదుగా ముఖ్యమంత్రి కాలినడకన సభా ప్రాంగణానికి వచ్చే రహదారిని క్షేత్రస్థాయిలో పరిశీలించి, అధికారులకు జిల్లా కలెక్టర్ పలు సూచనలు చేశారు. రహదారి వెంబడి చెత్త, చెదారం లేకుండా ప్రత్యేక పర్యవేక్షణ చేయాలని మున్సిపల్ కమీషనర్ ను ఆదేశించారు. బహిరంగ సభ కోసం చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించి, స్టేజీ, గ్యాలరీలు, శిలాఫలకాలు ఏర్పాటు చేసే స్థలం పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం పార్కింగ్ స్థలాలను పరిశీలించి, ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ పరిశీలనలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, సమాచార శాఖ అడిషనల్ డైరెక్టర్ డి.ఎస్.జగన్, సిరిసిల్ల, వేములవాడ ఆర్డీఓ లు శ్రీధర్ బాబు, కె ఎస్ బి కుమారి, ఆర్ బి ఈఈ బీమ్లా నాయక్, డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, సిరిసిల్ల, వేములవాడ తహసీల్దార్లు మహేష్, జయంత్, మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, లోకేష్, తదితరులు ఉన్నారు.



# జగిత్యాల పట్టణ టి ఆర్ నగర్ లో ఘనంగా ఓర్సు దినోత్సవం

## ముస్లిం మైనార్టీల ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాల్గొన్న జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్



**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** జగిత్యాల పట్టణంలో ముస్లిం మైనార్టీల ఆధ్వర్యంలో నిర్వహించిన ఓర్సు దినోత్సవం కార్యక్రమంలో జగిత్యాల శాసనసభ్యులు డా. సంజయ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొని, నిర్వాహకులు మరియు ముస్లిం మైనార్టీ సోదరులకు ఓర్సు దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగిత్యాల నియోజకవర్గంలో అన్ని వర్గాల ప్రజలు సోదరభావంతో, ఐకమత్యంతో పండుగలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించుకోవడం ఆనందంగా ఉందన్నారు. టి ఆర్ నగరాల్లో నిరుపేదలకు జి ఓ 59 కింద 116 మందికి పట్టాలు ఇవ్వడం జరిగింది అన్నారు. దాదాపు 200మందికి డబల్ బెడ్ రూమ్ ఇండ్ల మంజూరు చేయటం జరిగింది అన్నారు. టి ఆర్ నగర్ అభివృద్ధి కి కట్టుబడి ఉన్నా అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షపాతి ప్రభుత్వం అన్నారు. నిరంతరం పేద మధ్యతరగతి ప్రజల సంక్షేమానికి అభివృద్ధి కి కృషి చేస్తా అన్నారు. శాంతి, సౌభ్రాతృత్వం, పరస్పర గౌరవంతో జగిత్యాల మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో డి సి సి అధ్యక్షులు గజంగి నందయ్య మున్సిపల్ చైర్ పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్ మాజీ మున్సిపల్ ఛైర్మన్ గిరి నాగభూషణం మాజీ వైస్ చైర్మన్ మన్సూర్ కౌన్సిలర్ లు చాంద్ పాషా, లావణ్య రాజేందర్ ,పద్మ రాజేందర్, స్వప్న గిరిధర్, పవిత్ర మహేష్ ,మమత రామకృష్ణ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉప అధ్యక్షులు జెల్ల రవీందర్ , ప్రోగ్రామ్ ఆర్గనైజర్ సద్దాం హుస్సేన్, కోటగిరి మోహన్,మెన్నెనీ ప్రవీణ్ రావు,ముస్లిం మైనార్టీ నాయకులు, మత పెద్దలు, ప్రజాప్రతినిధులు,నాయకులు,పాల్గొన్నారు.

# జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలను పూర్తిస్థాయి యూనివర్సిటీగా ఆఫ్ గ్రేడ్ చేయాలి

## విద్యాశాఖ మంత్రి రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి జీవన్ రెడ్డి లేఖ



**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** జగిత్యాల ప్రాంత సాంకేతిక రంగాన్ని,ఉత్తర తెలంగాణ విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని నాచుపల్లిలోని జేఎన్టీయూ ఇంజి నీరింగ్ కళాశాలను పూర్తిస్థాయి యూనివర్సిటీగా అప్‌గ్రేడ్ చేయాలని మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి లేఖ ద్వారా విజ్ఞప్తి చేశారు. సాంకేతిక విద్యా రంగంలో అత్యాధునిక కోర్సులు,పరిశోధనా కేంద్రాలు, ప్రయోగ శాలలు, స్టార్టప్ ఇంక్యుబేషన్ సెంటర్లను అందుబాటులోకి తీసుకురావాల్సిన ఆవశ్యకత ఉందని ఆయన పేర్కొన్నారు.ఉమ్మడి రాష్ట్రంలో 2006లో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో వెనకబడిన జగిత్యాల ప్రాంతంలో సాంకేతిక విద్యను స్థానికులకు అందు బాటులోకి తెచ్చేందుకు ఈ కళాశాలను మంజూరు చేశారని తెలిపారు. కొడిమ్యాల మండలం నాచుపల్లి వద్ద సుమారు 100 ఎకరాల ప్రభుత్వ భూమిని కేటాయించి,భవనాలు నిర్మించి కళాశాలను ఏర్పాటు చేశారని గుర్తుచేశారు.ప్రస్తుతం సీఎస్ఈ,ఐటీ, ఈసీఈ, ఈఈఈ,మెకానికల్ వంటి ప్రధాన కోర్సులతో పాటు పీజీ విభాగాల్లో ప్రతి ఏటా 1500 మందికి పైగా విద్యార్థులు ప్రవేశాలు పొందుతున్నారని వివరిస్తూ,ఆధునిక హాస్టల్ వసతి,డిజిటల్ లైబ్రరీ,ల్యాబ్స్ అందుబాటులో ఉన్నాయని తెలిపారు.ఈ కళాశాల కనబరిచిన నైపుణ్యాల వల్ల నాక్ ఏ ప్లస్ గ్రేడ్‌తో పాటు ఎన్‌బీఏ గుర్తింపు పొందిందని, 202324 విద్యాసంవత్సరంలో కూకట్‌పల్లి జేఎన్ టీయూ అనుబంధ కళాశాలల్లోనే మొదటగా ఖిఆటోనామస్ఖి హోదా సాధించిన మొదటి కళాశాలగా నిలిచిందని పేర్కొన్నారు.మొదటి సంవత్సరం నుంచే విద్యార్థుల నైపుణ్యాలకు పదును పెడుతూ ఏటా మెరుగైన క్యాంపస్ ప్లేస్‌మెంట్స్ సాధిస్తున్నారని కొనియాడారు. కళాశాలను విశ్వ విద్యాలయంగా మార్చడానికి, నూతన భవనాలు, పరిశోధన కేంద్రాల ఏర్పాటుకు నాచుపల్లి ప్రాంతంలో దాదాపు 200 ఎకరాల ప్రభుత్వ భూమి అందుబాటులో ఉందని ఆయన తెలిపారు.జగిత్యాల జేఎన్‌టీయూని యూనివర్సిటీగా అప్‌గ్రేడ్ చేసి,దాని పరిధిలోకి పెద్దపల్లి జిల్లా మంథని,సిరిసిల్ల జేఎన్‌టీయూ కళాశాలలతో పాటు నిజామాబాద్‌లోని బాసర ఐఐటీ,నిజామాబాద్ ఇంజినీరింగ్ కళాశాల, హుస్నాబాద్ ఇంజినీరింగ్ కళాశాలలను తీసుకువస్తే ఉత్తర తెలంగాణలోని 10 జిల్లాల విద్యార్థులకు ఎంతగానో లబ్ధి చేకూరు తుందని, కావున ప్రభుత్వం తక్షణమే తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# ఐఎంఏ ఆధ్వర్యంలో 25వ రక్తదాన శిబిరం ప్రారంభం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:




ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) జగిత్యాల జిల్లా బ్రాంచ్ ఆధ్వర్యంలో జగిత్యాల ఐ ఎం ఏ భవన్ లో"డొనేట్ బ్లడ్ - సేవ్ లైవ్స్" కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న 25వ రక్తదాన శిబిరాన్ని జగిత్యాల శాసన సభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ ప్రారంభించారు. అనంతరం రక్త దాత లకు ప్రశంసా పత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రక్తదానం ద్వారా రోడ్డు ప్రమాదాలు,ప్రసూతి,రక్తానికి సంబంధించిన వ్యాధులు ఇతర సమయాల్లో ఆపదలో ఉన్న ఎంతోమంది ప్రాణాలను కాపాడవచ్చని, ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని కోరారు. రక్తదానంపై ప్రజల్లో అవగాహన కల్పిస్తూ నిరంతరం శిబిరాలు నిర్వహిస్తున్న ఐఎంఏ ప్రతినిధులను అభినందించారు.మానవ సేవ మాధవ సేవ అందరూ భావించాలి అన్నారు..ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి ఎం హెచ్ ఓ శ్రీనివాస్,ఐఎంఏ సెక్రటరీ అకుతోట శ్రీనివాసరెడ్డి,కోశాధికారి డా.సుధీర్,కౌన్సిలర్ ప్రశాంత్ రావు, డా.నాగరాజు,డా.శంకర్,డాకృష్ణ మూర్తి,విమెన్స్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ , వైద్యులు, నాయకులు, ఐఎంఏ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన జగిత్యాల శాసనసభ్యులు సంజయ్ కుమార్

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం రూరల్ మొరపల్లి గ్రామానికి చెందిన స్థానిక నాయకులు జంగిలి వెంకటేష్ తండ్రి ఇటీవల మృతి చెందడంతో, వారి కుటుంబాన్ని జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ పరామర్శించారు. మొరపల్లిలోని వారి నివాసానికి చేరుకున్న ఎమ్మెల్యే,మృతుని చిత్ర పటానికి పూలమాల వేసి అంజలి ఘటించారు.అనంతరం కుటుంబ సభ్యులతో మాట్లాడి,వారికి ధైర్యం చెప్తూ తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట స్థానిక సర్పంచ్ కట్ట రాజేందర్, పార్టీ నాయకులు సదానందం, జగిత్యాల అసెంబ్లీ యూత్ అధ్యక్షుడు భూమారెడ్డితో పాటు ఇతర ముఖ్య నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఐ ఎం ఎ అధ్యక్షునిగా డాక్టర్ శశికాంత్ రెడ్డి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల ఐఎం ఎ అధ్యక్షునిగా డాక్టర్ శశికాంత్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జగిత్యాల జిల్లా కేంద్రం లోని ధరూర్ క్యాంపు లో గల ఐఎంఏ భవనంలో మంగళవారం ఐఎంఏ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఐఎంఏ అధ్యక్షులుగా వైద్యులు శశికాంత్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ చింత రమేష్, కోశాధికారిగా డాక్టర్ వాసాల శ్రీధర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. విరి నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు వైద్యులు శశికాంత్ రెడ్డి మాట్లాడుతూ అభివృద్ధికి కృషి చేయడంతో పాటు సంఘ సభ్యుల సంక్షేమమే ధ్యేయంగా, వారికి అందుబాటులో ఉండి పని చేస్తానని పేర్కొన్నారు.

# విద్యార్థుల్లో ప్రాథమిక అక్షరాస్యత, సంఖ్యాజ్ఞానం పెంచాలి

## పాఠశాలల అభివృద్ధికి సమన్వయంతో కృషి చేయాలి.. మండల విద్యాధికారి నాగభూషణం.



**బీర్‌పూర్ ప్రభాత వార్త :** స్థానిక మండల వనరుల కేంద్రంలో మండల స్థాయి ప్రాథమిక అక్షరాస్యత, సంఖ్యాజ్ఞాన ఎఫ్ ఎల్ ఎన్ కార్యక్రమాల అమలుపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మండల విద్యాధికారి ఎస్. నాగభూషణం ముఖ్య అతిథిగా హాజరై పాఠశాలల పనితీరును సమీక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాఠశాలల్లో విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పెంచడమే లక్ష్యంగా బోధన సాగాలని సూచించారు. ముఖ్యంగా ప్రాథమిక స్థాయిలో పిల్లలకు అక్షరాస్యత మరియు సంఖ్యాజ్ఞానంలో పట్టు సాధించేలా ప్రత్యేక దృష్టి సారించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. విద్యార్థుల అభ్యసన ఫలితాలు మెరుగ్గా ఉండేందుకు వారి సామర్థ్యాలకు అనుగుణంగా బోధనా పద్ధతులను అవలంబించాలని, బోధనా ప్రక్రియపై నిరంతరం పర్యవేక్షణ ఉండాలని తెలిపారు. పాఠశాలల సమగ్ర అభివృద్ధికి అవసరమైన చర్యలను ప్రధానోపాధ్యాయులు, విద్యా సిబ్బంది సమన్వయంతో చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో పాఠశాలల అభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించి, విద్యార్థుల సర్వాంగీణ వికాసానికి తీసుకోవాల్సిన ప్రాధాన్యతా చర్యలను వివరించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, మండల వనరుల కేంద్ర సిబ్బంది, క్లస్టర్ వనరుల వ్యక్తులు (సి.ఆర్.పి లు) తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ చేతుల మీదుగా దుర్గామాత నవరాత్రి కరపత్రం ఆవిష్కరణ

జగిత్యాల టౌన్ , ప్రభాత వార్త.



జయదుర్గా సేవా సమితి ఆధ్వర్యంలో జరగనున్న 15వ పంచదశ దుర్గామాత నవరాత్రి ఉత్సవాల కరపత్రాన్ని జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ ఐఏఎస్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దుర్గ నవరాత్రులు భక్తిశ్రద్ధలతో ప్రజల్లో భక్తి భావం పెంపొందించేలా కార్యక్రమాలను తొమ్మిది రోజుల పాటు ఘనంగా నిర్వహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జయ దుర్గ సేవా సమితి నిర్వహకులు ముసిపట్ల లక్ష్మీనారాయణ, దాసరి దామోదర్, నలువాల శ్రీకాంత్, బిట్టు, గాదె కార్తీక్, అలిశెట్టి కిషన్, సింగారావు, నడిపి గంగారాం తిరుపురం రాంచందర్, ద్యావనపెల్లి శంకర్, పాల్గొన్నారు.

# నారాయణరెడ్డి మృతదేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్



**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** జగిత్యాల జిల్లా మేడిపల్లి మండలం వెంకట్రావు పేట మాజీ సర్పంచ్ సీనియర్ న్యాయవాది శ్రీపాల్ రెడ్డి మామయ్య సురకంటి నారాయణ రెడ్డి అనారోగ్యంతో మరణించగా వారి పార్థివ దేహానికి నివాళులు అర్పించి,వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ గారు. వెంట నాయకులు మల్లారెడ్డి నక్కల రవీందర్ రెడ్డి నోముల శేఖర్ రెడ్డి శేఖర్ రెడ్డి గంగారెడ్డి పాల్గొన్నారు.